PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

సిటీ

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 42 సంచిక : 201 | విజయవాడ, బుధవారం 22 ఫిబ్రవరి 2023 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Wednesday 22 February 2023 | Rs

రష్యాపై దాడుల్లో నాటో నేరుగా జోక్యం

- పుతిన్ ఆగ్రహం
- అమెరికన్ రాయబారిని రప్పించిన విదేశాంగ శాఖ
- 'అణు' ఒప్పందం నిలిపేస్తున్నాం: రష్యా

లోపలి పేజీలో..

టెన్నిస్‌కు గుడ్ బై : సానియా మీర్జా

- దుబాయ్ ఓపెన్ తొలిరౌండ్‌లోనే ఓటమి

లోపలి పేజీలో..



గవర్నర్ విశ్వభూషణ్‌ను సత్కరిస్తున్న సిఎం జగన్మోహన్‌రెడ్డి

సందిగ్ధంలో అదానీ గ్రీన్

రాష్ట్రంలో కేటాయించిన భూముల సంగతేంటి?

అదాని గ్రీన్‌లో ఈ ఏడాది పెట్టనున్న పెట్టుబడులను సమీక్షించాలని ఆ సంస్థ నిర్ణయించింది. హిండెన్‌బెర్గ్ నివేదిక, అనంతర పరిణామాల నేపథ్యంలో ఆ సంస్థ పెట్టుబడుల్లో భారీ కోతలు తప్పవని సమాచారం. తన ముదుపర్లకు కూడా ఆ సంస్థ ఇదే సమాచారమందించింది. మరోవైపు అదాని గ్రీన్ ఎనర్జీకి పెద్దఎత్తున భూములు కట్టబెడుతూ ఈ నెల 8వ తేది రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 406.46 ఎకరాలు, కడప జిల్లాలో 470 ఎకరాలు, మన్యం పార్వతీపురం జిల్లాలో 362 ఎకరాలు కేటాయిస్తూ ఆరోజు జరిగిన మంత్రి మండలి సమావేశం నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయానికి దాదాపు రెండు వారాల ముందే హిండెన్‌బెర్గ్ అదాని అక్రమాలపై విడుదల చేసిన నివేదిక దేశ వ్యాప్తంగా దుమారం రేపుతున్నా రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఆ సంస్థ ప్రాజెక్టుల సంగతేంటి? ప్రభుత్వం కేటాయించిన భూముల పరిస్థితి ఏమిటి?

ప్రజాశక్తి - న్యూ ఢిల్లీ :

పెట్టుబడి వ్యయాన్ని సమీక్షించాలన్న అదానీ గ్రీన్ ఎనర్జీ నిర్ణయం రాష్ట్రంపై తీవ్ర ప్రభావం చూపనుంది. ఆ సంస్థతో భారీ ఒప్పందాలు చేసుకోవడంతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే భూ కేటాయింపులు కూడా పెద్దఎత్తున చేసింది. ఇప్పుడు వాటిలో ఎన్ని అమలులోకి వస్తాయన్న అంశం చర్చనీయాంశంగా మారింది. హిండెన్‌బెర్గ్ నివేదిక నేపథ్యంలో నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంతో అదాని సంబంధాలపై పెద్ద ఎత్తున చర్చ సాగుతున్న సంగతి తెలిసిందే. కేంద్ర ప్రభుత్వ ఒత్తిడితో రాష్ట్రంలోనూ అదానికి భారీ ఎత్తున లబ్ధి చేకూరిందన్న వార్తలు వస్తున్నాయి. అలా రాష్ట్రంలో భారీ ప్రయోజనాలు పొందిన అదాని ప్రాజెక్టులలో అదాని గ్రీన్ ఎనర్జీ కూడా ఒకటి. కేంద్ర ప్రభుత్వ విధానాల్లో భాగంగా ప్రత్యామ్నాయ విద్యుత్ వనరులను వెతుక్కోవడం రాష్ట్ర ప్రభుత్వాలకు తప్పనిసరిగా మారింది. ఈ సమయంలోనే దేశంలోనే అతిపెద్ద గ్రీన్ ఎనర్జీ సంస్థగా ఆవిర్భవించిన అదాని గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ (ఎజిఇఎల్) రాష్ట్రంలో కాలిడింది. ఆ సంస్థ అడిగిందే తడువుగా రాష్ట్ర ప్రభుత్వం అనేక రాయితీలు ఇవ్వడంతో పాటు, భారీ ఎత్తున భూ కేటాయింపులు చేసింది. అక్రమాల ఆరోపణలు వచ్చిన తరువాత కూడా ఈ పందారం సాగడం గమనార్హం. షేర్ల విలువ భారీ పతనం, రేటింగ్ సంస్థలు ర్యాంకింగ్‌లను తగ్గిస్తున్న నేపథ్యంలో అదాని గ్రూపులోని వివిధ సంస్థలు తమ ప్రణాళికలను సమీక్షిస్తున్నాయి. పెట్టుబడి లక్ష్యాలను కుదించాలని నిర్ణయిస్తున్నాయి. ఆ జాబితాలో తాజాగా అదాని గ్రీన్ ఎనర్జీ చేరింది. 2023-24 సంవత్సరంలో ఖర్చు చేయతలపెట్టిన 10వేల కోట్ల రూపాయల పెట్టుబడి వ్యయాన్ని సమీక్షించాలని ఆ సంస్థ నిర్ణయించింది. వాస్తవానికి 2023-24తో పాటు 2024-25లో కూడా పది వేల కోట్ల రూపాయలను పెట్టుబడి వ్యయంగా ఖర్చు చేయనున్నట్లు హిండెన్‌బెర్గ్ నివేదికకు వారం రోజుల ముందు ఆ సంస్థ ప్రకటించింది. అయితే, ఆ నివేదిక విడుదల తరువాత భారీ మార్పు వచ్చింది. 'మా లక్ష్యాలు నెమ్మదించే అవకాశం ఉంది. పెట్టుబడి వ్యయపు అంచనాలను సమీక్షించి, కొంత మేర తగ్గించాలని భావిస్తున్నాం' అంటూ ఫిక్స్‌డ్ ఇన్‌కం ఇన్వెస్టర్లకు తెలియచేసింది.

మన రాష్ట్రం సంగతేంటి?

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో 3,700 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కోసం అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ ముందుకొచ్చింది. నాలుగు దశల్లో ఏర్పాటు చేయనున్న ఈ ప్లాంట్లకు 15,376 కోట్ల రూపాయలను ఆ సంస్థ ఖర్చు చేయాల్సిఉంది. దీనికోసం 11,000 ఎకరాలు అవసరమవుతాయని దశల వారిగా ఈ మేరకు కేటాయింపులు చేయాలని నిర్ణయించారు. స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు (ఎస్ఐపిబి) ఇచ్చిన అనుమతుల ప్రకారం 2022-23లోనే ఆ సంస్థ 1,349 కోట్ల రూపాయలను ఖర్చు చేయాల్సిఉండగా, అందులో నామమాత్రపు మొత్తాన్ని కూడా వ్యయం చేయలేదని సమాచారం. అదే సమయంలో భూముల కేటాయింపునకు కేబినెట్ ఆమోదముద్ర పడకముందే వాటిని స్వాధీనం చేసుకున్నారు. శ్రీ సత్యసాయి జిల్లాలోని తాడిమర్రి మండలంలో ఈ నెల 8వ తేదిన భూములు కేటాయిస్తూ రాష్ట్ర మంత్రి మండలి నిర్ణయం తీసుకోగా అంతకు నెల రోజుల ముందు నుండే ఆ భూముల్లో అదాని సిబ్బంది పనులు చేయడం ప్రారంభించారు.ఎకరా ఐదు లక్షల రూపాయలకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. ఇప్పుడు పెట్టుబడి వ్యయాన్నే సమీక్షిస్తున్న నేపథ్యంలో ఏ ప్రాజెక్టులను కొనసాగిస్తారు? వేటికి ప్రాధాన్యత ఇస్తారన్న విషయంలో స్పష్టత లేదు. ఆ స్పష్టత లేకుండా భూములు అప్పగిస్తే అటు పరిశ్రమలు రాక, ఇటు భూములు సాగు లేని ప్రమాదం ఏర్పడుతుంది. ఇప్పటికే లేపాక్షి నాలెడ్జి పార్కు, నెల్లూరు జిల్లాలో థర్మల్ ప్లాంట్లకు చేసిన కేటాయింపులు, వాన్‌పిక్ భూముల విషయంలో ఇదే పరిస్థితి ఏర్పడిన విషయం తెలిసిందే. కొన్ని చోట్ల అదాని గ్రీన్ ఎనర్జీకి భూములను లీజుకిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. లీజుకిచ్చినా ఆచరణలో అదాని పరం చేయడమేనన్న విషయాన్ని వారు దాచి పెడుతున్నారు. తాజా పరిణామాల నేపథ్యంలో లీజు చెల్లించడంలో విఫలమైతే ఎలా అన్న ప్రశ్నకు వారి నుండి సమాధానం రావడం లేదు.

వికీపీడియాలోనూ అదానీ అక్రమ కంటెంట్

- పెయిడ్ ఎడిటర్లతో అసత్య కథనాలు
- హెచ్చరికల నోటిఫికేషన్లను తొలగించిన వైనం
- వికీపీడియా 'ది సైన్‌పోస్ట్' ప్రత్యేక కథనం

లోపలి పేజీలో..

గవర్నర్‌కు ఘనంగా వీడ్కోలు

- కుటుంబ పెద్దలా వ్యవహరించారు : సిఎం
- రాష్ట్ర ప్రజల అభిమానం మరవలేను : విశ్వభూషణ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్‌కు రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా వీడ్కోలు పలికింది. విజయవాడలోని ఎ1 కన్వెన్షన్ సెంటర్‌లో మంగళవారం ప్రభుత్వం ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డితో పాటు పలువురు అధికారులు, అనధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ విశ్వభూషణ్ హరిచందన్ కుటుంబ పెద్దగా వ్యవహరించారని, గవర్నర్ వ్యవస్థకు నిండుతనం తీసుకువచ్చారని చెప్పారు. గవర్నర్లు, రాష్ట్ర ప్రభుత్వాల సంబంధాల విషయంలో ఈ మధ్య కాలంలో రకరకాల వార్తలు చూస్తున్నామని, రాష్ట్రంలో మాత్రం దానికి భిన్నంగా ప్రజల ప్రయోజనాల విషయంలో ప్రభుత్వానికి సంపూర్ణంగా సహకరించారని చెప్పారు. మూడు సంవత్సరాల ఏడు నెలల కాలంలో రాజ్యాంగ వ్యవస్థల మధ్య ఉండాల్సిన సమన్వయం ఎలా ఉండాలో ఆచరణలో గొప్పగా చూపించారన్నారు. విశ్వభూషణ్ హరిచందన్‌కు ప్రతిచోట వెన్నుదన్నుగా నిలిచిన ఆయన సతీమణి సుప్రజ హరిచందన్‌కు కూడా రాష్ట్ర ప్రజల తరపున సిఎం కృతజ్ఞతలు తెలిపారు. గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల అభిమానం, ఆత్మీయత మరువలేనిదని అన్నారు. రాష్ట్రం తనకు రెండవ ఇల్లు మాదిరి మారిందని చెప్పారు. రాష్ట్రాన్ని వీడుతున్నందుకు ఎంతో బాధగా ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం తనకు మరొక టాస్క్ అప్పగించిందని, చత్తీస్‌ఘడ్ గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించాల్సి ఉందని చెప్పారు. ఈ సందర్భంగా సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గవర్నర్‌ను దుశ్శాలువాతో సన్మానించారు.

ఈ సమావేశానికి ముందు విజయవాడ కనకదుర్గమ్మ ఆలయాన్ని సతీసమేతంగా గవర్నర్ దంపతులు సందర్శించారు. గవర్నర్ కుటుంబ సభ్యులకు ఆలయపాలకమండలి ఛైర్మన్ కర్నాటి రాంబాబు, బోర్డు సభ్యులు , దేవాలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.

లోన్ యాప్ వేధింపులకు యువకుడు బలి

ప్రజాశక్తి- చల్లపల్లి (కృష్ణా జిల్లా)

మహమ్మద్ జాబ్‌జాన్

లోన్ యాప్ వేధింపులకు యువకుడు బలయ్యాడు. ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. యువకుని కుటుంబసభ్యుల కథనం ప్రకారం... కృష్ణా జిల్లా చల్లపల్లికి చెందిన టైలర్ మహమ్మద్ ఇనాయతుల్లా కుమారుడు మహమ్మద్ బాబ్ జాన్ (31) కొన్నాళ్లుగా విజయవాడలోని పాల ఫ్యాక్టరీలో ఎలక్ట్రీషియనుగా పని చేస్తున్నాడు. ఇటీవల హీరో ఫైనాన్స్ కార్పొరేషన్ నుండి రుణం తీసుకున్నాడు. లోన్ ఎంత చెల్లించినా ఆ ఫైనాన్స్ కార్పొరేషన్ వారు అసభ్యకర మెసేజులు, కాంటాక్ట్ నెంబర్లకు ఫోన్లు చేసి రకరకాలుగా వేధింపులకు పాల్పడ్డారు. దీనిని తట్టుకోలేక విజయవాడలోని తన గదిలో ఆత్మహత్య చేసుకున్నాడు.

ఆయనకు రెండేళ్ల క్రితం వివాహమైంది. ఐదు నెలల కుమారుడు ఉన్నాడు. బాబ్ జాన్ తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పోలీసు వలయంలో గన్నవరం

- పట్టాభి సహా 11 మందిపై కేసులు
- కోర్టులో హాజరు
- పదిమందికి రిమాండ్

ప్రజాశక్తి- కృష్ణా ప్రతినిధి, గన్నవరం, విజయవాడ అర్బన్

టిడిపి కార్యాలయంపై ఎంఎల్ఎ వల్లభనేని వంశీమోహన్ అనుచరుల దాడి, తదనంతర పరిణామాల నేపథ్యంలో కృష్ణా జిల్లా గన్నవరంలో ఉద్రిక్తత కొనసాగుతోంది. పోలీసులు గన్నవరంలో 144 సెక్షన్ విధించారు. 30 యాక్ట్ అమలులో ఉన్నట్లు ప్రకటించి సిఆర్‌పిఎఫ్ బలగాలను దించారు. గన్నవరాన్ని తమ గుప్పెట్లోకి తీసుకున్నారు. టిడిపి కార్యాలయం వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ఎవరూ అటువైపు వెళ్లకుండా ఆంక్షలు విధించారు. మరోవైపు సోమవారం రాత్రి ఏడు గంటలకు టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టాభిని మిగతా 2లో

గన్నవరం ఘటనపై న్యాయ విచారణ

- సిపిఎం రాష్ట్ర కమిటీ డిమాండ్

లోపలి పేజీలో..

13 నుంచి దేహదారుఢ్య పరీక్షలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు జనవరి 22న నిర్వహించిన ప్రాథమిక పరీక్షలో క్వాలిఫై అయిన అభ్యర్థులకు మార్చి 13 నుంచి దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించనుంది. ఈ మేరకు బోర్డు ఛైర్మన్ మనీష్‌కుమార్ సిన్హా మంగళవారం ప్రకటన విడుదల చేశారు. దేహదారుఢ్య పరీక్షలకు సంబంధించి కాల్ లెటర్‌ను మార్చి 1 నుంచి 10వ తేదీ సాయంత్రం 3 గంటల వరకూ తీసుకోవచ్చన్నారు. slprb.ap.gov.in వెబ్‌సైట్ నుంచి కాల్ లెటర్స్ తీసుకోవచ్చని తెలిపారు. ఏప్రిల్ చివరి వారంలో తుది రాత పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు.

ఒపిఎస్‌ను పునరుద్ధరించాల్సిందే

- విశాఖ, విజయవాడల్లో రైల్వే కార్మికుల ధర్నా

లోపలి పేజీలో..

ఓట్ల కోసం మత ఘర్షణలు రాజేస్తున్న బిజెపి

- మీడియాతో సీతారాం ఏచూరి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఓట్ల కోసం బిజెపి మత ఘర్షణలకు ఆజ్యం పోస్తోందని సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి విమర్శించారు. మంగళవారం నాడిక్కడ సిపిఎం కేంద్ర కార్యాలయంలో ఏచూరి మీడియాతో మాట్లాడారు. ఓట్ల కోసం రాష్ట్రాల్లో మత ఘర్షణలు రెచ్చగొట్టడం కేంద్ర ప్రభుత్వ పెద్దలకు అలవాటుగా మారిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం కేరళలో మాత్రమే కాదని, దేశంలోని అన్ని బిజెపియేతర రాష్ట్రాల్లోనూ మతాల మధ్య చిచ్చు రాజేసి ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు బిజెపి కుట్రలు పన్నుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మత ఘర్షణలపై ఎవరెన్ని ఫిర్యాదులు చేసినా కేంద్ర ప్రభుత్వం కానీ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీగాని సమస్యను పరిష్కరించే ప్రయత్నం కూడా చేయడంలేదని ఏచూరి విమర్శించారు. పైగా ప్రతిపక్షాలపై బురద జల్లుతున్నారని ఆయన అన్నారు. ప్రతిపక్షాలకు కళంకం అంటగట్టడంలో బిజెపి మాత్రమే ఎక్స్‌పర్ట్ అని ఆయన ఎద్దేవా చేశారు.

కాగా పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల సందర్భంగా రాజ్యసభ ఛైర్మన్ అనుసరించిన తీరుపై కూడా ఏచూరి విమర్శించారు. అదానీ అవినీతిపై సభలో చర్చకు డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష పార్టీలు రూల్ నెంబర్ 267 కింద తీర్మానాలు సమర్పించడంపై రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ ప్రివిలేజ్ కమిటీకి ఫిర్యాదు చేయడం విడ్డూరంగా ఉందని ఏచూరి అన్నారు. రాజ్యసభ సభ్యులు ప్రభుత్వం నుంచి ప్రజల పక్షాన సభ్యులు నోటీసులు ఇవ్వడం, సమాధానాలు రాబట్టుకోవడం ప్రజాస్వామ్యంలో పరిపాటి అని ఏచూరి తెలిపారు. రోజూ నోటీసులిస్తున్నారని పేర్కొంటూ సదరు సభ్యులపై రాజ్యసభ ఛైర్మన్ ప్రివిలేజ్ కమిటీకి ఫిర్యాదు చేయడం గతంలో ఎన్నడూ చూడలేదన్నారు. ఎంపిలు రోజూ తీర్మానాలు ఇవ్వవచ్చని రాజ్యసభ నిబంధనలే చెబుతున్నాయని ఏచూరి ఈ సందర్భంగా గుర్తు చేశారు.

గాజులరేగ సమీపంలో నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజి భవనాలు

లైన్ క్లియర్

- విజయనగరంలో ప్రభుత్వ వైద్య కళాశాలకు అనుమతులు
- 150 సీట్లకు మంజూరు చేస్తూ ఎన్ఎంసి ఉత్తర్వులు
- వచ్చే విద్యా సంవత్సరం నుంచి తరగతులు

ప్రజాశక్తి- విజయనగరం ప్రతినిధి

విజయనగరం జిల్లాలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఏర్పాటుకు ఎట్టకేలకు జాతీయ వైద్యమండలి (ఎన్ఎంసి) గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వచ్చే ఏడాది నుంచి 150 సీట్లతో ఎంబిబిఎస్ తరగతుల నిర్వహణకు సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల మూడున జిల్లాకు వచ్చిన ఎఎంసి బృందం సంతృప్తి వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో 2023-24 విద్యా సంవత్సరం నుంచి ఎంబిబిఎస్ తరగతుల నిర్వహణకు అనుమతి మంజూరు చేసింది. రాష్ట్రంలో కొత్తగా మంజూరైన 16 ప్రభుత్వ వైద్య కళాశాలల్లో మొట్టమొదటిగా అనుమతులు పొంది ప్రారంభానికి సిద్ధమైన కళాశాల ఇదే కావడం విశేషం. రూ.500 కోట్ల నాబార్డు నిధులతో గాజులరేగకు సమీపంలో 80 ఎకరాల్లో నిర్మాణ పనులు యుద్ధప్రాతిపదికన జరుగుతున్నాయి. తాత్కాలిక భవనాలు కొలిక్కివచ్చాయి. మరోవైపు బోధనా వైద్యులతోపాటు సిబ్బంది నియామకాలు పూరయ్యాయి. ఉమ్మడి రాష్ట్రం నుంచి మెడికల్ కాలేజీలేని ఏకైక జిల్లా విజయనగరం. ఈ నేపథ్యంలో రాష్ట్ర విభజన అనంతరం అమరావతి రాజధాని ప్రకటన సందర్భంగా విజయనగరంలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తామని అప్పటి ప్రభుత్వం ప్రకటించింది. అనంతరం టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతిరాజు ఛైర్మన్‌గా ఉన్న మాన్సాస్ ఆధ్వర్యాన నిర్వహిస్తామంటూ అప్పటి ప్రభుత్వం ప్రకటించడాన్ని ప్రతిపక్ష పార్టీలన్నీ వ్యతిరేకించాయి. ప్రభుత్వం ఆధ్వర్యాన మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళనలు కూడా చేశాయి.

ఈలోపు ప్రభుత్వం మారింది. వైసిపి అధికారంలోకి వచ్చాక విజయనగరంతోపాటు 16 జిల్లాల్లో మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రకటించారు. దీనికనుగుణంగా విజయనగరం జిల్లా కేంద్రాస్పత్రిని మెడికల్ కాలేజీకి అనుసంధానం చేశారు.

ఉగాదికి మంత్రివర్గ విస్తరణ ?

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఉగాదికి రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణ మరో దఫా ఉండొచ్చని వైసిపిలో చర్చ నడుస్తోంది. ఇప్పటికే రెండు దఫాలుగా మంత్రివర్గ విస్తరణ చేపట్టిన సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి మూడో విడతగా మంత్రి వర్గంలో మార్పులు, చేర్పులు చేసే అవకాశాలున్నాయన్న చర్చ రాజకీయవర్గాల్లో నడుస్తోంది. 2024 ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నేపథ్యంలో అధికార పార్టీ తమ ఆధిపత్యాన్ని కొనసాగించేందుకు ఎన్నికల వ్యూహాలను సిద్ధం చేసుకుంటోంది. ఇందులో భాగంగానే నామినేటెడ్ పోస్టుల భర్తీ, ఎమ్మెల్సీ అభ్యర్థుల్లో సామాజిక న్యాయం పేరుతో ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు ప్రాధాన్యత కల్పించింది. రానున్న ఎన్నికల బరిలో గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులందరినీ కలుపుకుని ముందుకు సాగే విధంగా ఎన్నికల టీమ్‌ను తయారు చేసుకునే పనిలో పార్టీ అధిష్టానం పలు పేర్లను పరిశీలిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఎమ్మెల్సీల నుంచి మంత్రివర్గంలోకి ఎవరినీ తీసుకునేది లేదని ఓ వైపు సంకేతాలు వినిపిస్తున్నా , మారుతున్న రాజకీయ సమీకరణల్లో ఏ అంశాన్ని కొట్టిపారేయలేమనే వాదన కూడా బలంగా వినబడుతోంది. వారం క్రితం టిడిపి నుంచి వైసిపిలో చేరిన కైకలూరు టిడిపి ఇన్‌ఛార్జి జయమంగళ వెంకటరమణకు ఎమ్మెల్సీ స్థానం దక్కింది. ఈ నేపథ్యంలో ఎటువంటి మార్పులు, చేర్పులను కొట్టిపారేయలేమని కొందరు అంటున్నారు. గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో కూడా ప్రజాప్రతినిధుల మధ్య మంత్రివర్గ విస్తరణపై పిచ్చాపాటిగా చర్చ నడిచినట్లు సమాచారం. వైసిపిలో ఇప్పటికే సీనియర్ శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి లాంటి వారు అసమ్మతి గళం వినిపించిన సంగతి తెలిసిందే. ఆనం ప్రాతినిధ్యం వహిస్తున్న వెంకటగిరి ఇన్‌ఛార్జిగా తిరుపతి జిల్లా అధ్యక్షునిగా ఉన్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డికి బాధ్యతలు అప్పజెప్పారు. కోటంరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న నెల్లూరు రూరల్ నియోజకవర్గం బాధ్యతలు నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి ఇటీవల అప్పజెప్పిన సంగతి తెలిసిందే. రాజకీయంగా సీనియర్, జూనియర్ నేతల మధ్య సఖ్యత కొరవడటం, ఐప్యాక్ సూచనల మేరకు మంత్రి వర్గంలో కొందరికి ఉద్వాసన తప్పనిసరి అనే చర్చ నడుస్తోంది. విశ్వసనీయ సమాచారం మేరకు పినిపే విశ్వరూప్, సీదిరి అప్పలరాజు, కొట్టు సత్యనారాయణ, గుమ్మనూరు జయరామ్ తదితరులను మారుస్తారని వినిపిస్తోంది. వీరి స్థానంలో ప్రాథమికంగా అందుతున్న సమాచారం మంత్రివర్గంలో లేని ప్రధాన సామాజిక తరగతుల వారికి ప్రాతినిధ్యం కల్పిస్తారనే ప్రచారం సాగుతోంది. పినిపే విశ్వరూప్ అనారోగ్య సమస్యలతో బాధపడుతుండటం, చురుకుగా పాలిటిక్స్ చేయలేకపోవడం కారణం కాగా, మిగిలిన వారిలో ఆయా జిల్లా రాజకీయాల్లో సమీకరణాలు, పలు ఆరోపణలు ఎదుర్కొంటుండటం కారణాలని తెలుస్తోంది.

కాల్పుల్లో గాయపడిన మాజీ ఎంపిపి మృతి

ప్రజాశక్తి - నరసరావుపేట (పల్నాడు జిల్లా)

వెన్నా బాలకోటిరెడ్డి

పల్నాడు జిల్లా నర్సరావు పేటలో ప్రత్యర్థుల కాల్పుల్లో గాయపడిన రొంపిచర్ల మాజీ ఎంపిపి వెన్నా బాలకోటిరెడ్డి మంగళవారం మతి చెందారు. గుంటూరులోని రమేష్ ఆస్పత్రిలో 20 రోజులుగా మృత్యువుతో పోరాడుతూ తుదిశ్వాస విడిచారు. రొంపిచర్ల మండలంలోని అలవాల గ్రామంలో ఈ నెల 1న బాలకోటి ఇంట్లో ఉండగా తుపాకీతో నిందితులు రెండు రౌండ్లు కాల్పులు జరిపారు. తీవ్రంగా గాయపడిన ఆయనను కుటుంబ సభ్యులు నర్సరావుపేటలోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చేర్పించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో గుంటూరులోని రమేష్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. బాలకోటి తెలుగుదేశం పార్టీలో కీలక నేతగా ఉన్నారు. కోడెల శివప్రసాదరావుకు నమ్మిన బంటుగా పేరుంది. ప్రస్తుతం నియోజకవర్గ బాధ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబుకు అండగా ఉంటున్నారు. గ్రామ సర్పంచ్, ఎంపిపి పదవులను నిర్వహించిన ఆయనకు టిడిపిలో నెలకొన్న ఆధిపత్య పోరులో భాగంగా గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు, బాలకోటిరెడ్డి సమీప బంధువు పమ్మి వెంకటేశ్వర్‌రెడ్డి ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు.

స్థానిక సంస్థల ఎన్నికలకు రెండు నామినేషన్లు

ప్రజాశక్తి - యంత్రాంగం

స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల నుంచి మంగళవారం రెండు నామినేషన్లు దాఖలయ్యాయి. తూర్పుగోదావరి జిల్లా వైసిపి అభ్యర్థి సూర్యనారాయణ కాకినాడ కలెక్టరేట్‌లోని ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలను అందించారు. ఆయన వెంట మంత్రులు పినిపే విశ్వరూప్, చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, దాడిశెట్టి రాజా, ఎంపి చింతా అనురాధ ఉన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లుకు చెందిన నల్లి రాజేష్ స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ఏలూరులోని కలెక్టరేట్‌లో జిల్లా జాయింట్ కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి.అరుణ్‌బాబుకు నామినేషన్ పత్రాలను అందజేశారు.

ఐటిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధిని విచారించిన సిఐడి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఐటిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి బేతమాల మణిరత్నం మంగళవారం సిఐడి విచారణకు హాజరయ్యారు. తొలుత గుంటూరు జిల్లా మంగళగిరిలోని డిజిపి కార్యాలయంలో విచారణకు రావాలని నోటీసులో పేర్కొన్న అధికారులు ఆ తరువాత గుంటూరు రమ్మని మళ్లీ నోటీసు ఇచ్చారని మణిరత్నం తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం గుంటూరులోని సిఐడి ప్రాంతీయ కార్యాలయానికి వచ్చిన మణిరత్నంను సాయంత్రం వరకు విచారించారు. మాజీ మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి ట్విట్టర్ ఖాతాకు ట్యాగ్లు చేశారంటూ నోటీసు ఇచ్చిన సిఐడి అధికారులు పలు అంశాలపై విచారణ చేశారు. ఈ సందర్భంగా సిఐడి అధికారుల చర్యలను జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయికృష్ణ ఖండించారు. మణిరత్నంకు పలువురు టిడిపి నాయకులు మద్దతు పలికారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

మెస్ ఛార్జీలు పెంచాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఎస్‌సి, ఎస్‌టి, బిసి సంక్షేమ హాస్టల్‌లోని విద్యార్థులకు ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) డిమాండ్ చేసింది. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కె ప్రసన్నకుమార్, ఎ అశోక్ మంగళశారం ఒక ప్రకటన విడుదల చేశారు. కాస్మొటిక్ ఛార్జీలు పెంచి ఐదేళ్లు అవుతుందని, కరోనా తర్వాత నిత్యావసర ధరలు ఆకాశాన్నంటాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నామమాత్రంగా మెస్ ఛార్జీలు పెంచిందని, సంక్షేమ హాస్టల్‌లో పౌష్టికాహారం అందాలంటే నెలకు రూ.2500లకు పెంచాలని డిమాండ్ చేశారు. ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచాలని, రెండేళ్ల నుంచి కాస్మొటిక్ ఛార్జీలు ఇవ్వడం లేదని, వాటిని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భవిష్యత్తులో పోరాటం చేస్తామని పేర్కొన్నారు.

కెసి కెనాల్‌కు కృష్ణా జలాల తరలింపు నిలిపివేయించండి

- తుంగభద్ర బోర్డుకు తెలంగాణ లేఖ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

శ్రీశైలం ద్వారా కృష్ణా జలాలను కెసి కెనాల్‌కు తరలించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను నిలిపివేయించేలా చర్యలు తీసుకోవాలని తుంగభద్ర బోర్డును తెలంగాణ ప్రభుత్వం కోరింది. ఈ మేరకు తెలంగాణ ఇరిగేషన్ ఇఎన్‌సి మురళీధర్ మంగళవారం బోర్డు కార్యదర్శికి లేఖ రాశారు. కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్ ఒకటి, రెండు అవార్డుల ద్వారా అనుమతించిన దానికంటే ఎక్కువ నీటిని తరలించేందుకు ఆంధ్రప్రదేశ్ యత్నిస్తుందని లేఖలో పేర్కొన్నారు. ట్రిబ్యునల్ ఒకటో అవార్డు ప్రకారం.. తుంగభద్ర డ్యామ్ నుంచి కెసి కెనాల్, తుంగభద్ర రైట్ బ్యాంక్ హైలెవెల్ కెనాల్‌కు మాత్రమే నీటిని ఉపయోగించాల్సి ఉందని గుర్తుచేశారు. ఎపి మాత్రం కృష్ణా నీటిని కెసి కెనాల్‌కు వినియోగిస్తుందని ఆరోపించారు. కృష్ణా జల వివాద ట్రైబ్యునల్-1, 2 అవార్డుల ప్రకారం కృష్ణా బేసిన్ బయటకు నీటిని తరలించేందుకు అనుమతిలేదని తెలిపారు. సుంకేశుల ద్వారానే తుంగభద్ర జలాలను వినియోగించాలని, కెసి కెనాల్ ఆయకట్టుకు తుంగభద్ర జలాలు వినియోగించేలా ఎపి ప్రభుత్వానికి తగిన ఆదేశాలు జారీ చేయాలని తుంగభద్ర బోర్డు కార్యదర్శికి తెలంగాణ ఇఎన్‌సి మురళీధర్ విజ్ఞప్తి చేశారు.

ఒపిఎస్‌ను పునరుద్ధరించాల్సిందే

విశాఖ, విజయవాడల్లో రైల్వే కార్మికుల ధర్నా

ప్రజాశక్తి- కలెక్టరేట్ (విశాఖపట్నం), అమరావతి బ్యూరో

రైల్వేలో ఓల్డ్ పెన్షన్ స్కీం (ఒపిఎస్)ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ విశాఖలో డిఆర్ఎం కార్యాలయాల వద్ద, విజయవాడలో రైల్వే స్టేషన్ వద్ద రైల్వే కార్మికులు మంగళవారం ధర్నా చేశారు. జాయింట్ యాక్షన్ ఫర్ రిస్టోరేషన్ ఆఫ్ ఓల్డ్ పెన్షన్ స్కీం ఐక్యవేదిక పిలుపు మేరకు ఈ కార్యక్రమం చేపట్టారు. న్యూ పెన్షన్ స్కీంను రద్దు చేయాలని, 2004 జనవరి ఒకటి నుండి ఉద్యోగంలో చేరిన వారికీ పాత పెన్షన్ స్కీం పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఆల్ ఇండియా లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ వాల్తేర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో విశాఖలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం డిఆర్ఎం కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఓల్డ్ పెన్షన్ స్కీం అమలు చేయాలని కోరుతూ రైల్వే ఉద్యోగులు చేపట్టిన సంతకాల సేకరణ ముగింపు సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పెన్షన్ విధానం వల్ల 2004 ఏప్రిల్ నుంచి ఉద్యోగాల్లో చేరిన వారు పెన్షన్ విషయంలో తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. నూతన పెన్షన్ విధానాన్ని అన్ని ప్రభుత్వరంగ సంస్థల్లోని ఉద్యోగులూ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. ఐక్యంగా ఉద్యమిస్తేనే బిజెపి ప్రభుత్వం దిగి వస్తుందన్నారు. ఎఐఎల్ఆర్ఎస్ఎ డివిజనల్ కార్యదర్శి ఎ.భోలోనాథ్ మాట్లాడుతూ పెన్షన్ సమస్యపై పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. మార్చి 21న జిల్లా స్థాయి, ఏప్రిల్ 21న డిపార్టుమెంట్ల వారీ గేట్ మీటింగులు, మే 21న ఉద్యోగుల కుటుంబ సమేతంగా కాగాడాల ప్రదర్శన, జూన్ 21న రాష్ట్ర స్థాయి ప్రదర్శన జరపాలని, జులై, ఆగస్టు నెలల్లో ఢిల్లీలో ప్రదర్శన జరపాలని జాయింట్ యాక్షన్ కమిటీ నిర్ణయించిందని తెలిపారు. విజయవాడలో జరిగిన ధర్నాలో ఎపి రైల్వే కాంట్రాక్టు వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వివిఎల్ నరసింహులు మాట్లాడుతూ పెన్షన్ అనేది భిక్షకాదని, అది హక్కు అని, ఎన్నో పోరాటాల ద్వారా కార్మికవర్గం సాధించుకుందని తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఒపిఎస్‌ను రద్దు చేసి తీవ్ర అన్యాయం చేసిందని, కోట్లాది మంది ఉద్యోగస్తులు, కార్మికుల శ్రమ ద్వారా సృష్టించిన సంపదను అంబానీ, అదానీ వంటి కార్పొరేట్లకు అమ్మేస్తోందని విమర్శించారు. ధర్నాకు సిఐటియు మద్దతు తెలిపింది. ఎఐఆర్ఎఫ్, ఎస్‌సిఆర్ఎంయు నాయకులు పాల్గొన్నారు.

విశాఖలో డిఆర్ఎం కార్యాలయం వద్ద రైల్వే ఉద్యోగులనుద్దేశించి మాట్లాడుతున్న సిహెచ్.నర్సింగరావు

'మహాప్రస్థానం' ఒక మహాకావ్యం

- రెడ్‌బుక్స్ డేలో వక్తలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సమాజంలో నెలకొన్న అసమానతలపై మహాకవి శ్రీశ్రీ రచించిన మహాప్రస్థానం ఒక మహాకావ్యమని ప్రముఖ కవి బి.ప్రసాదమూర్తి పేర్కొన్నారు. విజయవాడలోని బాలోత్సవ్ భవన్‌లో ప్రజాశక్తి బుక్‌హౌస్ ఆధ్వర్యాన రెడ్‌బుక్స్ డే కార్యక్రమంలో భాగంగా మహాప్రస్థానం కవితా పఠనం జరిగింది. సాహితీ స్రవంతి రాష్ట్ర ఉపాధ్యక్షులు సత్యాజీ అధ్యక్షతన మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో బి.ప్రసాదమూర్తి మాట్లాడారు. అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం రోజున ప్రజాశక్తి ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని అన్నారు.

మహాప్రస్థానం సమాజంపై తీవ్ర ప్రభావం చూపిందన్నారు. సామాజిక, ఆర్థిక అంశాలలో ఎంతో మందిని చైతన్యవంతం చేసిందని అన్నారు. పీడన ఎక్కడ జరిగినా దాన్ని ప్రశ్నించాలనే ధైర్యం కల్పించిందన్నారు. ఎంతోమంది కవులను తయారు చేసిందన్నారు. మానవ హక్కుల కోసం, స్వేచ్ఛ కోసం ఎక్కడ గళమెత్తినా వెనుక శ్రీశ్రీ వుంటాడు అనేలా మహాప్రస్థానం వుందన్నారు. ఈ సందర్భంగా ప్రజాశక్తి బుక్‌హౌస్ ఎడిటర్ ఎస్ వెంకట్రావ్ మాట్లాడారు. రెడ్‌బుక్స్ డే కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి, ప్రజాశక్తి ఎడిటోరియల్ బోర్డు సభ్యులు శాంతిశ్రీ, రచయిత వెంకటరెడ్డి, గోళ్ల నారాయణరావు, సాంబశివరావు, వడ్లమూడి పద్మ, కొండపల్లి మాధవరావు తదితరులు మహాప్రస్థానంలోని కవితలను చదివారు.

పోలీస్ డ్యూటీ మీట్‌లో ఎపికి 6 పతకాలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

జాతీయ స్థాయిలో పోలీసులకు నిర్వహించే క్రీడా పోటీల్లో రాష్ట్ర పోలీసులకు 6 పతకాలు దక్కాయి. మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో ఐదు రోజులపాటు జరిగిన 66వ అఖిల భారత పోలీస్ డ్యూటీ-2022లో అత్యుత్తమ స్థాయి ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయిలో మూడో స్థానంలో రాష్ట్ర పోలీసులు నిలవడం పట్ల డిజిపి కెవి రాజేంద్రనాథ్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. 24 రాష్ట్రాల నుంచి 11 విభాగాల్లో దాదాపు 2000 మంది పోలీసులు ఈ పోలీస్ డ్యూటీ మీట్‌లో పాల్గొన్నారు. ఈ మేరకు మంగళగిరిలోని రాష్ట్ర డిజిపి కేంద్ర కార్యాలయంలో అభినందన కార్యక్రమం మంగళవారం జరిగింది. డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి విజేతలకు నగదు ప్రోత్సాహాన్ని ఇచ్చి ప్రత్యేకంగా అభినందించారు. స్వర్ణ పతక విజేతలకు రూ.10,000, రజత పతక విజేతలకు రూ.8,000, కాంస్యం పతక విజేతలకు రూ.5,000 చొప్పున నగదు అందజేశారు. పోలీస్ శాఖలో వృత్తి నైపుణ్యంతో ఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులకు, పతకాలు సాధించిన విజేతలకు కలిపి ఇంక్రిమెంట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఐజి ఎల్‌కె రంగారావు తదితరులు పాల్గొన్నారు.

పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించండి

స్టేట్ గవర్నమెంట్ కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్, టీచర్స్ అండ్ వర్కర్స్ జెఎసి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో మార్చి 13న జరగనున్న శాసనమండలి టీచర్, పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు, టీచర్లు, లెక్చరర్లకు ఎపి స్టేట్ గవర్నమెంట్ కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్, టీచర్స్ అండ్ వర్కర్స్ జెఎసి, కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ పిలుపునిచ్చాయి. ఈ మేరకు మంగళవారం ఎపి స్టేట్ గవర్నమెంట్ కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్, టీచర్స్ అండ్ వర్కర్స్ జెఎసి ఛైర్మన్ ఎవి నాగేశ్వరరావు, సెక్రటరీ జనరల్ ఎం బాలకాశి, కో-ఛైర్మన్‌లు ఇ విజయ్‌కుమార్ రాజు, బి కాంతారావు, కె విజయ్, కార్యదర్శి నూర్‌మహ్మద్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఉత్తరాంధ్ర జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి కె రమాప్రభ, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ పి బాబురెడ్డి, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎం వెంకటేశ్వరరెడ్డి, అనంతపురం, కర్నూలు, కడప జిల్లాల టీచర్స్ నియోజకవర్గానికి ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి, గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గానికి పి నాగరాజు పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా బరిలో ఉన్నారని తెలిపారు.

మండలి ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై పిడిఎఫ్ ఎమ్మెల్సీలు రాజీలేని పోరాటాలు చేశారని గుర్తు చేశారు.

గన్నవరం ఘటనపై న్యాయ విచారణకు ఆదేశించాలి

సిపిఎం రాష్ట్ర కమిటీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కృష్ణా జిల్లా గన్నవరం టిడిపి కార్యాలయంపై దాడి, ఫర్నీచర్, వాహనాల ధ్వంసం చేసిన ఘటనను సిపిఎం రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. టిడిపి అధికార ప్రతినిధి పట్టాభిని భౌతికంగా హింసించినట్లు వస్తున్న వార్తలపై రాష్ట్ర ప్రభుత్వం వివరణ ఇవ్వాలని, గన్నవరంలో జరిగిన మొత్తం ఘటనపై న్యాయ విచారణకు ఆదేశించాలని పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాజకీయ భావావేశాలను భౌతిక దాడులుగా మార్చి.. పోలీసుల అండతో అధికార పార్టీ ఈ దారుణకాండకు పాల్పడటం హేయమని, ఇలాంటి దాడులను తక్షణమే నిలిపివేయాలని సిపిఎం డిమాండ్ చేస్తుందన్నారు.

రాజకీయ పార్టీల కార్యాలయాలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు ప్రేక్షకపాత్ర వహించడమే కాకుండా 24 గంటల తర్వాత కేసు నమోదు చేయడం, నిందితులను అరెస్టు చేయకపోవడం అన్యాయమన్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని, అన్ని రాజకీయ పార్టీల కార్యాలయాలకూ రక్షణ కల్పించాలని కోరారు.

ఇస్లామిక్ బ్యాంకులు

- 'యువగళం'లో నారా లోకేష్ హామీ

ప్రజాశక్తి - శ్రీకాళహస్తి

టిడిపి అధికారంలోకి వస్తే ముస్లిముల ఆర్థికాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేస్తామని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. ఇప్పటికే సిఎఎ, ఎన్ఆర్‌సి చట్టాల రద్దు కోసం టిడిపి పోరాటం చేసిందని గుర్తు చేశారు. 'యువగళం' పాదయాత్రలో భాగంగా 23వ రోజైన మంగళవారం శ్రీకాళహస్తి పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీ వద్ద ముస్లిములతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం లోకేష్ మాట్లాడుతూ.. ముస్లిములు ఆర్థికంగా అభివృద్ధి చేందేలా ఇస్లామిక్ బ్యాంకులు ఏర్పాటు చేస్తామన్నారు. శ్రీకాళహస్తిలో బీడీ కార్మికులు పడుతున్న సమస్యలను తాను స్వయంగా తెలుసుకున్నాననీ, వారిని ఆర్థికంగా ఆదుకోవడానికి, సంక్షేమ పథకాలు అందజేయడానికి తాము కట్టుబడి ఉంటామన్నారు. టిడిపి హయాంలో శ్రీకాళహస్తి పరిసరాల్లో పరిశ్రమలు తీసుకొచ్చామని, ఇప్పుడు ఆ పరిశ్రమల్లో పది వేల మంది వరకు పని చేస్తున్నారని తెలిపారు. మళ్లీ అధికారంలోకి వచ్చి ఉంటే ప్రస్తుతం లక్ష మంది పని చేస్తూ ఉండేవాళ్లని అన్నారు.

రాష్ట్రంలో యువత ఉపాధి లేక పెడదారి పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రంజాన్ తోఫాను వైసిపి ప్రభుత్వం నిలిపివేసిందని, ఆరు లక్షల పింఛన్లు తొలగించిందని విమర్శించారు. రేణిగుంట మండలంలో ముస్లిము మహిళలకు రెసిడెన్షియల్ కళాశాల ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. యాత్ర తొండమానుపురం గ్రామంలోకి ప్రవేశించిన సందర్భంగా 300 కిలోమీటర్లు యాత్ర పూర్తి చేసుకున్న సందర్భంగా మైలురాయి వేశారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో పంచాయతీ పరిధిలోని 13 గ్రామాల దాహార్తి తీర్చే తాగునీటి పథకాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. బుధవారం యాత్ర కోబాక గ్రామం నుంచి ప్రారంభం కానుంది.

రైతుల సమస్యలు తెలుసుకుంటున్న లోకేష్

పోలీసు వలయంలో గన్నవరం

మొదటి పేజీ తరువాయి

అరెస్టు చేసి ఎక్కడికి తీసుకెళ్లారో తెలియకుండా ఉంచిన పోలీసులు మంగళవారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో ఆయనను గన్నవరం పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారు. అడిషనల్ ఎస్‌పి పర్యవేక్షణలో టిడిపి నేతలపై కేసు నమోదు చేశారు. గన్నవరంలో గొడవలు జరగడానికి పట్టాభి వ్యక్తిగతంగా చేసిన విమర్శలు, ఆరోపణలే కారణమని, కావాలని వైసిపి కార్యకర్తలను రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేసి రాళ్ల దాడికి కారణమయ్యారని, పోలీసులు, పత్రికా విలేకరులు గాయపడ్డారని పేర్కొంటూ పోలీసులు వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ యాక్ట్, మహిళలను వేధించినట్లు కూడా కేసులు పెట్టారు. పట్టాభి, టిడిపి నాయకులు దొంతు చిన్నా, గురుమూర్తి సహా 11 మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. సాయంత్రం నాలుగు గంటల సమయంలో భారీ బందోబస్తు మధ్య గన్నవరం కోర్టులో న్యాయమూర్తి ఎదుట హాజరు పర్చారు. పట్టాభి భార్య గన్నవరం పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. ఆమె నుండి సంతకాలు తీసుకున్న తర్వాత పట్టాభిని, ఇతర టిడిపి నేతలను కోర్టుకు తీసుకెళ్లారు.

పట్టాభికి ఆస్పత్రిలో చికిత్స అందించండి : జడ్జి ఆదేశం

పోలీసులు తనను తోట్లవల్లూరు పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లారని, అక్కడ తనను కొట్టడంతో తన చేతులు వాచిపోయాయని చెప్పి పట్టాభి న్యాయమూర్తికి తన చేతులను చూపారు. దీంతో, పట్టాభికి విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో చికిత్స అందించాలని, ఆ తరువాత ఆయనను తన ముందు హాజరు పర్చాలని పోలీసులను న్యాయమూర్తి ఆదేశించారు. మిగిలిన పది మంది టిడిపి నాయకులకు 14 రోజులపాటు రిమాండ్ విధించారు. వారిని రాజమండ్రి సెంట్రల్ జైలుకు పోలీసులు తరలించారు.

గన్నవరం పోలీసు స్టేషన్ వద్ద ఉద్రిక్తత

టిడిపి కార్యాలయం ధ్వంసం నేపథ్యంలో మంగళవారం గన్నవరంలో హైడ్రామా నెలకొంది. టిడిపి నేతలను కోర్టులో హాజరు పరుస్తున్న విషయం తెలుసుకున్న ఆ పార్టీకి చెందిన వందలాది మంది కార్యకర్తలు పోలీసు స్టేషన్‌కు వచ్చారు. దీంతో, అక్కడ ఉద్రిక్తత ఏర్పడింది. గన్నవరం కోర్టు వద్దకు టిడిపి మాజీ ఎంఎల్ఎ రావి వెంకటేశ్వరరావు, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి పార్టీ కార్యకర్తలు వచ్చారు. మరోవైపు గన్నవరంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి దొంతు చిన్న ఇంటికి వెళ్లి దౌర్జన్యం చేసిన ఘటనలో ఇద్దరు వైసిపి కార్యకర్తలపై పోలీసులు కేసు నమోదు చేశారు.

పట్టాభి సతీమణిని అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

టిడిపి నేతల ముందస్తు అరెస్టు, గృహ నిర్బంధం

టిడిపి చేపట్టిన 'చలో గన్నవరం' కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకున్నారు. టిడిపి నేతలను ముందస్తుగా అరెస్టు చేశారు. కొందరిని గృహ నిర్బంధంలో ఉంచారు. మాజీ ఎంపి, టిడిపి కృష్ణా జిల్లా అధ్యక్షులు కొనకళ్ల నారాయణను మచిలీపట్నంలో గృహ నిర్బంధం చేశారు. హైదరాబాద్ నుంచి వస్తున్న మాజీ మంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్రను చిల్లకల్లు వద్ద అదుపులోకి తీసుకున్నారు. పెనమలూరు మాజీ ఎంఎల్ఎ బోడే ప్రసాద్, టిడిపి తాడిగడప మున్సిపల్ అధ్యక్షులు అనుమోలు ప్రభాకర్‌ను అదుపులోకి తీసుకుని నాగాయలంక పోలీసు స్టేషన్‌కు తరలించారు. వారు స్టేషన్ ఎదుట ధర్నా చేశాక పోలీసులు విడుదల చేశారు. గన్నవరంలో సోమవారం రాత్రి అదుపులోకి తీసుకున్న 16 మంది టిడిపి కార్యకర్తలను మచిలీపట్నంలోని పోలీస్ శిక్షణా కేంద్రంలో ఉంచారు. మంగళవారం ఉదయం తాలూకా స్టేషన్‌కు తరలించి మధ్యాహ్నం విడుదల చేశారు.

గృహ నిర్బంధంలో పట్టాభి సతీమణి

పట్టాభిని కోర్టులో హాజరుపరచకముందు పట్టాభి ఆచూకీ తెలపాలంటూ విజయవాడ గురునానక్ కాలనీలోని ఆయన ఇంటి వద్ద టిడిపి కార్యకర్తలు ఆందోళనకు దిగారు. టిడిపి నేత పిల్లి మాణిక్యాలరావు తదితరులు పట్టాభి ఇంటిపైకి ఎక్కి నిరసన తెలిపారు. భార్య చందనను ఆయన వద్దకు తీసుకెళ్లాలని నినాదాలు చేశారు. పట్టాభి భార్య చందన ఆందోళనకు దిగారు. తన భర్త ఆచూకీ చెప్పకపోతే డిజిపి కార్యాలయం వద్ద నిరాహార దీక్ష చేస్తానని హెచ్చరించడంతో ఆమెను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. దీంతో, కొద్దిసేపు అక్కడ ఉద్రిక్తత ఏర్పడింది.

పట్టాభి కుటుంబాన్ని పరామర్శిస్తున్న చంద్రబాబు

పట్టాభి కుటుంబానికి చంద్రబాబు పరామర్శ

కొమ్మారెడ్డి పట్టాభిరామ్ కుటుంబ సభ్యులను టిడిపి అధినేత చంద్రబాబు మంగళవారం రాత్రి పరామర్శించారు. పార్టీ అండగా ఉంటుందని, ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "గన్నవరం పార్టీ కార్యాలయంపై దాడి చేసిన వారిని పోలీసులే ప్రోత్సహించారు. బాధితులపైనే హత్యాయత్నం కేసులు పెట్టడం దుర్మార్గం. అరెస్టు చేసి పట్టాభిని టార్చర్ చేస్తారా? కొందరు పోలీసు అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఫిర్యాదు చేసిన సిఐ బిసి అంటున్నారు.. అట్రాసిటీ కేసు ఎలా పెడతారు? గన్నవరం ఘటనపై సమగ్ర నివేదిక విడుదల చేస్తాం" అని అన్నారు.

బాలకోటిరెడ్డిది ప్రభుత్వ హత్యే

- అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పల్నాడు జిల్లా రొంపిచెర్ల టిడిపి మండల అధ్యక్షులు వెన్నా బాలకోటిరెడ్డిని వైసిపి గూండాలు కాల్చి చంపారని, ఇది ప్రభుత్వ హత్యేనని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు ఆరోపించారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. బాలకోటిరెడ్డికి ప్రాణహాని ఉందని ఎస్‌పికి ఫిర్యాదు చేసినా.. ఎలాంటి రక్షణ కల్పించలేదని, పోలీసులు, ప్రభుత్వ వైఖరి వల్లే ఈ హత్య జరిగిందని, ఇందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని పేర్కొన్నారు. ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసులరెడ్డి పల్నాడులో గన్‌కల్చర్‌ను ప్రోత్సహిస్తున్నారని, బాలకోటిరెడ్డిపై గతంలో పలుమార్లు దాడికి పాల్పడ్డ వైసిపినేత వెంకటేశ్వరరెడ్డికి గోపిరెడ్డి ఆశ్రయం ఇచ్చారంటే వైసిపి ఎమ్మెల్యేనే టిడిపి కార్యకర్తల్ని చంపేందుకు సహకరిస్తున్నారని తేటతెల్లమైందని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. బాలకోటిరెడ్డి హత్యకేసులో ఎమ్మెల్యే గోపిరెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

నేడు శ్రీవారి ఆర్జితసేవా టికెట్లు విడుదల

ప్రజాశక్తి - తిరుమల

తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లకు సంబంధించి మార్చి, ఏప్రిల్, మే నెలల కోటాను బుధవారం సాయంత్రం 4గంటలకు టిటిడి ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. వీటిలో కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవలు ఉన్నాయి. మార్చి, ఏప్రిల్, మే నెలలకు సంబంధించిన మిగతా ఆర్జితసేవా టికెట్లకు ఆన్‌లైన్ లక్కీడిప్ నమోదు ప్రక్రియ ఈ నెల 24న ఉదయం 10 గంటల వరకు ఉంటుంది. లక్కీడిప్‌లో టికెట్లు పొందిన వారు సొమ్ము చెల్లించి ఖరారు చేసుకోవాల్సి ఉంటుంది.

HDFC BANK We understand your world
హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ # 40-5-4ఎ, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, టిక్కిల్ రోడ్డు, విజయవాడ - 520010

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు - 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం

వీరికి
1. శ్రీ పంచకర్ల వెంకట దుర్గా ప్రకాష్, నెం.413, 5వ లేన్, తులసి నగర్, వాటర్ ట్యాంక్ దగ్గర, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520007, మరియొక చిరునామా : శ్రీ పంచకర్ల వెంకట దుర్గా ప్రకాష్, డి.నెం.6-85, ఫ్లాట్ నెం.505, 4వ అంతస్తు, స్వేతా రెసిడెన్సి, నున్న విజయవాడ, ఆంధ్రప్రదేశ్-521212.
2. శ్రీ పంచకర్ల వెంకట దుర్గా ప్రకాష్, డి.నెం.77-152-6, సుందరయ్య నగర్, రామాలయం దగ్గర, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520015.

శ్రీ/శ్రీమతి
హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ లిమిటెడ్ వారు మీ యొక్క ప్రోపర్టీ లోన్ ఖాతా నెం.: 451757346 తేది 25.11.2021 న హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ లిమిటెడ్, ముంబై బ్రాంచ్ వారు ఆస్తిపై మంజూరు చేసిన బకాయి తేది.02.02.2023 నాటికి రూ.14,85,345.70/- (అక్షరాలా పద్నాలుగు లక్షల ఎనభై ఐదు వేల మూడు వందల నలభై ఐదు రూపాయల డెబ్భై పైసలు మాత్రమే) తో పాటు భవిష్య వడ్డీతో సహా బ్యాంకు వారికి బాకీ ఉన్నారు. మా అనేక విన్నపాల తదుపరి కూడా, మీరు మీ అకౌంట్‌లో బాకీ వున్న సొమ్ములో ఏ విధమైనా చెల్లింపులు చేయలేదు. ఆర్.బి.ఐ మార్గదర్శకత్వాల ప్రకారం బ్యాంక్ వారి బాకీలను తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనందున సదరు ఖాతా ఎన్.పి.ఎ అకౌంట్‌గా నిర్దేశించబడింది. హెచ్.డి.ఎఫ్.సి బ్యాంకు లిమిటెడ్ అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్‌యాక్ట్‌లోని ప్రొవిజన్స్ క్రింద పై తెలుపబడిన యాక్ట్‌లోని సెక్షన్ 13(2) క్రింద అధికారాలను వినియోగిస్తూ మీరు బాకీ వున్న రూ.14,85,345.70/- (అక్షరాలా పద్నాలుగు లక్షల ఎనభై ఐదు వేల మూడు వందల నలభై ఐదు రూపాయల డెబ్భై పైసలు మాత్రమే) తో పాటు తదుపరి వడ్డీలను మరియు ఖర్చులను నోటీసు తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా కోరుతూ తేది.02.02.2023 న నోటీసును జారీచేసియున్నాను. మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే బ్యాంకువారు పై చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద తమకు సంక్రమించిన పూర్తి హక్కులను లేదా ఏవైనా హక్కులను వినియోగిస్తారు. వాటిలో క్రింద తెలుపబడిన ఆస్తులను మీరు బ్యాంకుకు కల్పించినటువంటి ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్‌పై తగు చర్యలు కూడా కలిగివుంటాయి.

ఆస్తి వివరాలు

ఐటమ్ నెం.1 : 1వ పార్టు : కృష్ణా జిల్లా, నున్న ఎస్ఆర్‌టి, నున్న గ్రామ పంచాయితీ పరిధి, నున్న గ్రామం, ఆర్ఎస్ నెం.618/8లో ఉన్న 2876.66 చ॥గ॥లు లేదా 2396.9 చ॥మీ॥లు విస్తీర్ణం గల ఇంటి స్థలం యావత్తు ఆస్తి నకు హద్దులు : తూర్పు : గుంటక నాగేశ్వర రెడ్డి గారికి చెందిన ఆస్తి, దక్షిణం : కూరపాటి రామిరెడ్డి గారికి చెందిన ఆస్తి, పడమర : వుయ్యూరు నరసారెడ్డి గారికి & కొండా ప్రభాకర రెడ్డి గార్లకు చెందిన ఆస్తి, ఉత్తరం : ఆరుమళ్ల వెంకట ప్రసూనాంభ గారి ఆస్తి & క్రింద రెండవ ఐటమ్.
2వ పార్టు : కృష్ణా జిల్లా, నున్న గ్రామం, ఆర్ఎస్ నెం.621/2లో ఉన్న 134.94 చ॥గ॥లు లేదా 112.82 చ॥మీ॥లు విస్తీర్ణం గల ఇంటి స్థలం యావత్తు ఆస్తి నకు హద్దులు : తూర్పు : ఎవివి శివ ప్రసాద్ గారికి చెందిన ఆస్తి, దక్షిణం : పైన తెల్పిన 1వ ఐటమ్, పడమర : ఆరుమళ్ల వెంకట ప్రసూనాంభ గారి ఆస్తి, ఉత్తరం : పంచాయితీ బజర్.
ఐటమ్ నెం.2 : 1162 చ॥అ॥ల ప్లింత్ ఏరియా తో ఉన్న "శ్వేత రెసిడెన్సి" అపార్ట్‌మెంట్ నందు 4వ అంతస్తు, ఫ్లాట్ నెం.505లో 35 చ॥అ॥లు సాధారణ సౌకర్యాలు మరియు 80 చ॥అ॥లు కార్ పార్కింగ్ మొ॥. హద్దులు : తూర్పు : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : కామన్ కారిడార్, ఉత్తరం : ఓపెన్ టు స్కై.

మీరు వాస్తవంగా నివసించే చిరునామా / వ్యాపారాన్ని సాగించే/లాభం కోసం వ్యక్తిగతంగా పనిచేసే చిరునామాకు తేది 02.02.2023 న పంపిన నోటీసు అందనందున/ తిరిగి వచ్చినందున సదరు నోటీసు అందినవారికి / అందనివారికి కూడా పత్రికా ప్రకటన ద్వారా మేము ఈ నోటీసు ప్రచురించక తప్పడం లేదు. పై చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా పై తెలుపబడిన బాకీ మొత్తాన్ని మీరు తిరిగి చెల్లించవలెను. లేని యెడల సదరు యాక్ట్‌లోని సెక్షన్ 13(4) ప్రకారం అన్ని లేదా ఏవైనా చర్యలు తీసికొందురు. అంతేకాక పై చట్టంలోని సెక్షన్ 13(13) లోని నిబంధనల ప్రకారం మీరు పై తెలుపబడిన కుదవ పెట్టబడిన ఆస్తులను అమ్మడం, లీజు లేదా ఇతర విధాలుగా ఎవ్వరికీ బదిలీ చెయ్యరాదని ఈ నోటీసు ద్వారా తెలియజేయుచున్నాము.

ప్రదేశం : విజయవాడ
తేది : 21.02.2023
సం/- అధీకృత అధికారి
హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంకు లిమిటెడ్

ఇన్‌సాల్వెన్సీ బ్యాంక్రప్టసీ కోడ్, 2016 క్రింద ఆస్తుల ఇ-వేలం అమ్మకం కొరకు ప్రకటన
మెసర్స్ ప్రిస్మాక్ బయోటెక్‌నిక్స్ లిమిటెడ్ (ఇన్ లిక్విడేషన్)
(CIN: U99999TG1994PLC018265)

మెసర్స్ ప్రిస్మాక్ బయోటెక్నిక్స్ లిమిటెడ్ (కార్పొరేట్ డెటర్)చే స్వంతమైన దిగువ పేర్కొన్న ఆస్తుల అమ్మకం కొరకు బహిరంగ ప్రకటన ఇందుమూలంగా ఇస్తూ లిక్విడేటర్, సిపి(ఐబి) నం.57/7/హెచ్‌డిబి/2021 లో ఐఎ(ఐబిసి)923/2022 లో గౌరవ ఎన్‌సిఎల్‌టి హైదరాబాద్ తేది: 09.09.2022 ద్వారా లిక్విడేటర్ ఆదేశానుసారం. ఇన్‌సాల్వెన్సీ బ్యాంక్రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా (లిక్విడేషన్ ప్రాసెస్) రెగ్యులేషన్స్ 2016 యొక్క రెగ్యులేషన్ 32& 33తో చదువబడే ఇన్‌సాల్వెన్సీ బ్యాంక్రప్టసీ కోడ్, 2016 యొక్క నియమాల క్రింద "ఎక్కడ ఏది ఎలా ఉన్నది అక్కడ అది అలాగే ఉంటుంది" ప్రాతిపదికన "రీకోర్స్ లేకుండా" ఆస్తులు విక్రించబడును.

బిడ్ పత్రాలు దాఖలుచేయుట కొరకు చివరి తేది	07-03-2023
అర్హతగల బిడ్డరుదారుల ప్రకటన	08-08-2023
వేలం క్రింద ఆస్తుల పరిశీలన లేదా బకాయి డిలిగెన్స్	09-03-2023 to 10-03-2023
ధరావత్తు దాఖలుచేయుట కొరకు చివరి తేది	13-03-2023

ఆస్తుల వివరణ	రిజర్వు ధర (రూ)	ధరావత్తు (రూ)	బిడ్ పెంపుదల విలువ (రూ)
లాట్ నం.1 :			
వేలం తేది & సమయం	16-03-2023, 11:00 am to 12:00 noon		
అల్లూరి వారి పాలెం గ్రామం, పున్నూర్ మండలం, గుంటూరు జిల్లా, ఆం.ప్ర.-522603 వద్ద ఇప్పుడు నడుచు సంబంధిత ప్రాతిపదికన అన్ని ఇతర ప్రస్తుత ఆస్తులతో కంపెనీ (కార్పొరేట్ డెటర్)తోపాటు సర్వే నం.605,606,607,608,609,610 వద్ద గల 19.56ఎకరాల విస్తీర్ణపు ల్యాండ్.	4,05,00,000	20,00,000	2,00,000
లాట్ నం.2 :			
వేలం తేది & సమయం	16-03-2023, 03:00 pm to 04:00 pm		
అల్లూరి వారి పాలెం గ్రామం, పున్నూర్ మండలం, గుంటూరు జిల్లా, ఆం.ప్ర.-522603 వద్ద సర్వే నం. 605,606,607,608, 609,610 వద్ద గల 19.56ఎకరాల విస్తీర్ణపు ల్యాండ్.	4,00,00,000	20,00,000	2,00,000
లాట్ నం.3 :			
వేలం తేది & సమయం	16-03-2023, 05:00 pm to 06:00 pm		
సంబంధిత ప్రాతిపదికన అన్ని ఇతర ప్రస్తుత ఆస్తులతో కంపెనీ (కార్పొరేట్ డెటర్)	5,00,000	50,000	5,000

గమనిక, నియమాలు& నిబంధనలు:
1. ఏవేని వారంటీస్& ఇండెమినిటీస్ ఆఫర్‌చేయకుండా అమ్మకం నిర్వహించబడుతుంది.
2. కంపెనీ యొక్క ఆస్తుల, ఆన్‌లైన్ ఇ-వేలం బిడ్ ఫారం, ప్రకటన మరియు అండర్‌టేకింగ్, ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకం యొక్క సాధారణ నియమాలు& నిబంధనల యొక్క పూర్తి మరియు వివరణాత్మక సమాచారం "ఇ-వేలం ప్రక్రియ సమాచార పత్రం"లో అందుబాటులో ఉంటుంది. అమ్మకం నోటీసును "ఇ-వేలం ప్రక్రియ సయాచార పత్రం" వద్ద అందుబాటులో ఉంటుంది, ఏదైతే,https://www.bankeauctions.com (మెసర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్) లేదా సంప్రదించండి శ్రీ బి.ఎం.గాంధీ ని, సెల్: 9700333933, మెయిల్ :telangana@c1india.com.వద్ద అందుబాటులో ఉంటుంది.
3. లాట్ నం.1 యొక్క ఇ-వేలం పూర్తి అయినచో, లాట్ నం.2&3 యొక్క ఇ-వేలం అయిన ఆటోమేటిక్‌గా రద్దుచేయబడుతుంది.
4. లాట్ నం.1 యొక్క ఇ-వేలం పూర్తికాని విషయంలో, లాట్ నం.2 యొక్క ఇ-వేలం ప్రారంభమగుతుంది. లాట్ నం.3 యొక్క ఇ-వేలం అనునది లాట్ నం.2 యొక్క ఇ-వేలం విజయవంతంగా పూర్తి అయిన తరువాతనే ప్రారంభగుతుంది. లాట్ నం.2 పూర్తికాని సందర్భంలో, నియమనిబంధనల ఇంటర్‌వైండ్‌లగా లాట్ నం.3 ఆటోమేటిక్‌గా రద్దుఅవుతుంది.
5. ఆసక్తిగల బిడ్డరుదారులు "ఇ-వేలం ప్రక్రియ సమాచారం పత్రం"లో సిఫారసుచేసినట్లుగాతోసహా సంబంధిత నియమాలు& నిబంధనలను తప్పనిసరిగా చదువు మరియు అంగీకరించిన తరువాతనే పాల్గొనవలెను.
6. అమ్మకంకు సంబంధించి లిక్విడేటర్ లేదా కార్పొరేట్ డెటర్ పాల్గొనుటలో బిడ్డింగ్ ఆబ్లిగేషన్ ఏదేని విధానంను నెలకొల్పక మరియు ఆసక్తిగల బిడ్డరుదారులకు ఇది ఆహ్వానం. లిక్విడేటర్ ఏ కారణంచూపకనే ఏదేని లేదా అన్ని ఆఫర్లను ఆమోదించు లేదా తిరస్కరించు లేదా ఏదేని స్థితిలో ఇ-వేలంను నిలిపివేయు/వాయిదావేయు/రద్దుచేయు లేదా వేలం నుండి ఏదేని ఆస్తిని ఉపసంహరించు ఖచ్చితమైన అధికారాలు కలిగియుంటారు.
7. కోడ్ యొక్క సెక్షన్ 35 యొక్క క్లాజ్ (ఎఫ్)కు నియమాల ప్రకారం, ఆసక్తిగల బిడ్డరుదారులు కోడ్ (సమయానుసారం సవరించినట్లుగా) యొక్క సెక్షన్ 29ఎలో ఇవ్వబడినట్లుగా అర్హత నియమావళికి చేరువుగా ఒకవేళ విఫలం చెందిన బిడ్ దాఖలుచేయుటకు అర్హత కలిగియుండరు.
8. ఇన్‌సాల్వెన్సీ & బ్యాంక్రప్టసీ కోడ్, 2016 మరియు దాని క్రింద రూపొందించిన లిక్విడేషన్ ప్రాసెస్ రెగ్యులేషన్స్ యొక్క నియమాల ప్రాతిపదికన అమ్మకం ఉంటుంది.
9. ఏవేని సందేహాల విషయంలో, దయచేసి క్రింది సంతకందారున్ని సంప్రదించండి: మొబైల్: 9848271555 లేదా ఇమెయిల్ ఐడి: irpprismack@gmail.com.

తేది: 22.02.2023
ప్రదేశం: హైదరాబాద్
మలిగి మధుసూధన రెడ్డి,
లిక్విడేటర్,
Regd No: IBBI/IPA-001/IP-P00843/2017-2018/11427
AFA No: AA1/11427/02/291122/103261, Valid till:02-11-2023
ఎంఎంఆర్ లయన్ కార్ప్, 4వ అంతస్తు, హెచ్ఎస్ఆర్ ఇడెన్, రోడ్ నం.2, బంజారా హిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500034.

6 నెలల్లోగా గ్యారంటీలపై నివేదిక

• రిజర్వు బ్యాంకు కసరత్తు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

వివిధ ప్రభుత్వ రంగ సంస్థలు తీసుకునే రుణాలకు ప్రభుత్వం ఇచ్చే గ్యారంటీలపై తుది నివేదిక ఇచ్చేందుకు సంబంధిత కేంద్ర కమిటీ సిద్ధమవుతోంది. ఇప్పటికే ఒకసారి భేటీ అయిన ఈ కమిటీ ఈ నెల 27వ తేదిన మరోసారి భేటీ కావాలని నిర్ణయించింది. ఇష్టానుసారం ఇచ్చే గ్యారంటీల వల్ల ఖజానాకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని భావిస్తున్న కేంద్రం ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటుచేస్తూ బాధ్యతలను రిజర్వు బ్యాంకుకు అప్పగించింది. కమిటీ ఏర్పడి ఇప్పటికే రెండు నెలలు పూర్తి కావస్తోంది. కమిటీ ఏర్పడిన ఆరు నెలల్లోగా నివేదిక ఇవ్వాలని కూడా నిర్ణయించారు. అంటే జూన్ నాటికి కమిటీ తన నివేదికను సమర్పించాల్సి ఉంటుందని అధికారులు చెబుతున్నారు. 27న భేటీ ముంబయిలో జరగనుంది.

ఆ ప్రకటనను నమ్మొద్దు

• ఎపిపిఎస్‌సి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సోషల్ మీడియాలో ట్రోల్ అవుతున్న ఎపిపిఎస్‌సిలోని ఉద్యోగాల నోటిఫికేషన్-2023 అనే ప్రకటన ఫేక్ అని, దానిని ఎవరూ నమ్మెద్దని ఎపిపిఎస్‌సి తెలిపింది. ఈ మేరకు ఎపిపిఎస్‌సి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసింది. సోషల్ మీడియాలో ఎపిపిఎస్‌సి ఉద్యోగావకాశాల పేరుతో ఫేక్ ప్రకటన ట్రోల్ చేసి దరఖాస్తులు చేసుకోవాలని, డబ్బులు చెల్లించాలని వాట్సాప్‌లో చాలా మందికి మెసేజ్‌లు వస్తున్నాయని పేర్కొంది. ఇలాంటి ఫేక్ ప్రకటన పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరింది. ఎపిపిఎస్‌సి నుంచి ఎలాంటి ఉద్యోగ ప్రకటన ఇవ్వలేదని తెలిపింది.

మాతృ భాషతోనే మనో వికాసం : పవన్‌కల్యాణ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మాతృ భాషతోనే మనో వికాసమని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. బిడ్డకు ఉగ్గుపాలతోనా లోకజ్ఞానాన్ని కలిగించేది మాతృ భాషేనని గుర్తించిన యునెస్కో ఫిబ్రవరి 21న ఏటా మాతృభాషా దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా నిర్వహించడం ఎంతో ముదావహమన్నారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మాతృ భాష పదిలంగా ఉన్నప్పుడే మన సంస్కృతీ, సంప్రదాయాలు పదిలంగా ఉంటాయని, అప్పుడే జాతి సజీవంగా, సగర్వంగా అలరారుతుందని అన్నారు.

ఉద్యమగడ్డలో విజ్ఞాన కేంద్రం హర్షణీయం

• శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి - పెదనందిపాడు (గుంటూరు జిల్లా)

గుంటూరు జిల్లా పెదనందిపాడు ప్రాంతం జాతీయోద్యమంలో కీలకపాత్ర పోషించిందని, పర్వతనేని వీరయ్య చౌదరి నాయకత్వంలో పన్నుల నిరాకరణ ఉద్యమం పెద్ద ఎత్తున జరిగిందని, విజ్ఞాన కేంద్రం ప్రజా సమస్యల పరిష్కారానికి కేంద్రంగా ఉంటుందని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు తెలిపారు. గుంటూరు జిల్లా పెదనందిపాడులో సిపిఎం నాయకులు తేళ్ల నారాయణ పేరుతో ఏర్పాటు చేయనున్న విజ్ఞాన కేంద్రం శంకుస్థాపనను సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావుతో కలిసి లక్ష్మణరావు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు దొప్పలపూడి రమేష్‌బాబు అధ్యక్షతన సభలో లక్ష్మణరావు మాట్లాడారు. ప్రస్తుతం గుంటూరు ఛానల్ పర్చూరు వరకు పొడిగించాలని, గిట్టుబాటు కల్పించాలని, అసంఘటిత, స్కీం వర్కర్లు, వ్యవసాయ కార్మికుల సమస్యలపై జరుగుతున్న పోరాటాలకు విజ్ఞాన కేంద్రం కేంద్ర బిందువుగా ఉంటుందని తెలిపారు. పాశం రామారావు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణానికి కృషి చేసిన పాలపర్తికి చెందిన తేళ్ల నారాయణ పేరు మీదుగా విజ్ఞాన కేంద్రం ఏర్పాటుకు పూనుకోవడం సంతోషదాయకమన్నారు. విద్యార్థులకు పోటీ పరీక్షలకు శిక్షణ, మహిళలకు కుట్టు శిక్షణ కేంద్రం, ట్యూషన్ పాయింట్ వంటి బహుముఖ కార్యక్రమాల నిర్వహణతో పాటు, వివిధ ప్రజా సంఘాలు నడిపే ఉద్యమాలకు కేంద్రంగా ఈ విజ్ఞాన కేంద్రం ఉంటుందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండే ఈ విజ్ఞాన కేంద్రం నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పారిశ్రామికవేత్తలు దాసరి శేషగిరిరావు, ముద్దన రాఘవయ్య, గ్రామ పెద్దలు నర్రా బాలకృష్ణ, అర్వపల్లి కృష్ణమూర్తి, నరిశెట్టి ఆచారి, కుర్రా హరిబాబు, కాపు శ్రీనివాసరావు, కాకుమాను నాగేశ్వరరావు, పోపూరి సుబ్బారావు, పి భువనేశ్వరి, మర్రి లక్ష్మి తదితరులు ప్రసంగించారు.

విజయనగరంలో నిరసన తెలుపుతున్న విద్యార్థులు, యువకులు

ఎయు విసిని సస్పెండ్ చేయాలి

• సిపిఎం, విద్యార్థి యువజన సంఘాలు డిమాండ్

ప్రజాశక్తి - పెందుర్తి,విజయనగరం టౌన్

ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించిన ఆంధ్రా యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ ప్రసాద్‌రెడ్డిని సస్పెండ్ చేయాలని సిపిఎం, విద్యార్థి యువజన సంఘాలు డిమాండ్ చేశాయి. విశాఖపట్నంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై. వెంకటేశ్వరరావు మంగళవారం మీడియాతో మాట్లాడుతూ..ఓ ప్రైవేటు హోటల్‌లో విద్యాసంస్థల యాజమాన్యాలతో సమావేశం ఏర్పాటు చేసి వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థికి ఓట్లు వేయాలని ఎయు విసి ఒత్తిడి తేవడం దారుణమన్నారు. వైసిపి అధినేత జగన్మోహన్‌రెడ్డికి ఏజెంట్‌గా కాకుండా వర్సిటీ పరిధిలోని ఉద్యోగ ఖాళీల భర్తీకి కృషి చేస్తే అందరూ హర్షిస్తారన్నారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన ఆయనపై చర్యలు తీసుకోకుంటే ప్రజా సంఘాలతో కలిసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. విజయనగరంలో బాలాజీ జంక్షన్ వద్ద నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ, ఎఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శులు పి.రామ్మోహన్ , ఎన్.నాగభూషణం మాట్లాడుతూ.. వైసిపి అభ్యర్థికి ఓటు వేయని పక్షంలో ఇబ్బందులకు గురవుతారని ఎయు విసి, రాయలసీమ జిల్లాల ఆర్‌జెడి ప్రతాప్‌రెడ్డి బెదిరించటం సమంజసం కాదని తెలిపారు. వెంటనే వీరిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికల నిర్వహణకు ప్రత్యేక అధికారిని నియమించి, ఎన్నికల ప్రక్రియ సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

25న దుబాయ్‌లో ఎన్‌టిఆర్, ఘంటసాల శతజయంతి ఉత్సవాలు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

మహా నటుడు ఎన్‌టి.రామారావు, గానగంధర్వుడు ఘంటసాల వెంకటేశ్వరరావు శత జయంతి ఉత్సవాలను కలయిక ఫౌండేషన్, కళా పత్రిక సంయుక్తంగా అంతర్జాతీయ స్థాయిలో దుబాయ్ వేదికగా ఈ నెల 25న శత వసంత కళా వైభవం పేరుతో నిర్వహించనున్నట్టు పద్మభూషణ్ ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ తెలిపారు. ఆంధ్ర యూనివర్సిటీలోని హిందీ సెమినార్ హాల్‌లో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ వేడుకలకు కేంద్ర ప్రభుత్వ సాంస్కృతిక శాఖ, తెలంగాణ పర్యాటక శాఖ, దుబాయ్‌లోని తెలంగాణ సమితి సహకరిస్తున్నట్టు తెలిపారు. వేడుకల్లో భాగంగా పత్రికా రంగంలో విశేష సేవలందించిన స్వాతి పత్రిక సంపాదకులు వేమూరి బలరాంను ఎన్‌టిఆర్, ఘంటసాల జీవిత సాఫల్య పురస్కారంతో సత్కరించనున్నామని చెప్పారు. ప్రముఖ భరతనాట్య కళాకారిణి ఘంటసాల పార్వతి, ప్రముఖ గాయకుడు చంద్రతేజలను ఘంటసాల అంతర్జాతీయ పురస్కారంతోనూ, నటుడు రాజేంద్రప్రసాద్‌ను ప్రత్యేక పురస్కారంతోనూ సత్కరిస్తామన్నారు. ఉత్సవాలకు కళా పత్రిక సంపాదకులు డాక్టర్ మొహమ్మద్ రఫీ, కలయిక ఫౌండేషన్ ఛైర్మన్ చేరాల నారాయణ సమన్వయకర్తలుగా వ్యవహరిస్తారని తెలిపారు. సమావేశంలో విశ్రాంత తెలుగు ఆచార్యులు చందు సుబ్బారావు పాల్గొన్నారు.



'ఉదయ వీచికలు' పుస్తకావిష్కరణ

తాడేపల్లి : మన సమాజంలో ఆలోచనలు, సిద్ధాంతాలు, విలువలు, ఆదర్శాలు అన్నీ పెను మార్పులకు లోనయ్యాయి. గాంధీ, నెహ్రూ, అంబేద్కర్, నేతాజీ, సుందరయ్య వంటి ఆదర్శ నాయకుల నుంచి కాక, 'సత్యం' రామలింగరాజు, చందా కొచ్చర్, సుందర పిచాయ్ వంటి వారు యువతరానికి ఆదర్శమూర్తులని ప్రబోధించే మోటివేషనల్ సందేశాలు పెరిగాయని మాజీ ఎమ్మెల్సీ, ప్రజాశక్తి పూర్వసంపాదకులు ఎం.వి.ఎస్.శర్మ అన్నారు. ప్రజాశక్తి బుక్‌హౌస్ ప్రచురించిన 'ఉదయ వీచికలు' పుస్తకాన్ని ప్రజాశక్తి భవన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఎంవిఎస్ శర్మ ఆవిష్కరించారు. ప్రజాశక్తి సంపాదకులు బి.తులసీదాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎంవిఎస్ శర్మ మాట్లాడుతూ... గత నాలుగేళ్లుగా ప్రతి ఆదివారం ప్రజాశక్తిలో వస్తున్న సంపాదకీయాలలో ఎంపిక చేసిన కొన్నింటిని 'ఉదయ వీచికలు' పేరుతో ప్రజాశక్తి బుక్‌హౌస్ పుస్తకంగా తీసుకొచ్చిందని అన్నారు. ఉదయం లేవగానే ప్రశాంతంగా చదువుకోగలిగేలా, మంచి ఆలోచనలను మనసులోకి ఎక్కించుకోడానికి ఉపయోగపడేలా ఈ సంపాదకీయాలు వుంటాయి. సరైన మానవతా విలువలను తిరిగి సమాజానికి గుర్తుచేసేటటువంటి అనేక అంశాలు ఈ సంపాదకీయాల్లో వుంటాయన్నారు. అందుకు తగ్గట్టుగానే ఈ పుస్తకానికి పెట్టిన 'ఉదయ వీచికలు' అనే పేరు కూడా సముచితంగా వుందన్నారు. ఈ పుస్తకాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం వుందని శర్మ అన్నారు. తులసీదాస్ మాట్లాడుతూ... నాన్‌సీరియస్ అంశాలను ఆదివారంనాడు సంపాదకీయాల రూపంలో ఇవ్వడమనేది ఇటీవల అన్ని పత్రికల్లో ఒక ట్రెండ్‌గా వుందని అన్నారు. ప్రజాశక్తిలో ప్రతి ఆదివారం వచ్చే సంపాదకీయాలు సామాజిక అవగాహన కలిగించేవిగా వుంటాయని అన్నారు. ఇంకా ఈ సభలో ప్రజాశక్తి సిజిఎం వై.అచ్యుతరావు, బుక్‌హౌస్ ఎడిటర్ ఎస్.వెంకట్రావు, జనరల్ మేనేజర్ కె.లక్ష్మయ్య, పుస్తక రచయిత రాజాబాబు కంచర్ల ప్రసంగించారు.

మండలి రద్దుకు తీర్మానం చేసిన సిఎంకు ఓటు అడిగే హక్కు లేదు

• టిడిపి అధినేత చంద్రబాబు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

శాసనమండలి రద్దుకు తీర్మానం చేసిన సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు లేదని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. మండలి దండగ, ప్రజా ప్రయోజనం లేదన్న జగన్ ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు. హైదరాబాద్ నివాసం నుంచి పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలపై అభ్యర్థులు, పార్టీ ఇన్‌ఛార్జులు, ముఖ్యనేతలతో ఆయన మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పార్టీ నేతలంతా ఎమ్మెల్సీ ఎన్నికలను సీరియస్‌గా తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ప్రభుత్వ వ్యతిరేకత తీవ్రంగా ఉందన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ నిలబెట్టిన అభ్యర్థులను గెలిపించాలని నేతలను చంద్రబాబు కోరారు. తూర్పు రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్, పశ్చిమ రాయలసీమ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి వి చిరంజీవిని గెలిపించాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. కరుడు గట్టిన ఉగ్రవాదిలా సిఎం జగన్ ప్రవర్తిస్తుంటే కొందరు పోలీసులు బాధ్యత మరిచి జగన్‌కు ఊడిగం చేస్తున్నారన్నారు.

రైతు బజార్లలో జిసిసి చింతపండు

• 23 నుంచి అమ్మకాలు ప్రారంభం
• మూడు కేజీల ప్యాకెట్ రూ.130

జిసిసి ప్రధాన కార్యాలయం

ప్రజాశక్తి- అనకాపల్లి ప్రతినిధి

ఏజెన్సీలో గిరిజనుల నుంచి కొనుగోలు చేసిన చింతపండుకు కనీస మద్దతు ధర చెల్లించి వినియోగదారులకు సరసమైన ధరలకు విక్రయించేందుకు గిరిజన సహకార సంస్థ (జిసిసి) ఏర్పాట్లు చేస్తోంది. తొలుత విశాఖపట్నం జిల్లాలోని అన్ని రైతు బజార్లలో ఈ నెల 23 నుంచి చింతపండు విక్రయాలు ప్రారంభించనుంది. చింతపండు సేకరణ ప్రారంభదశ కావడంతో తొలుత విశాఖలోని రైతు బజార్లలో చింతపండు విక్రయాలు ప్రారంభి, క్రమంగా ఇతర జిల్లాల్లోని రైతు బజార్లలో విక్రయాలు చేపట్టనుంది. ఈ ఏడాది సీతంపేట, పార్వతీపురం, పాడేరు, చింతపల్లి, రంపచోడవరం, చింతూరు డివిజన్ల నుంచి సుమారు రెండు వేల టన్నుల చింతపండు కొనుగోలు చేయాలని జిసిసి లక్ష్యంగా పెట్టుకుంది. చింతపండు సేకరణ ముందుగానే ప్రారంభించింది. సేకరణ పెరుగుతున్న కొద్దీ విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, రాజమండ్రి, విజయవాడ రైతు బజార్లతోపాటు సంతల్లోనూ, జిసిసి మొబైల్ వాహనాల ద్వారానూ వివిధ ప్రాంతాల్లో విక్రయాలను విస్తరించనుంది. మూడు కిలోల పిక్క చింతపండు ప్యాకెట్‌ను రూ.130కు, ఐదు కిలోల పిక్క చింతపండు ప్యాకెట్‌ను రూ.215కు విక్రయించాలని జిసిసి నిర్ణయించింది. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర ప్రకారం కేజీ పిక్క చింతపండుకు రూ.32.40, పిక్క తీసిన కేజీ చింతపండుకు రూ.63 చొప్పున గిరిజనులకు జిసిసి చెల్లిస్తోంది. కాశీపట్నం ప్రాంతంలో రెండు టన్నుల చింతపండును ఇప్పటికే కొనుగోలు చేసింది. ఆరు డివిజన్ల పరిధిలోని 164 కొనుగోలు కేంద్రాలు, సంతలు, డిఆర్ డిపోలతో పాటు ఇంటింటికీ వెళ్లి కొనుగోలు చేసేందుకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని జిసిసి యోచిస్తోంది. చింతపండు కొనుగోలు చేసిన వెంటనే గిరిజనులకు డబ్బులు చెల్లించేలా ఏర్పాట్లు చేస్తోంది. మరోపక్క ప్రయివేటు వ్యాపారులు కుమ్మక్కై కేజీ చింతపండుకు రూ.28 చెల్లిస్తున్నారు. వారిబారిన పడి నష్టపోవద్దని జిసిసి విస్తృతంగా ప్రచారం చేస్తోంది.

గిరిజనులకు, వినియోగదారులకు ప్రయోజనకరం

గిరిజనులకు కనీస మద్దతు ధర కల్పించడం, వినియోగదారులకు సరసమైన ధరకు చింతపండు అందించడం కోసం రైతు బజార్లలో విక్రయాలు ప్రారంభిస్తున్నాం. తొలుత ఈ నెల 23నుంచి విశాఖలో ప్రారంభించనున్నాం. కొనుగోలు చేసిన చింతపండు అమ్మడం ద్వారా గిరిజనుల నుంచి ఎక్కువ పరిమాణంలో చింతపండు సేకరణకు అవకాశం ఉంటుంది. గిరిజనులు ప్రయివేటు వ్యాపారుల బారినపడి మోసపోకుండా చూస్తున్నాం.

-జి.సురేష్‌కుమార్, జిసిసి మేనేజింగ్ డైరెక్టర్

అంబులెన్స్ రాక శిశువు మృతి

ప్రజాశక్తి - హుకుంపేట (అల్లూరి సీతారామరాజు జిల్లా)

అల్లూరి సీతారామరాజు జిల్లాలో హృదయవిదారక ఘటన చోటుచేసుకుంది. ఏజెన్సీలో సరైన రోడ్డు, రవాణా సదుపాయాలు కల్పించాల్సిన ప్రభుత్వం ఆ పని చేయకపోవడంతో మంగళవారం ఓ పసిగుడ్డు కళ్లు తెరవకముందే మృతి చెందింది. సకాలంలో అంబులెన్స్ రాకపోవడంతో గర్భంలోనే బిడ్డ మృతిచెందిన సంఘటన హుకుంపేట మండలం తీగలవలస పంచాయతీ పరిధిలోని పనసబంధ గ్రామంలో మంగళవారం జరిగింది. గిరిజనుల వివరాల ప్రకారం.. పనసబంధ గ్రామానికి చెందిన వంతాల భాను, నాగేశ్వరరావులకు పదేళ్ల క్రితం వివాహమైంది. చాలా కాలం తర్వాత భాను గర్భందాల్చింది. మంగళవారం తెల్లవారుజామున ఆమెకు నొప్పులు రావడంతో కుటుంబీకులు అంబులెన్స్ కోసం ఫోన్ చేశారు. 'అంబులెన్స్ ఖాళీ లేదు' అని అక్కడి నుంచి సమాధానం రావడంతో గర్భిణి భానును చిన్నపాటి మంచంపై పడుకోబెట్టి పనసబంధ గ్రామం నుంచి కొండ మార్గాన మూడు కిలోమీటర్ల దూరం వరకూ మోసుకొచ్చారు. మూడు గంటలైనా అంబులెన్స్ రాకపోవడంతో ఆటోను ఆశ్రయించారు. హుకుంపేట ఆస్పత్రికి తీసుకొచ్చేసరికి గర్భంలోనే శిశువు మృతి చెందింది. సకాలంలో అంబులెన్స్ వచ్చి ఉంటే బిడ్డ ప్రాణాలు దక్కేవని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. మృత శిశువును స్వగ్రామానికి తరలించేందుకు కూడా అధికారులు ఏర్పాట్లు చేయకపోవడంతో ప్లాస్టిక్ కవర్‌లోనే శిశువు దేహాన్ని ఉంచి తీసుకెళ్లడం పలువురిని కలిచివేసింది. బాధిత కుటుంబాన్ని సిపిఎం వైస్ ఎంపిపి కొండలరావు, గిరిజన సంఘం మండల కార్యదర్శి ఇ.కృష్ణారావు, సిపిఎం నాయకుల సీదరి చంద్రబాబు పరామర్శించారు.

రూ.11 లక్షల కోట్లు హుష్‌కాకి

• నెలలో అదాని స్టాక్స్ సంపద ఆవిరి

న్యూఢిల్లీ : అదాని గ్రూపు షేర్లు కొనుగోలు చేసిన మదుపర్లకు పూడ్చుకోలేని నష్టాలు చవి చూస్తున్నారు. హిండెన్‌బర్గ్ రిపోర్ట్ దెబ్బకు స్టాక్ మార్కెట్‌లో అదాని కంపెనీల షేర్లలో పతనం కొనసాగుతూనే ఉంది. తీవ్ర అమ్మకాల ఒత్తిడితో నెల రోజుల లోపే గౌతమ్ అదాని కంపెనీల సంపద రూ.11 లక్షల కోట్లు ఆవిరయ్యింది. ఇది మొత్తం అదాని గ్రూపు మార్కెట్ కాపిటలైజేషన్‌లో 57 శాతానికి సమానం. మంగళవారం నాటికి అదానికి చెందిన 10 స్టాక్స్ విలువ రూ.8.2 లక్షల కోట్లకు పడిపోయింది. హిండెన్‌బర్గ్ రిపోర్ట్ ముందు రోజు అయినా.. జనవరి 24న ఈ స్టాక్స్ మార్కెట్ కాపిటలైజేషన్ విలువ ఏకంగా రూ.19.2 లక్షల కోట్లుగా ఉంది. గౌతమ్ అదానికి కీలకమైన అదాని ఎంటర్‌ప్రైజెస్ షేర్ విలువ 61 శాతం క్షీణించింది. అదాని పోర్ట్స్ గరిష్ఠ స్థాయిల నుంచి 40 శాతం పడిపోయింది. షేర్ల వరుస పతనంతో ప్రపంచ కుబేరులో రెండో స్థానంలో ఉన్న గౌతమ్ అదాని ఏకంగా 25 స్థానానికి పతనమయ్యారు. మంగళవారం సెషన్‌లో అదాని ఎంటర్‌ప్రైజెస్ షేర్ ధర మరో 3.55 శాతం పతనమై రూ.1,563కు పడిపోయింది. 2022 డిసెంబర్‌లో ఈ సూచీ ఏకంగా రూ.4,190 గరిష్ఠ స్థాయికి చేరింది. ఆ సమయంలో ఈ కంపెనీ షేర్ కొనుగోలు చేసిన మదుపర్లు.. భారీ నష్టాలతో బోరుమంటున్నారు. అదాని గ్రీన్ ఎనర్జీ 5 శాతం, అదాని టోటల్ గ్యాస్ 5 శాతం, అదాని ట్రాన్స్‌మిషన్ 4.99 శాతం, అదాని విల్మర్ 4.35 శాతం, ఎసిసి 1.15 శాతం చొప్పున పతనమయ్యాయి. అదాని పోర్ట్స్ అండ్ సెజ్, అదాని పవర్ సూచీలు మాత్రమే లాభాల్లో నమోదయ్యాయి. అదాని కంపెనీలు తీవ్ర ఎకౌంట్స్ మోసాలకు, కృత్రిమంగా షేర్ల ధరలను పెంచుకుంటున్నాయని హిండెన్‌బర్గ్ తన రిపోర్ట్‌లో వెల్లడించిన విషయం తెలిసిందే. దీంతో అదాని గ్రూపు కంపెనీల్లోని షేర్లను కొనడానికి ఎవరూ ఆసక్తి చూపడం లేదు. మంగళవారం సెషన్‌లో బిఎస్‌ఇ సెన్సెక్స్ 18.82 పాయింట్లు కోల్పోయి 60,673 వద్ద నమోదయ్యింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 18 పాయింట్లు తగ్గి 17,827 వద్ద ముగిసింది.

THE FEDERAL BANK LIMITED
Regd. Office: Aluva, Kerala.
ZONAL OFFICE: 1st Floor, Halcyon Complex, No.9, St Marks Road, Bangalore-560 001.
e-mail: bgrr-cpc@federalbank.co.in Phone: 080-22074610/604/613/624/625

BGRR/PvtSale/2022-23 **NOTICE FOR PRIVATE SALE OF GOLD** 21/02/2023

Notice is hereby given for the information of all concerned that Gold Ornaments pledged in the following Gold Loan accounts, with the under mentioned Branches of the Bank, which are overdue for redemption and which have not been regularized so far in spite of repeated notices, will be put for Private sale, in the respective Branches on any date after 10-03-2023 as shown below:

Br. Anakapalle: Door no 12-4-61, Lakshmi Narayana Towers, Pudimadaka Road, Beside Ramalayam, Anakapalle, Visakhapatnam District, Andhra Pradesh- 531 001, Ph no. 08924-222910 :- 13536400022818,13536400022826,13536400017438,13536400022529.

Br. Bhimavaram : First Floor, Viyaan Plaza, D No: 1-1-11, Vamsi Krishna Nagar, Opp. Sita Towers, JP Road, Bhimavaram, West Godavari District, Andhra Pradesh-534202, Ph no. 08816 231000 :- 22796400022502,22796400037401,22796400037419,22796400026156,22796400035892, 22796400026362,22796400026370,22796400035652,22796400031107,22796400031826,22796400033269,22796400033285,22796400035660,22796400033897, 22796400034184,22796400034903,22796400035140,22796400035561,22796400035629,22796400035645,22796400035280.

Br. Gajuwaka: D.NO:10-3-3, Kailash Nagar, 60 Feet Road, Old Gajuwaka, Vishakhapattanam- 530 026, Ph no.0891-2709828 :- 16876400023714,16876400024969,16876400023110,16876400025990,16876400028655,16876400028663,16876400028614,16876400028747,16876400028929, 16876400029745,16876400020181,16876400023102,16876400028309,16876400022336.

Br. Kakinada: Ayyappa Towers(Phase II), D.No. 5-1-76, Main Road, Kakinada, East Godavari- 533 001, Ph no. 0884-2363611 :- 16266300002333,16266400095443,16266400095260,16266400094800,16266400094792,16266300002150,16266400095294,16266300002770,16266300002820, 16266300002192,16266300001756,16266300002838,16266400094354,16266300001772,16266300001699,16266300001707,16266300001723,16266300001632, 16266400093851,16266300002051,16266300002044,16266400093877,16266400093513,16266300001616,16266400094388,16266400094370,16266300002028, 16266300002036,16266300002010,16266300001970,16266400093968,16266400093950,16266400094008,16266400094198,16266400093794,16266400093083, 16266400092820,16266400092812,16266400093331,16266400092341,16266400093307,16266400093752,16266400093745,16266400093729,16266400093711, 16266400098603,16266400093349,16266400092945,16266400093778,16266400094032,16266400094040,16266400092986,16266400094099,16266400093000, 16266400092994,16266400092929,16266400098702,16266400092903,16266400093687,16266400092861,16266400092796,16266400092168,16266300002689, 16266400091558,16266400081674,16266800000761,16266400089263,16266400087457,16266300001749,16266400092309,16266400093786,16266400090709, 16266400082227,16266400094180,16266400093323,16266400092846,16266300002176,16266400082243,16266400095518,16266400090741,16266400095542, 16266400095468,16266300002242,16266300002184,16266300002259,16266300002267,16266300001681,16266300001913,16266300001871,16266300002143, 16266300001624,16266400094206,16266400095484,16266400092960,16266400093539,16266400093455,16266400093554,16266400093315,16266400094016, 16266400093570,16266400095484,16266400093075,16266400092952,16266400092176,16266400089420,16266400095419,16266400091665,16266400092937, 16266400082235,16266400092804,16266400092978,16266400095286,16266300002077,16266400093976,16266400093042,16266400092143,16266400093760, 16266400093869,16266400082219,16266300002390,16266300002408,16266300002556,16266300002572,16266300002739,16266300002762,16266300002358, 16266300002457,16266400086731,16266400092275,16266400098363,16266400098371,16266400098652,16266400098397,16266400098280,16266400096185, 16266400096870,16266400091947,16266400092895,16266400092911,16266400097738,16266400098306,16266400098587.

Br. Nellore: Kaizan Heights, Gandhi Nagar (Near Sunday Market), Pogathotta, Nellore- 524 001 :- 16686400028344,16686400028351,16686400027445,16686400024574,16686400024574,16686400027536,16686400027544,16686400027551,16686400027569.

Br. Vijayawada: Door No.29-7-50,Ground Floor, Ramakrishna Towers, Prakasam Road, Suryaraopet, Vijayawada- 520 002, Ph no. 0866-2436163:- 11526400074242,11526400076346,11526400067071,11526400067378,11526400074523,11526400076353,11526400077187,11526400077518,11526400074515, 11526400076387,11526400077336,11526400067717,11526400075041,11526400077013,11526400077310,11526400067725,11526400070380,11526400062965, 11526400077369,11526400077716,11526400075934,11526400062981,11526400077302,11526400077724,11526400065398,11526400068657,11526400066990, 11526400068665.

Br. Vijayawada/Patamata: Door.No: 59-14-1/2, Below Sankar Netralaya Hospital, Myneni Centre, Patamata, Vijayawada- 520 010, Ph no. 0 866-24775442:- 14606400103758,14606400140859,14606400144406,14606400144554,14606400145064,14606400145924,14606400145932,14606400146070, 14606400146088,14606400146096,14606400146104,14606400148712,14606400158935,14606400159248,14606400160196,14606400160261,14606400160337, 14606400160485,14606400160501,14606400160519,14606400161178,14606400161582,14606400161640,14606400161657,14606400161822,14606400161830, 14606400162267,14606400162275,14606400162283,14606400162291,14606400162341,14606400162358,14606400162416,14606400162424,14606400162432, 14606400162440,14606400162457,14606400162465,14606400164511,14606400164677,14606400164800,14606400164685,14606400164735,14606400164719.

Br. Visakhapatanam: D. No: 12-1-16, Naga Chambers, Waltair Main Road, Vishakhapatnam- 530 002, Ph no. 0891-2744377 :- 12356400016681,12356400014967,12356400014975,12356400014959,12356400017135,12356400017606,12356400015188,12356400016277,12356400016038, 12356400015709,12356400015220,12356400015204,12356400015394,12356100488271,12356400015139,12356400015097,12356400013167,12356400013191, 12356400013175,12356400013183,12356400015154,12356400015196,12356400016285,12356400015238,12356400015691,12356400016228,12356400015212, 12356400015378,12356400015386,12356400016418,12356400016459,12356400009579.

Br. Atmakuru: D.No. : 3-224/15, Vijetha EM High School Road, Ganapathi Nagar, Atmakur, Guntur- 522 503 :- 22506400025185,22506400026217,22506400026340.

Br. Ananthavaram: Siri Towers, Ananthavaram Village, Thullur Mandal ,Guntur- 522 236, Ph no. 08645281128 :- 22786400019095,22786400020309,22786400019327,22786400019491,22786400019517,22786400019483,22786400019509,22786400019475,22786400020622, 22786400017669,22786400017735,22786400021117.

Br. Chittoor : 20-543/2, Sri Balaji Complex, Opp. Raghava Theatre, Jailkhana Road , Mittoor, Chittoor- 517 001, Ph no.0 8572-229177 :- 16736400070034,16736400069705,16736400069747,16736400069754,16736400070422,16736400070430,16736400070448,16736400070554,16736400072089, 16736400072071,16736400072188,16736400072287,16736400072790,16736400072824,16736400073194,16736400074093,16736400069697,16736400070000, 16736400070018,16736400070026,16736400071503,16736400071511,16736400071529,16736400071834,16736400072337,16736400072642,16736400072774, 16736400072816,16736400070414,16736400072097,16736400072808.

Br. Guntur: D.No.6-14-36, 14Th Lane, 1st Cross, Arundel Pet, Guntur - 522 002, Ph no. 0863-2332277 :- 16716100043093,16716100045890,16716400016492,16716400023688,16716400023696,16716400026210,16716400026228,16716400029503,16716400035583, 16716400041276,16716400044023,16716400044445,16716400044742,16716400045467,16716400048115,16716400048370,16716400051838,16716400051887, 16716400051994,16716400056373,16716400056878,16716400057793,16716400057850,16716400059252,16716400059260,16716400060060,16716400061522, 16716400061571,16716400061589,16716400061597,16716400062041,16716400062744,16716400062793,16716400062801,16716400062819,16716400064690, 16716400064708,16716400064799,16716400064930,16716400064948,16716400066059,16716400066398,16716400066497.

Br. Kadapa: # 21/648-1, Prasad Towers, Salf Felf Street (Old Municipal Office Road), Near Ramesh Theater, Kadapa- 516 001 :- 23246400002848.

Br. Kurnool: Plot No.14, Sy No.714/A, Nagi Reddy Revenue Colony, Beside Vijaya Hospital, Rajseswari Nagar, Kurnool- 518 002, Ph no. 0851-274331 :- 22986400005496,22986400004853.

Br. Lingayapalem: D No. 10-52, NH-5, Beside Srinivasa Kirana Shop, Lingayapalem, Guntur- 522 005 Ph: 08636451414 :- 22496400027920,22496400028100.

Br. Narukullapadu: Door No.3-106, Gandhi Bomma Veedhi, Narukullapadu Village, Amaravati Mandal, Guntur- 522 016, Ph no. 08500228484 :- 22846400020459.

Br. Tirupati: D.No.6-7-587, A K Nilayam, Sripuram Colony, Iskcon Road, Tirupati- 517 507 Ph: 91-877-2231361 :- 16446400072952,16446400055874,16446400074461,16446400069974,16446400083306,16446400083439,16446400072887,16446400083876,16446400083850, 16446400083884,16446400083793,16446400083819,16446400083843,16446400083777,16446400083827.

Br. Gosala: D.No. 8-149, RS No.33/2, Raja Gari layout, Kobbari Thota, Gosala Village, Penamaluru Mandal, Krishna District- 521 151 Ph No. 0866 2822080 :- 22636400023326.

Br. Rajahmundry: D No 35-2-1, Kepee Arcade, Kanchumarti vari Street, Opp Big Mosque, Rajamundry, East Godavari- 533 101 Ph No. 91-883-2461457 :- 13416400028653,13416400028620,13416400028844,13416400028810,13416400024306,13416400029008,13416400029503, 13416400029735,13416400029800,13416400025477,13416400029875,13416400029917,13416400029925,13416400029933,13416400029966,13416400030071, 13416400030105,13416400030097,13416400030329.

Br. Krishnayapalem: Near Door No. 1-57, Oppo. Panchayath Office, Krishnayapalem, Mangalagiri Mandal, Guntur- 522 503, Ph No. 08645 259113 :- 22866400017776,22866100002813.

Bangalore 21-02-2023 Vice President & Zonal Head

సంపాదకీయం

పోరుబాట!

సంపన్న వర్గాలకు ప్రజల సంపదను కట్టబెడుతూ, శ్రామికులను కష్టపెడుతున్న విధానాలపై ప్రపంచవ్యాప్తంగా వెల్లువెత్తుతున్న శ్రమజీవుల ప్రతిఘటన దేశంలోని పలు ప్రాంతాల్లో ముందుకురావడం స్వాగతించదగినది. ప్రపంచవ్యాప్తంగా ఐటి కంపెనీలు లక్షలాదిమంది ఉద్యోగులను తొలగిస్తున్నాయి. వాటిలో ఆసియాలో, ప్రత్యేకించి భారత్‌లో తొలగించిన వారే అధికం. ఇన్నాళ్లూ...మెరుగైన వేతనాలతో ఉద్యోగాలు చేసిన వారంతా ఇప్పుడు తమ భవిష్యత్ పట్ల తీవ్ర ఆందోళనలో ఉన్నారు. బ్రిటన్, జర్మనీ, ఫ్రాన్స్, ఇజ్రాయిల్... ఇలా పలు దేశాల్లో రైల్వే ఉద్యోగుల నుంచి విమానయానరంగ వేతన జీవుల వరకూ, నర్సుల నుంచి డాక్టర్లు, ఐటి, పోస్టల్ ఉద్యోగుల వరకూ దేశవ్యాప్త సమ్మెల బాట పట్టారు. ఉద్యోగాల నుంచి తొలగించొద్దని, పెరుగుతున్న ద్రవ్యోల్బణానికి అనుగుణంగా వేతనాలు పెంచాలని ముక్తకంఠంతో నినదిస్తున్నారు. ఓవైపు సంక్షోభంలో కూరుకుపోతున్నా... మరింతగా సంపన్న వర్గాలకు దోచిపెడుతూ...ఉద్యోగుల వేతనాలు, సౌకర్యాల్లో కోతపెట్టడంపై ఆగ్రహావేశాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. పెన్షన్ సంబంధిత ఆందోళనలు ఉధృతం కావడం గమనార్హం.

మోడీ సర్కారుపై అలుపెరగని పోరాటం చేసి నల్ల చట్టాలు వెనక్కి తీసుకునేలా చేసిన రైతాంగ ఉద్యమ స్ఫూర్తితో ఉద్యోగ, కార్మిక వర్గాలు తమ ఉద్యమాలను ఉత్సాహంగా సాగిస్తున్నారు. దేశమంతటా గల కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, ఇతర శ్రామిక ప్రజానీకం ఏప్రిల్ 5న చలో పార్లమెంటు పేరిట మహోద్యమానికి సిద్ధమవుతున్నారు. పాత పెన్షన్ విధానం (ఒపిఎస్) స్థానంలో కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం (సిపిఎస్) తీసుకొచ్చిన ఎన్‌డిఎ ప్రభుత్వ విధానంపై ఉద్యోగులు దేశవ్యాప్తంగా గళమెత్తుతున్నారు. దీంతో...ఒపిఎస్‌ను తిరిగి ప్రవేశపెడతామని హామీ ఇచ్చి, అమలు చేసేందుకు ప్రతిపక్ష పార్టీలు ముందుకొస్తున్నాయి. ఇటీవల హిమాచల్ ప్రదేశ్ ఎన్నికల్లో పట్టణ ప్రాంతాల్లో కాంగ్రెస్ విజయానికి ఈ హామీ దోహదం చేసిందని విశ్లేషణలున్నాయి. అధికారంలోకి రాగానే, తొలి సంతకం దాని మీదే ఆ ప్రభుత్వం పెట్టింది. ఇప్పటికే రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, పంజాబ్... ఇలా చాలా రాష్ట్రాలు ఒపిఎస్ అమలుకు కసరత్తును ప్రారంభించాయి. ఇంత జరుగుతున్నా... సిపిఎస్ కింద జమయిన ఉద్యోగుల చందాల సొమ్ము విషయంలో కేంద్రం మొండి వైఖరి కొనసాగిస్తోంది. రాష్ట్రప్రభుత్వాలు చెల్లించిన సొమ్మును ఇప్పుడు తిరిగి ఇచ్చేది లేదని, ఉద్యోగ విరమణ తర్వాతే ఆ డబ్బు ఉద్యోగుల చేతికి వస్తుందని తాజాగా ప్రకటించింది.

వివిధ రాష్ట్రాల్లో ఉద్యోగుల ఆందోళనలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా పశ్చిమ బెంగాల్‌లో ప్రభుత్వ ఉద్యోగులంతా డిఎ పెంచాలంటూ 48 గంటల పెన్‌డౌన్‌ను కొనసాగిస్తున్నారు. తామేం బిచ్చగాళ్లం కాదంటూ 3 శాతం డిఎ పెంచుతామన్న మమతా ప్రభుత్వ నిర్ణయాన్ని తిరస్కరిస్తున్నారు. ఉత్తర ప్రదేశ్‌లో యోగి సర్కారు అవలంబిస్తున్న మొండి వైఖరిపై ఉద్యోగుల్లో ఆగ్రహ జ్వాల రగులుతోంది. వేలాదిమంది శిక్షామిత్రలు తమను రెగ్యులరైజ్ చేయాలని, వేతనాలు పెంచాలని, ఉద్యోగ విరమణ వయసును పెంచాలని లక్నోలో భారీ సభ నిర్వహించారు. ద్రవ్యోల్బణాన్ని పట్టించుకోకుండా, ఉపాధ్యాయులు చేసే పనే చేస్తున్న తమకు రూ.10 వేలు వేతనమే ఇవ్వడమేమిటని వారు నిలదీస్తున్నారు. మరో బిజెపి పాలిత రాష్ట్రం కర్ణాటకలో అంగన్‌వాడీ ఉద్యోగులు అలుపెరగని పోరాటం చేసి గ్రాట్యూటీ హామీ పొందారు. ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర సహా పలు రాష్ట్రాల్లో విద్యుత్‌రంగ ఉద్యోగులు ఉద్యమించి ప్రయివేటీకరణను నిలువరించగలిగారు. చీలిక తీసుకొచ్చి ఈ ఉద్యమాలను దారిమళ్లించేందుకు మతోన్మాద విద్వేష రాజకీయాలను మరింత ఉధృతంగా కాషాయ మూకలు తీసుకొస్తున్నాయి. గోగూండాలు రాజస్థాన్‌కు చెందిన ఇద్దరు మైనారిటీ యువకులను కిడ్నాప్ చేసి, హర్యానాలో సజీవ దహనం చేసిన ఘటన ఇందుకు తాజా ఉదాహరణ. ఇటువంటి చీలికలను తిప్పికొట్టి రైతాంగ ఉద్యమ స్ఫూర్తితో... ఐక్యంగా ఉద్యోగులు, కార్మికులు, శ్రమజీవులందరూ దేశవ్యాప్తంగా మరిన్ని పోరాటాలు సాగించాలి. సంపన్న వర్గాలకు దోచిపెడుతూ.. తమ హక్కులను హరిస్తున్న కార్పొరేట్ - మతతత్వ కూటమి భరతం పట్టాలి.

మహనీయుని మాట

ఈ దేశం, సమాజం మగవాళ్ల గుత్త సొత్తుగా భావిస్తున్నారు. అది తప్పు. మగవాళ్లు ఇప్పటి దాకా స్త్రీలకు చెందాల్సినదంతా హరించి వేస్తూనే వచ్చారు.

- ముజఫర్ అహ్మద్,
తొలి తరం కమ్యూనిస్టు

రెండో ఏడాదిలోకి ఉక్రెయిన్ సంక్షోభం!

అంతర్జాతీయం

ఎం కోటేశ్వరరావు

అమెరికాతో ఉన్న నూతన వ్యూహాత్మక ఆయుధ పరిమితి ఒప్పందం (స్టార్ట్) నుంచి తాత్కాలికంగా తప్పుకుంటున్నట్లు రష్యా అధ్యక్షుడు వ్లదిమిర్ పుతిన్ మంగళవారం నాడు రష్యన్ పార్లమెంటు సమావేశంలో ప్రకటించాడు. 1991లో కుదిరిన స్టార్ట్ ఒకటవ ఒప్పందం ప్రకారం రెండు దేశాల దగ్గరా ఆరు వేల చొప్పున అణ్వాయుధాలు, పదహారు వందల ఖండాంతర క్షిపణులు, బాంబర్లకు మించి ఉండరాదు. దీని గడువు 2009లో ముగిసింది. తరువాత 2010లో కుదిరిన రెండవ ఒప్పందం ప్రకారం 2026 నాటికి రెండు దేశాలూ వాటిని ఇంకా తగ్గించాల్సి ఉంది. పుతిన్ ప్రకటన మీద అమెరికా స్పందన వెల్లడి కావాల్సి ఉంది. ఉక్రెయిన్ వివాదాన్ని పశ్చిమ దేశాలే ప్రారంభించాయని దాన్ని ముగించేందుకు రష్యా తన బలాన్ని వినియోగిస్తున్నదని పుతిన్ పార్లమెంటు సమావేశంలో చెప్పాడు. ఇప్పటికీ సంప్రదింపులకు ద్వారాలు తెరిచే ఉంచామని పరస్పర సమానత్వం, భద్రత ప్రాతిపదికన అవి ఉండాలని అన్నాడు. నాటో విస్తరణ గురించి నిజాయితీలేని సమాధానాలు చెబుతున్నారని అన్నాడు. స్థానిక వివాదాన్ని ప్రపంచ స్థాయికి తీసుకుపోయేందుకు అమెరికా చూస్తున్నదని, ఉక్రెయిన్ పౌరులు తమ పశ్చిమ దేశాల యజమానుల చేతిలో బందీలుగా మారారని పుతిన్ అన్నాడు.

రెండవ ప్రపంచ యుద్ధం తరువాత సామ్రాజ్యవాదులు జరిపిన అనేక యుద్ధాలు దశాబ్దాల తరబడి సాగినప్పటికీ 2022 ఫిబ్రవరి 24న ప్రారంభమైన ఉక్రెయిన్ యుద్ధం ప్రపంచాన్ని కుదిపివేసింది. ఇప్పటికీ దాని ప్రతికూల పర్యవసానాలు ప్రభావం చూపుతూనే ఉన్నాయి. రష్యా ప్రారంభించిన మిలిటరీ చర్య శుక్రవారం నాడు రెండవ ఏడాదిలో ప్రవేశించనుంది. దాన్ని మరింతగా రెచ్చగొట్టేందుకు అవసరమైన అస్త్రశస్త్రాలను అందిస్తామని ఉక్రెయిన్ రాజధానికి సోమవారం నాడు ఆకస్మికంగా వచ్చిన అమెరికా అధినేత జో బైడెన్ వాగ్దానం చేసి వెళ్లాడు. ముందుగా ప్రకటిస్తే ఎటు నుంచి ఏ ముప్పు ఉంటుందో నని భయపడిన కారణంగానే కొద్ది గంటల ముందే సమాచారాన్ని వెల్లడించి కేవలం ఐదు గంటలు మాత్రమే కీవ్‌లో గడిపి పక్కనే ఉన్న పోలండ్ వెళ్లాడు. గతవారంలో మ్యూనిచ్ నగరంలో జరిగిన భద్రతా సమావేశం తరువాత ఈ పరిణామం చోటు చేసుకుంది.

పదిహేను సంవత్సరాల తరువాత అమెరికా అధ్యక్షుడు ఉక్రెయిన్ రావటం ఇదే ప్రథమం. గతంలో బిల్ క్లింటన్ 1994, 1995, 2000 సంవత్సరాలలో, తరువాత 2008లో జార్జి డబ్ల్యు బుష్ కీవ్ సందర్శనకు వచ్చారు. జూనియర్ బుష్ పెట్టిన చిచ్చు చివరకు 2014లో ఉక్రెయిన్ ఏలుబడిలో ఉన్న తన ప్రాంతమైన క్రిమియాను విలీనం చేసుకొనేందుకు రష్యాను పురికొల్పింది. రష్యా ముంగిటకు నాటో విస్తరణ అన్న సామ్రాజ్యవాదుల కుట్రను తిప్పికొట్టేందుకు రష్యా ఈ చర్య తీసుకుంది.

ఏడాది కాలంలో ఉక్రెయిన్ వివాదం ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు కలిగిస్తున్న నష్టం ఎంత అన్నది ఎవరూ చెప్పలేని స్థితి. ఈ ఏడాది చివరి నాటికి నష్టం 2.8 లక్షల కోట్ల డాలర్లని ఓయిసిడి దేశాల సంస్థ అంచనా. ప్రపంచ ఆర్థిక వేదిక ప్రపంచంలోని 87.4 శాతం జనాభా ఉన్న 116 దేశాలలో ఇంధన ధరల పెరుగుదల గురించి సర్వే జరిపింది. ప్రత్యక్ష, పరోక్ష కారణాలతో ఒక్కో కుటుంబంపై 63 నుంచి 113 శాతం వరకు అదనంగా భారం పడింది. అనేక దేశాల్లో చలి కాచుకొనేందుకు అవసరమైన ఇంధనాన్ని కొనుగోలు చేయలేని కారణంగా ఇంధన దారిద్ర్యంలో మునిగిన వారు, ఇతర జీవన వ్యయం పెరుగుదల వలన ప్రపంచబ్యాంకు దారిద్ర్య రేఖకు దిగువకు వెళ్లిన వారు 7.8 నుంచి 14.1 కోట్ల మంది వరకు ఉంటారు. అమెరికా అంచనా ప్రకారం నలభైవేల మంది ఉక్రెయిన్ పౌరులు, రెండు దేశాలకు చెందిన సైనికులు లక్ష మంది చొప్పున మరణించి ఉంటారు. మరి కొందరు చెప్పినదాని ప్రకారం రెండు లక్షల మంది పుతిన్ సైనికులు మరణించడమో, గాయపడడమో జరిగి వుంటుంది. వీటిని ఎవరూ నిర్ధారించలేదు.

జెలెన్‌స్కీ కోరుతున్న విమానాలు తప్ప ట్యాంకులతో సహా ఉక్రెయిన్ పౌరులను రక్షించేందుకు అన్ని రకాల ఆయుధాలను మరింతగా సరఫరా చేస్తామని, రష్యా మీద మరిన్ని ఆంక్షలను అమలు చేస్తామని జో బైడెన్ చెప్పాడు. ఒకవైపు ఇలాంటి ప్రకటనలు చేస్తున్న పశ్చిమ దేశాల నాటో కూటమి మరోవైపు శాంతికోసం పుతిన్ వైపు నుంచి ఎలాంటి సూచనలు లేవంటూ ప్రచారదాడి చేస్తున్నది. ఇప్పటి వరకు పది దఫాలుగా రష్యా మీద ఆంక్షలను తీవ్రతరం చేశారు. మరో దఫాను ప్రతిపాదించారు. నాటో కూటమి ప్రకటనలను చూస్తుంటే మరో యుద్ధ రంగాన్ని తెరిచేందుకు సిద్ధం అవుతున్నట్లు చెబుతున్నారు. మ్యూనిచ్ భద్రతా సమావేశం (ఎంఎస్‌సి) సందర్భంగా శనివారం నాడు నాటో ప్రధాన కార్యదర్శి జేన్స్ స్టాల్టెన్‌బర్గ్ మాట్లాడుతూ ఈ రోజు ఐరోపాలో జరుగుతున్నది రేపు ఆసియాలో జరగవచ్చు అన్నాడు. ఇప్పుడు ఉక్రెయిన్, తదుపరి తైవాన్ అన్న ప్రచారం ఎప్పటి నుంచో సాగిస్తున్నారు. రష్యాకు మరింతగా చైనా ఆయుధాలు అందచేయనున్నది అనే ప్రచారం కూడా జరుగుతున్నది. అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ అదే సమావేశంలో దాన్ని పునశ్చరణ గావించారు. భారత్-చైనా రెండూ ఉక్రెయిన్ వివాదంలో తటస్థంగా ఉన్నాయి. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేసినట్టే చైనా కూడా కొంటోంది. ఈ విషయంలో భారత్ పట్ల ఒక విధంగా చైనా పట్ల మరో విధంగా వ్యవహరించడం అమెరికా ద్వంద్వ ప్రమాణాలను తెలియచేస్తోంది. పైగా మన దేశం రష్యా చమురును శుద్ధి చేసి డీజిల్ ఇతర ఉత్పత్తులను అమెరికా, ఐరోపాతో సహా అనేక దేశాలకు ఎగుమతి చేస్తున్నది.

నాటో కూటమి లోని జర్మనీ, ఫ్రాన్సు వంటి దేశాలు రష్యాను శత్రువుగా పరిగణిస్తున్న మాదిరి చైనా పట్ల లేవు. కానీ మొత్తం నాటోను, ఐరోపాను తమ గుప్పెట్లో ఉంచుకోవాలంటే రెండు దేశాల నుంచీ ముప్పు ఉందని, ఐరోపాను తాము తప్ప మరొకరు కాపాడలేరని నమ్మించేందుకు అమెరికా ప్రయత్నిస్తోంది. అందుకే రెండు దేశాలూ ఒకటే అని నూరిపోస్తున్నది. తైవాన్ సమస్యలో కూడా అందరం కలసి కట్టుగా ఉండాలని చెబుతున్నది. రష్యా గనుక ఉక్రెయిన్‌లో గెలిస్తే మొత్తం ఐరోపాకే ముప్పు అని చెబుతున్నది. తాము తమ దేశ స్వేచ్ఛ కోసమే గాక మొత్తం ఐరోపా కోసం పోరు సల్పుతున్నట్లు నిరంతరం జెలెన్‌స్కీతో చెప్పించటం కూడా దానిలో భాగమే. రష్యాను బూచిగా చూపి ఐరోపా రక్షణ బడ్జెట్లను పెంచుకోవాలని ఆ సొమ్ముతో తమ ఆయుధాలను కొనుగోలు చేయాలని ఒత్తిడి తెస్తున్నది. మరోవైపు జర్మనీ వంటి కొన్ని దేశాలు అమెరికా పట్ల అనుమానంతో చూస్తున్నాయి. రష్యా నుంచి ఐరోపా దేశాలకు ఇంధనాన్ని సరఫరా చేసే నార్డ్ స్ట్రీమ్ పైప్‌లైన్ పేలుళ్ల వెనుక అమెరికా హస్తం ఉందని తెలిసిన తరువాత అవి ఉలిక్కిపడ్డాయి.

ఏడాది కాలంలో ఉక్రెయిన్ వివాదం ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు కలిగిస్తున్న నష్టం ఎంత అన్నది ఎవరూ చెప్పలేని స్థితి. ఈ ఏడాది చివరి నాటికి నష్టం 2.8 లక్షల కోట్ల డాలర్లని ఓయిసిడి దేశాల సంస్థ అంచనా. ప్రపంచ ఆర్థిక వేదిక ప్రపంచంలోని 87.4 శాతం జనాభా ఉన్న 116 దేశాలలో ఇంధన ధరల పెరుగుదల గురించి సర్వే జరిపింది. ప్రత్యక్ష, పరోక్ష కారణాలతో ఒక్కో కుటుంబంపై 63 నుంచి 113 శాతం వరకు అదనంగా భారం పడింది. అనేక దేశాల్లో చలి కాచుకొనేందుకు అవసరమైన ఇంధనాన్ని కొనుగోలు చేయలేని కారణంగా ఇంధన దారిద్ర్యంలో మునిగిన వారు, ఇతర జీవన వ్యయం పెరుగుదల వలన ప్రపంచబ్యాంకు దారిద్ర్య రేఖకు దిగువకు వెళ్లిన వారు 7.8 నుంచి 14.1 కోట్ల మంది వరకు ఉంటారు. అమెరికా అంచనా ప్రకారం నలభైవేల మంది ఉక్రెయిన్ పౌరులు, రెండు దేశాలకు చెందిన సైనికులు లక్ష మంది చొప్పున మరణించి ఉంటారు. మరి కొందరు చెప్పినదాని ప్రకారం రెండు లక్షల మంది పుతిన్ సైనికులు మరణించడమో, గాయపడడమో జరిగి వుంటుంది. వీటిని ఎవరూ నిర్ధారించలేదు. అరవై ఎనిమిది లక్షల మంది ఉక్రెయిన్ పౌరులు దేశం విడిచి వెళ్లగా మరో 66 లక్షల మంది స్వదేశంలో నెలవులు తప్పారు. జర్మనీకి చెందిన కెల్ సంస్థ చేసిన విశ్లేషణ ప్రకారం గతేడాది జనవరి-అక్టోబరు కాలంలో పశ్చిమ దేశాలు అందించిన మిలిటరీ మద్దతు విలువ నాలుగువేల కోట్ల డాలర్లు కాగా మానవతా పూర్వక సాయం 1500 కోట్ల డాలర్లు మాత్రమే. ప్రపంచ దేశాల సరఫరా గొలుసులన్నీ ఈ సంక్షోభంతో దెబ్బతిన్నాయి. వాటిని పునరుద్ధరించటం లేదా కొత్త వాటిని ఏర్పాటు చేసుకొనేందుకు ఎంతో సమయం పడుతుంది.

కొద్ది వారాల్లోనే ఉక్రెయిన్‌ను దారికి తెచ్చుకుంటామన్న పుతిన్ అంచనాలు ఎలా తప్పాయో రష్యాను తరిమికొట్టామని చెప్పిన జెలెన్‌స్కీ మాటలు, పశ్చిమ దేశాల ప్రచారం కూడా వాస్తవం కాదని ఏడాదిలో జరిగిన పరిణామాలు స్పష్టం చేశాయి. నిజానికి ఒక్క ఉక్రెయిన్ మిలిటరీ మాత్రమే రంగంలో ఉంటే వారాలు కాకున్నా నెలల్లో పరిష్కారం దొరికి ఉండేది. కానీ పశ్చిమ దేశాలు తమ సైనికులను పంపలేదు తప్ప తమ దగ్గర ఉన్న అధునాతన అస్త్రాలన్నింటినీ రంగంలోకి దించటంతో అంచనాలు తప్పాయి. ఇరవైశాతం ఉక్రెయిన్ ప్రాంతం స్వాతంత్ర్యం ప్రకటించుకొని గానీ, రష్యా అదుపులో ఉందని గానీ చెబుతున్నారు. అనేక ఎదురు దెబ్బలు తగిలిన తరువాత పుతిన్ సేనలు ఎత్తుగడలు మార్చుకున్నాయి. పశ్చిమ దేశాల దన్ను ఉన్న జెలెన్‌స్కీ సేనలు, కిరాయి దళాలను అదుపులోకి తెచ్చుకొనేందుకు సరికొత్త దాడులకు సిద్ధం అవుతున్నట్లు వార్తలు. ఐరోపాలో చలికాలం ముగిసిన తరువాత అవి ప్రారంభం కావచ్చు.

సంక్షోభం రెండో ఏడాదిలో ప్రవేశించిన తరువాత పరిణామాలు తీవ్రంగా ఉంటాయని అందరూ చెబుతున్నారు. అవి రాజకీయంగా ఎలాంటి పర్యవసానాలకు దారి తీసేదీ చెప్పలేము. గత కొన్ని సంవత్సరాలుగా అమెరికాతో నిమిత్తం లేకుండా తమ భద్రతను తామే చూసుకోగలమనే ధీమా జర్మనీ, ఫ్రాన్స్ వంటి దేశాల్లో ఇప్పుడు కనిపించటం లేదు. వాటిని ఇరకాటంలో పెట్టి తమ అవసరాన్ని మిగతా దేశాలతో గుర్తించే ఎత్తుగడలో భాగంగానే ఉక్రెయిన్‌ను ముందుకు తోసి అమెరికా ఈ నాటకమాడుతున్నది. రష్యాను అదుపు చేయటంతో పాటు దాన్ని బూచిగా చూపి మొత్తం ఐరోపాను తన అదుపులో ఉంచుకొనేందుకు అమెరికా చూస్తున్నది.

రష్యాకు ఆయుధాలు, మందుగుండు ఇచ్చేందుకు చైనా సిద్ధం అవుతున్నదని అమెరికా విదేశాంగశాఖ మంత్రి బ్లింకెన్ సిబిఎస్ టీవీలో ఆరోపించాడు. ఇప్పటికే మారణాయుధాలు కాని వాటిని ఇస్తున్నదని త్వరలో వాటిని కూడా అందచేయనుందని చెప్పాడు. పశ్చిమ దేశాల ఆంక్షలను నీరు గార్చేందుకు చైనా పుతిన్‌కు తోడ్పడుతోందని, చమురు, గ్యాస్, బొగ్గు దిగుమతి చేసుకుంటున్నదని ఆరోపించాడు. అనవసరంగా తమ వైపు వేలు చూపితే, బెదిరింపులకు దిగితే అంగీకరించేది లేదని చైనా తేల్చి చెప్పింది. మ్యూనిచ్ సమావేశంలో చైనా ప్రతినిధి మాట్లాడుతూ కొన్ని శక్తులు సంప్రదింపులు జయప్రదం కావాలని గానీ, పోరు త్వరగా ముగియాలని గానీ కోరుకోవటం లేదన్నాడు. పశ్చిమ దేశాలు ఉక్రెయిన్‌కు ఆయుధాలు అందించటం పాత సంగతి. పోరును సాగదీసేందుకు, కొత్త ప్రాంతాలలో ఏదో ఒక సాకుతో చిచ్చుపెట్టేందుకు యత్నించడం దాని తాజా ఎత్తుగడలా కనిపిస్తోంది. ఈ స్థితిలో ప్రపంచ శాంతి కోసం సామ్రాజ్యవాదుల పన్నాగాలను ఎండగట్టి, జనాన్ని కూడగట్టేందుకు శాంతి పరిరక్షణా ఉద్యమం మరింతగా కృషి చేయాల్సిన అవసరముంది.

★

ఉపాధ్యాయులు లేకుండా నాణ్యమైన విద్య ఎలా?

విశ్లేషణ

ఎస్.పి.మనోహర్ కుమార్

విద్యారంగంలో ఆంధ్రప్రదేశ్ జాతీయ స్థాయి కంటే మెరుగ్గా ఉన్నట్లు ఇటీవల విడుదలైన 'అసర్ నివేదిక-2022' తెలియజేసింది. పూర్వ ప్రాథమిక స్కూళ్లలో జాతీయ సగటుకు మించి ఎ.పి లో చిన్నారుల చేరిక వుండటం, బాలికల డ్రాపౌట్లు అతి తక్కువగా ఉండటం, ఆంగ్లం సామర్థ్యంలో జాతీయ సగటుకు మించి ఫలితాలుండడం మనం గమనించవచ్చు. జాతీయ సగటును మించి వున్నాం కదా అని సంతోషించేలోగా...ప్రైవేటు ట్యూషన్లకు డిమాండ్ పెరగడం కూడా నివేదికలో కన్పిస్తుంది. పైగా అభ్యసనా సామర్థ్యం తీవ్రంగా ప్రభావితమైందని ఈ నివేదిక తెలియజేసింది. కరోనా కారణంగా దాదాపు రెండేళ్లపాటు పాఠశాలలు మూతపడడంతో అభ్యసనంలో గతంలో సాధించిన మెరుగుదల కూడా దెబ్బతిన్నట్టు నివేదిక పేర్కొంది. బాల బాలికల అభ్యసనా సామర్థ్యం చదవడంలోనూ, గణితం (కూడిక, తీసివేత, గుణించడం, భాగించడం)లోనూ 2012 స్థాయికి దిగజారింది. కచ్చితంగా ఒక దశాబ్ద కాలంపాటు వెనక్కు పోయామంటే కరోనా మహమ్మారి దెబ్బ తీవ్రత ఎంతలా వుందో విశదమవుతోంది. ప్రభుత్వాలు, రాజకీయ నాయకులు ఎన్ని అతిశయోక్తులు చెప్పినా, ఈ ప్రమాణాలు, ప్రాతిపదికలు, గణాంకాలు శాస్త్రీయంగా, హేతుబద్ధంగా ఆ సమాజ స్థితిని నిర్ధారిస్తాయి. సమాజంలో విద్యారంగం ఎలా ఉందనేది అటువంటి ప్రమాణాలలో ఒకటి. ఆంధ్రప్రదేశ్ లోనూ అభ్యసన సామర్థ్యాలు 2012 సంవత్సరం స్థాయికి పడిపోవడాన్ని నివేదిక స్పష్టం చేసింది.

ప్రభుత్వం మాత్రం వినూత్న పథకాలతో విద్యావిప్లవం వచ్చిందని గొప్పగా ప్రకటించడం మనం చూస్తున్నాం. విద్యా కార్యక్రమాల అమలుకు ప్రభుత్వం ఖర్చు చేసిన బడ్జెట్ వివరాలను, విద్యార్థులకు అందజేసిన సంక్షేమ పథకాలను, వాటి వల్ల బడిలో చేరిన పిల్లల గూర్చి, మన బడి, నాడు-నేడు పథకంతో పాఠశాలల కార్పొరేట్ రూపాన్ని...గణాంకాలతో సహా ఆర్భాటంగా చెప్తారు. కానీ ఉపాధ్యాయుల నియామకాల గురించి మాత్రం స్పందించరు. ప్రతి సంవత్సరం డియస్సీ నిర్వహిస్తామన్న ఎన్నికల వాగ్దానాన్ని అమలు చేయరు. ఈ ప్రభుత్వం ఏర్పడి మూడున్నర సంవత్సరాలు గడిచిపోయినా, ఇప్పటికీ మెగా డియస్సీ నోటిఫికేషన్ ఇస్తారని ఎదురుచూస్తున్న నిరుద్యోగ ఉపాధ్యాయుల భవిష్యత్తు గురించి పట్టించుకున్న పాపాన పోలేదు. భారత పార్లమెంట్‌లో ప్రకటించిన అధికారిక లెక్కల ప్రకారం మన రాష్ట్రంలో 50,277 టీచర్ పోస్టులు ఖాళీగా వున్నాయి. పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉన్నప్పటికీ కొత్తగా ఒక్క పోస్టు భర్తీ చేయలేదు. పైగా ఉన్న ఉపాధ్యాయులనే సర్దుబాటు చేసి, జీవో 117, 124 లను అనుసరించి పాఠశాలలను విలీనం చేసి పాఠశాలల సంఖ్యను కుదించడం వేగంగా జరుగుతున్నది. ఆంధ్రప్రదేశ్‌లో డియస్సీ నియామకాలు జరిగి సుమారు 5 సంవత్సరాలు అయ్యింది. 2018లో అప్పటి ప్రభుత్వం 7000 పోస్టులతో నిర్వహించింది. ఈ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విలీనం పేరుతో పాఠశాలల కుదింపు, ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తిని పెంచడం ద్వారా ఉపాధ్యాయ పోస్టులను తగ్గించింది. గత ప్రభుత్వాల కాలంలో 1996, 1998, 1999, 2000, 2001, 2002, 2003, 2018 సంవత్సరాలలో వరుసగా డియస్సీలు నిర్వహించి లక్షా నలభై అయిదు ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశారు. అంటే ఇప్పుడు సర్వీసులో ఉన్న 70 శాతం మంది ఉపాధ్యాయులు గత ప్రభుత్వ హయాంలో నియమింపబడినవారే. ఈ ప్రభుత్వ హయాంలో ఈ నాటికీ ఒక్క ఉపాధ్యాయ పోస్టు భర్తీ కాలేదంటే వీరి చిత్తశుద్ధిని శంకించాల్సిందే.

విద్యార్థులకు గత మూడు సంవత్సరాలుగా అమ్మ ఒడి పథకం అమలు చేయడం, జగనన్న విద్యా కానుక పేరుతో ప్రతి విద్యార్థికి మూడు జతల యూనిఫాం, స్కూలు బ్యాగ్, పాఠ్యపుస్తకాలతో పాటు నోట్ పుస్తకాలు, బూట్లు, సాక్సులు, బెల్టు, ఇంగ్లీషు డిక్షనరీ, ఈ సంవత్సరం ఎనిమిదవ తరగతి పిల్లలకు ట్యాబ్‌లు ఇవ్వడం, జగనన్న గోరుముద్ద నిజంగా విద్యార్థుల పాలిట వరం లాంటివే. పాఠశాల రూపురేఖల్ని మార్చడం, అవసరమైన అన్ని మౌలిక వసతుల కల్పన నిజంగా మెచ్చుకోదగినవే. కానీ విద్య కోసం బడ్జెట్ కేటాయింపులు చూస్తే మాత్రం ఎక్కడో వుంటాం. ఢిల్లీ ప్రభుత్వం 2022-2023 సంత్సరానికి తమ బడ్జెట్‌లో 23.50 శాతం కేటాయించి ప్రథమ స్థానంలో ఉంటే, ఆంధ్రప్రదేశ్ బడ్జెట్‌లో 12.70 శాతం కేటాయించి 21వ స్థానంలో ఉంది. బడ్జెట్ కేటాయింపుల పరంగా చూస్తే మన ప్రభుత్వం విద్యారంగానికి ఎంత తక్కువ కేటాయించిందో మనం గమనించవచ్చు. రూ. వేల కోట్లు వెచ్చించి ప్రభుత్వ పాఠశాలలకు తగిన సౌకర్యాలు కల్పించి నూతన హంగులు సమకూర్చినప్పటికీ విద్యార్థులకు పాఠాలు బోధించడానికి ఉపాధ్యాయులను నియమించకపోతే విద్యా నాణ్యత పెరిగేనా? విద్యా విప్లవం వచ్చేనా?

కేంద్రం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానం-2022ను దేశంలోనే అత్యుత్సాహంతో మొట్టమొదట అమలు చేస్తున్నది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం. తరగతుల విలీనంతో గ్రామగ్రామాన ప్రాథమిక పాఠశాలలు అల్లకల్లోలమయ్యాయి. ఒక కిలోమీటర్ పరిధిలో ఉన్న పాఠశాలలను విలీనం చేసిన ప్రభుత్వం, మళ్ళీ పది మందికన్నా తక్కువ విద్యార్థులున్న పాఠశాలల విలీనానికి పూనుకున్నది. ఉపాధ్యాయులకు అనవసరమైన పనులు అప్పగించడం ద్వారా వారిని మరింత ఒత్తిడికి గురిచేస్తున్నది. పిఆర్‌సి ఆందోళన తర్వాత ఉపాధ్యాయులపై కక్షపూరితంగా ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులు భావిస్తున్నారు. ప్రతి రోజూ ఉదయం ఫేస్ రికగ్నిషన్ యాప్ ద్వారా సొంత ఫోన్ల ద్వారా అటెండెన్స్ వేయడం, బాత్‌రూముల ఫోటోలు అప్‌లోడ్ చేయడం, మధ్యాహ్న భోజనం పదార్థాలు అలాగే భోజనం చేస్తున్న విద్యార్థుల ఫోటోలు అప్‌లోడ్ చేయడం, మార్కులు ఆన్‌లైన్ చేయడం వంటివి బోధనా సమయాన్ని హరించేవే. దీనికి తోడు ఆకస్మిక తనిఖీలతో ఉపాధ్యాయులను ఆందోళనకు గురిచేయడం సరికాదు. ఇప్పటికైనా ప్రభుత్వం పాఠశాలల విలీనం, ఉపాధ్యాయ పోస్టుల కుదింపుల విషయంలో పునరాలోచించడం అవసరం. ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ముందడుగు వేయాలి. ఎన్నికలకు ముందు మాత్రమే నోటిఫికేషన్ విడుదల చేయడం కాకుండా...వెంటనే డియస్సీ నిర్వహణకు ప్రభుత్వం నోటిఫికేషన్ ప్రకటించాలి. విద్యార్థులకు తగినంతమంది ఉపాధ్యాయులు లేకుండా విద్యారంగంలో సంస్కరణలు సాధ్యం కావని, సఫలీకృతం కావని ప్రభుత్వం గుర్తించాలి.

**/వ్యాసకర్త : ఎ.పి యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి,
సెల్ : 9490762412/**

చేగోడీలు-జంతికలు-అదానీ

సెటైర్

నేను ఆలీ సాయిబు చాయ్ దుకాణానికి వెళ్ళేసరికే అక్కడ కచేరీ మొదలైపోయింది. మా సుబ్బన్న మావ అప్పటికే కథ మొదలుపెట్టేశాడు.

"ఆ షావుకారు ఇద్దరు కుర్రాళ్ళని పిలిచి ఒకడి చేతిలో చేగోడీల డబ్బా, రెండోవాడి చేతిలో జంతికల డబ్బా పెట్టేడు. ఒక్కో చేగోడీని పావలాకి అమ్మాలని చెప్పేడు. అలాగే ఒక్కో జంతికను కూడా పావలాకే అమ్మాలని చెప్పేడు. సాయంకాలానికల్లా వాటన్నింటినీ అమ్ముకుని రావాలని చెప్పేడు. ఇద్దరికీ చెరో పావలా చేతుల్లో పెట్టి 'ఇది మీ కూలీ' అని చెప్పేడు.

సాయంత్రం అయ్యింది. ఆ ఇద్దరు కుర్రాళ్ళూ ఖాళీ డబ్బాలు ఊపుకుంటూ వచ్చేశారు. 'భేష్! అన్నీ అమ్మేశారన్నమాట. మరి అమ్మితే వచ్చిన డబ్బులేవి?' అనడిగేడు.

వాళ్ళిద్దరూ షావుకారు చేతిలో చెరో పావలా పెట్టేరు.

తెల్లబోయిన షావుకారు ఇదేమిటని నిలదీసేడు.

వాళ్ళు చెప్పినదేమంటే, చేగోడీలవాడు జంతికలవాడికి ఓ పావలా ఇచ్చి ఒక జంతిక తిన్నాడు. జంతికలవాడు కూడా అదే విధంగా పావలా ఇచ్చి చేగోడీ తిన్నాడు. అలా ఆ రెండు పావలాలే ఇద్దరి చేతులూ మారుతూ వచ్చేయి. చివరికి రెండు డబ్బాలూ ఖాళీ అయిపోయేయి. వాళ్ళ లెక్క ప్రకారం సరుకు అమ్ముడుపోయింది. అమ్మితే వచ్చిన సొమ్ము జమ చేసేశారు.

ఇదీ కథ. అని ముగించేడు సుబ్బన్న మావ. నాకైతే ఏమీ అర్థం కాలేదన్నాను, అసలీ కథ ఎందుకు చెప్పావో బోధపడడం లేదన్నాను.

అప్పుడు సుబ్బన్నమావ ఇలా వివరించేడు:

"ఆ కుర్రాళ్ళిద్దరూ అదానీ గ్రూపుకి సంబంధించిన డొల్ల కంపెనీలు. ఆ చేగోడీలు, జంతికలు అదానీ గ్రూపుకి బ్యాంకులు, ఎల్ఐసీ, ఇంకా ఇతర మదుపుదారులూ ఇచ్చిన రుణాలు. ప్రజాధనం ఆ చేగోడీలూ, జంతికల మాదిరిగానే స్వాహా అయిపోయింది. ఆ కుర్రాళ్ళిద్దరూ తిరిగి జమ చేసిన ఆ రెండు పావలాలే మిగిలేయి.

ఆ కుర్రాళ్ళిద్దరూ నిబంధనలను అనుసరించి నడుచుకున్నారా లేదా అన్నది ప్రశ్న. ఆ సంగతి ఎప్పటికి తేలుతుందన్నది ఇంకా పెద్ద ప్రశ్న. మాయం అయిపోయిన ప్రజా ధనం తిరిగి వెనక్కి రాదన్నది స్పష్టం. అది ఎప్పుడో అరిగిపోయింది. అదన్నమాట అదానీ వ్యవహారం."

"మరి కథలోని షావుకారు ఎవడు?" ఉండబట్టలేక అడిగేను.

"ఇంకెవరు? మన మోడీగారే." అన్నాడు సుబ్బన్న మావ.

"మరి ఇప్పుడా షావుకారు ఏం చేస్తాడు?" అనడిగేడు ఆలీ సాయిబు.

"ఇంకేం చేస్తాడయ్యా? మళ్ళా మరో రెండు డబ్బాలతో మరో రెండు తినుబండారాలు ప్రజాధనంతో తయారుచేసి అదానీ డొల్ల కంపెనీలకు సమర్పించుకుంటాడు."

మరి మనం ఏం చేయాలి? అని అడిగేరు ముక్త కంఠంతో శ్రోతలంతా.

"ఇంకేం చేస్తారయ్యా? దుకాణంలోని సరుకుని దోచిపెట్టే షావుకారుని తప్పించి సజావుగా వ్యాపారం చేసేవాడిని అక్కడ కూచోబెట్టాలి. అంతే. ఇది కూడా నన్నడగాలా?" అని సుబ్బన్న మావ లేచేడు.

- సుబ్రమణ్యం

అమ్మకానికి 'తుమ్మపాల'?

- రెండో దశలో ఏటికొప్పాక, తాండవ సుగర్ ఫ్యాక్టరీల అమ్మకం?
- నోరు విప్పని మంత్రి అమర్‌నాథ్

ఎమ్మెల్సీ ఎన్నికలయ్యాక అమ్మకపు ప్రక్రియ!

ప్రజాశక్తి- అనకాపల్లి ప్రతినిధి

తుమ్మపాల (అనకాపల్లి వివి రమణ కో - ఆపరేటివ్) సుగర్ ఫ్యాక్టరీ అమ్మకానికి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. సుగర్ ఫ్యాక్టరీ ఆధునికీకరణ అంశం రైతుల్లో తొలగిపోవడంతో, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ పల్లవి అందుకొని ప్రచారంలో పెట్టింది. ఎన్నికల ప్రచారంలో సహకార సుగర్ ఫ్యాక్టరీలను ఆధునికీకరిస్తామని నమ్మించిన జగన్మోహన్‌రెడ్డి... అధికారం చేతికొచ్చాక ఏటికొప్పాక, తాండవ సుగర్ ఫ్యాక్టరీల క్రషింగ్‌ను అర్థాంతరంగా నిలిపివేసి, రైతులకు దారీతెన్నూలేకుండా చేశారు. తుమ్మపాల, ఏటికొప్పాక, తాండవ ఫ్యాక్టరీలను ఒకేసారి అమ్మకానికి పెడితే జనంలో తిరగలేమనుకొని వాటిని ఒక్కొక్కటిగా అమ్మాలని చూస్తున్నారు. అందులో భాగంగానే రూ.450 కోట్లకు పైబడి స్థిరాస్తులు కలిగిన ఫ్యాక్టరీ ఆస్తులను అంచనా వేసేందుకు ప్రత్యేకంగా లిక్విడేటర్‌ను ప్రభుత్వం నియమించింది. లిక్విడేటర్ నియామకంపై రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతున్నా అనకాపల్లి నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న మంత్రి గుడివాడ అమర్‌నాథ్ మాత్రం నోరువిప్పడంలేదు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తయ్యాక ఫ్యాక్టరీ అమ్మకపు ప్రక్రియ ప్రభుత్వం ప్రారంభించనున్నట్లు తెలిసింది. టిడిపి ప్రభుత్వ కాలంలో తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీని ఆ పార్టీ నాయకుడు ఎంవివిఎస్.మూర్తికి విక్రయించాలని చేసిన ప్రయత్నాలను రైతులు అడ్డుకున్నారు. తరువాత విశాఖ డెయిరీ ఛైర్మన్ ఆడారి తులసీరావుకు కట్టబెట్టాలని చేసిన ప్రయత్నాలూ ఫలించలేదు. ఫ్యాక్టరీ అమ్మకాలను ఆనాడు వ్యతిరేకించిన వైసిపి, ఇప్పుడు తుమ్మపాల సుగర్‌ను అమ్మకానికి పెట్టనుంది. ఫ్యాక్టరీలో రైతుల షేర్లు కంటే ప్రభుత్వ షేర్లు తక్కువ కావడంతో కో - ఆపరేటివ్ సుగర్ యాక్ట్ ప్రకారం ఫ్యాక్టరీ ఆస్తుల అమ్మకానికి అవకాశంలేనప్పటికీ, ఈసారి ఎలాగైనా విక్రయించి సొమ్ముచేసుకోవాలన్న యోచనలో ప్రభుత్వమున్నట్లు తెలుస్తోంది.

ఇదీ ఫ్యాక్టరీ చరిత్ర

1935లో 50 టన్నుల క్రషింగ్ సామర్థ్యంతో ఏర్పాటై, వెయ్యి టన్నుల సామర్థ్యానికి తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీ విస్తరించింది. ఈ ఫ్యాక్టరీ పరిధిలో 9 మండలాలకు చెందిన 151 గ్రామాల నుంచి రైతులు చెరకు సరఫరా చేసేవారు. తమ వాటా కింద 12,769 మంది రైతులు రూ.కోటీ 36 లక్షలా 81 వేలా 300ను పెట్టారు. దీంట్లో ప్రభుత్వ షేర్ కేవలం లక్ష రూపాయలుండడంతో పథకం ప్రకారం తమ వాటాను పెంచుకొనే ప్రయత్నంలో భాగంగా, ఫ్యాక్టరీ మరమ్మతులు, రైతుల బకాయిల నిమిత్తం ఇచ్చిన రూ.19 కోట్లా 52 లక్షలా 43 వేల రుణాన్ని తన షేర్ కింద మార్చుకుంది. మరో రూ.20.45 కోట్లను అప్పు కింద కింద ప్రభుత్వం చూపుతోంది. అన్నీ సక్రమంగా ఉన్న కాలంలో క్రషింగ్ సీజన్ ముగిశాక ప్రభుత్వ మందుల కంపెనీ ఐడిపిఎల్ సహకారంతో స్థానికంగానే పారాసెట్మాల్ సహా మరో రెండు ట్యాబ్లెట్లు తయారుచేసి ప్రభుత్వ ఆస్పత్రులకు సరఫరా చేసే ఖ్యాతిని నాడు తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీ గడించింది. ప్రభుత్వ సహకారం లేకపోవడంతో మందుల తయారీ ఆగింది. తరువాత డిస్టలరీ యూనిట్ మూతపడింది. తొలుత 2015-16లో అప్పటి ప్రభుత్వం చెరుకు క్రషింగ్ ఆపింది. 2018-19 సీజన్‌లో తెరచి మళ్లీ క్రషింగ్ నిలిపివేసింది. ఇపుడా ప్యాక్టరీని చెరుకు రైతుల అవసరాలకు తగినట్లు ఈ ప్రభుత్వం ఆధునీకరించకపోగా గుండగుత్తుగా అమ్మకానికి పెడుతుండడం విమర్శలకు తావిస్తోంది.

నమ్మక ద్రోహం

తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీని అమ్మకానికి పెట్టే చర్యలను ప్రభుత్వం మానుకోవాలి. టిడిపి ప్రభుత్వం నుంచి వైసిపి ప్రభుత్వం వరకూ రైతులకు ద్రోహం చేస్తూనేవున్నాయి. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ పెడతామని కొంతకాలంగా చెప్పి ఇప్పుడు అమ్మకానికి పెట్టడం నమ్మక ద్రోహం. రైతుల ఆమోదం, జనరల్‌బాడీ సమావేశం నిర్వహించకుండా ప్రభుత్వం ఏకపక్షంగా లిక్విడేటర్‌ను నియమించడం సరికాదు. ప్రభుత్వ చర్యలను రైతు సంఘాల నేతలు, కార్మికులు ఐక్యంగా పోరాడి అడ్డుకుంటారు. ప్రభుత్వం వెనక్కుతగ్గకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం.

- ఎ.బాలకృష్ణ, ఎపి కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి

టిడిపిలో చేరుతున్నా : కన్నా

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

తాను ఈ నెల 23న టిడిపిలో చేరుతున్నట్టు మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ తెలిపారు. గుంటూరులోని తన నివాసంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. చంద్రబాబునాయుడు సమక్షంలో పార్టీలో చేరతానని అన్నారు. తనతోపాటు తన అనుచరగణం కూడా పార్టీలో చేరుతున్నట్టు చెప్పారు. జగన్ మీడియా తనపై అసత్య ఆరోపణలు చేయడాన్ని ఖండించారు. జగన్ ఆరాచక పాలనపై తాను మొదటి నుంచి పోరాడుతున్నానని తెలిపారు. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థను దిగజార్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రశ్నించే వారిపై అక్రమకేసులు బనాయిస్తున్నారని విమర్శించారు. అధికారం ఎవరికి శాశ్వతం కాదని, ప్రజలు తిరగబడిన రోజున జగన్‌కు తోడు ఎవరూ ఉండని హెచ్చరించారు. గన్నవరం టిడిపి కార్యాలయంపై వైసిపి నాయకుల దాడిని ఖండించారు. డిజిపి తక్షణమే రాష్ట్రంలో అరాచకాలకు స్వస్తిపలకాలని సూచించారు. కన్నాను మద్య విమోచన కమిటీ మాజీ చైర్మన్ వి.లక్ష్మణరెడ్డి కలిసి అభినందించారు. టిడిపిలో చేరడాన్ని స్వాగతిస్తున్నట్టు చెప్పారు.

బడుగు, బలహీన వర్గాలంతా జగన్ వెంటే.. : వైసిపి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాలంతా సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంటే ఉన్నారని పలువురు మంత్రులు పేర్కొన్నారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సామాజిక న్యాయం అంటే ఏమిటో సిఎం జగన్ ఆచరణలో చేసి చూపించారని గృహ నిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్ తెలిపారు. టిడిపి హయాంలో ఎమ్మెల్సీ స్థానాలను అగ్రవర్ణాలకు డబ్బులకు అమ్ముకుంటే.. జగన్ ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు మెజారిటీ సీట్లను కట్టబెట్టారని అన్నారు. రాష్ట్రంలో 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నా.. ఏనాడూ బిసిల గురించి ఆలోచించని చంద్రబాబును వారంతా నిలేయాలని పౌరసరఫరాలశాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. టిడిపికి చిత్తశుద్ధి ఉంటే ఎవరి హయాంలో ఎన్ని పదవులు బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీలకు ఇచ్చారో చర్చకు రావాలని సవాల్ చేశారు. బడుగు, బలహీన వర్గాలకు సామాజిక న్యాయం కోసం పరితపించిన అంబేద్కర్, జ్యోతిరావు పూలే ఆలోచనలకు ప్రతిరూపమే జగన్ అని శిశు సంక్షేమశాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ కొనియాడారు. 18 ఎమ్మెల్సీ స్థానాల్లో 11 బడుగు, బలహీన వర్గాలకు సిఎం కేటాయించారని అన్నారు. బడుగు, బలహీన వర్గాలకు కలగా మిగిలిపోయిన రాజ్యాధికారాన్ని సిఎం జగన్ సాకారం చేశారని ఎంపి మార్గాని భరత్ తెలిపారు. చట్ట సభల్లో కానీ, నామినేటెడ్ పదవుల్లో కానీ టిడిపి ఎంతమందికి అవకాశం కల్పించిందో చెప్పాలని డిమాండ్ చేశారు.

ఈస్ట్ కోస్ట్ రైల్వే

(1) ప్రకటన నెం. eT-WAT-South-05-2023, తేదీ. 15.02.2023

పని పేరు: అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు / ట్రాక్/ వాల్తేరు వారి పరిధిలో మైనరు వంతెనలు పటిష్టపరచుట.

సుమారు పని విలువ: ₹3,21,63,668.54, **బయానా:** ₹3,10,800/-,

(2) ప్రకటన నెం. eT-WAT-South-06-2023, తేదీ. 15.02.2023

పని పేరు: అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు / ట్రాక్ / వాల్తేరు వారి పరిధిలో వంతెన నెం. 1554 అప్, 1554 డౌన్ మరియు 1554 మిడిల్ కి॥మీ 831/ 0-4 వద్ద 03 నెంబర్ల వంతెనలు కొరకు స్థంబాలు మరియు ఆనకట్టలు (1554 మిడిల్ లైను) యొక్క జాకెటింగ్ మరియు ఇతర రక్షణ పనులు.

సుమారు పని విలువ: ₹8,37,65,024.97, **బయానా:** ₹5,68,800/-,

పని పూర్తి చేయు కాలం: 12 (పన్నెండు) నెలలు (రెండు టెండర్లుకు).

టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 14.03.2023న 1330 గంటలు (రెండు టెండర్లుకు)

ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికి అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించవడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి.

పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.

సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు/సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 15 (పదిహేను) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయటమైనది.

డివిజనల్ రైల్వే మేనేజర్ (ఇంజనీరింగ్) వాల్తేరు

PR-1024/N/22-23

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ) — ఉప్పలపాడు (33050) బ్రాంచి : ఉప్పలపాడు, గుంటూరు జిల్లా, ఎపి - 522616

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)

(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

టు, **ఋణగ్రహీత / తనఖాదారు : శ్రీ మానం సాంబశివరావు,** తండ్రి : ఆంజనేయులు, సందేపూడి గ్రామం, యడ్లపాడు మండలం, గుంటూరు - 522616. **హామీదారు : శ్రీ గణేషుని రాఘవయ్య,** తండ్రి : కృష్ణమూర్తి , సందేపూడి గ్రామం, యడ్లపాడు మండలం, గుంటూరు - 522616

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, (యాక్టు 54 యొక్క 2002) ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఉప్పలపాడు (33050) బ్రాంచి బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

SARFAESI చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 21-04-2022** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 08-09-2022**న అధీకృత అధికారి స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఉప్పలపాడు బ్రాంచి** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. దిగువ ఆస్తి అమ్మకంనకు నిర్ణయించిన రిజర్వు ధర **రూ. 13,91,000/- (అక్షరాల పదమూడు లక్షల తొంభై ఒక్క వేయి రూపాయలు మాత్రమే).** సదరు చెప్పిన ఆస్తిని కొనుగోలు చేయుటకు బిడ్డరు ఎవ్వరూ ముందుకురాని పక్షంలో, మా బ్యాంక్ వారి రికవరీ విధాన మార్గదర్శకముల ప్రకారం, ఇ-వేలం యొక్క ప్రతిసారి రిజర్వు ధర తగ్గించబడునని దయచేసి గమనించగలరు.

విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది.

(ఎ) ఇదేతరహా సెక్యూర్డ్ ఆస్తుల లావాదేవీలు చేస్తున్న లేదా ఇతరాత్ర ఇట్టి ఆస్తులు కొనుగోలు పట్ల ఆసక్తి గల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట లేదా (బి) పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా (సి) బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా (డి) ప్రైవేటు ఒప్పందం ద్వారా కూడా ఆస్తి విక్రయించవచ్చును.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 21-04-2022** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. (**SARFAESI** చట్టం, 2002, 13(8) పరిధిలో విడిపించుకునే హక్కు లభిస్తుంది). అట్లుచేయనిచో, పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి పక్రియ కొనసాగిస్తుంది.

స్థిరాస్తి వివరములు

శ్రీ/ శ్రీమతి మానం సాంబశివరావు గారి పేరిట గుంటూరు జిల్లా, యడ్లపాడు మండలం, సందేపూడి గ్రామం, దగ్గరి డి.నెం. 3-66, ఇంటి సర్వే నెం. 142 వద్ద 145 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలము. **హద్దులు : తూర్పు :** పంచాయితీ బజారు, **పడమర :** పంచాయితీ బజారు, **ఉత్తరం :** ముప్పాళ్ళ వీరయ్య చౌదరి గారి ఇల్లు, **దక్షిణం :** మానం నాగ మల్లేశ్వరరావు గారి స్థలము. (గిఫ్ట్ డీడ్ నెం. 664/2009)

తేది : 10-01-2023 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం : ఉప్పలపాడు — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

KARVY FINANCE

కార్పొరేట్ ఆఫీసు: మెసర్స్ కార్వి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, 301, 3వ అంతస్తు, గుజ్రాల్స్ హౌస్, 167, సిఎస్‌టి రోడ్, కొలివేరి ఏరియా గ్రామం, కలిన, సంటాక్రుజ్ (ఇ), ముంబయి-400098.

టెండరు మరియు వేలం అమ్మకపు ప్రకటన కొరకు బహిరంగ ప్రకటన

[illegible]

వేలం వివరాలు	
బహిరంగ వేలం తేదీ & సమయం:	09.03.2023న ఉ॥ 11.00 గం॥ నుండి సా॥ 1.00 గం॥
రిజర్వు ధర	Rs.18,00,000/-
టెండర్ల ప్రాప్తి సమర్పించుటకు చివరి తేది	08/03/2023
ఆస్తి పరిశీలన తేది	06/03/2023
ధరావత్తు	Rs.1,80,000/-

ప్రదేశం: విజయవాడ
తేదీ: 21.02.2023 — అధీకృత అధికారి, మెసర్స్ కార్వి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ) — మాచవరం బ్రాంచి : విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)

(RULE 8(1) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరస్ట్ చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం.54) ప్రకారము **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మాచవరం బ్రాంచి** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13 (2)కు అనుబంధమైన రూల్ 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత : శ్రీ వీరఘంటల వెంకట నాగ సాయి సూర్య ప్రకాశ్ మరియు శ్రీ వీరఘంటల వెంకట రమణమూర్తి గార్లు** చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 25,74,352.68/- (అక్షరాలా ఇరవై ఐదు లక్షల డెబ్బై నాలుగు వేల మూడు వందల యాభై రెండు రూపాయల అరవై ఎనిమిది పైసలు మాత్రమే)** నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేది. 09-09-2022న డిమాండ్ నోటీసు** జారీ చేయబడింది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము **తేది. 21-02-2023** న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవిలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మాచవరం బ్రాంచి వారికి చెల్లించవలసిన బకాయి మొత్తం ది. 08-09-2022 నాటికి **రూ. 25,74,352.68/- (అక్షరాలా ఇరవై ఐదు లక్షల డెబ్బై నాలుగు వేల మూడు వందల యాభై రెండు రూపాయల అరవై ఎనిమిది పైసలు మాత్రమే)** + వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జికి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుభందమైన సబ్ సెక్షన్ (8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

శ్రీ వీరఘంటల వెంకట నాగ సాయి సూర్య ప్రకాశ్ మరియు శ్రీ వీరఘంటల వెంకట రమణమూర్తి గార్ల పేరిట ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ రూరల్ మండలం, ప్రసాదంపాడు గ్రామం, దేవి ప్లాజా రోడ్డు, దగ్గరి డోర్ నెం. 6-22, ఆర్.ఎస్.నెం. 70/6 & 88/1 వద్ద అవిభక్త వాటా 30.00 చ॥గ॥లతో కలిపి మొత్తం 246.00 చ॥గ॥ల విస్తీర్ణంలో వెంకట రాఘవ రెసిడెన్సీ అపార్ట్‌మెంట్ నందు 2వ అంతస్తులోని ఫ్లాట్ నెం. ఎస్1. **స్థలమునకు హద్దులు : తూర్పు :** శ్రీ వెలమాటి రమణమూర్తి గారి ఆస్తి, **దక్షిణం :** నడకుదిటి వెంకటరాజు గారి ఆస్తి, **పడమర :** 18 అ॥ వెడల్పు గల రోడ్డు, **ఉత్తరం :** శ్రీ చెరుకూరి సాయి ప్రసాద్ గారి ఆస్తి. **ఫ్లాట్‌కి హద్దులు : తూర్పు :** మెట్లు, కామన్ కారిడార్, లిఫ్ట్, **దక్షిణం :** శూన్యాకాశము, **పడమర :** శూన్యాకాశము, **ఉత్తరం :** శూన్యాకాశము,

తేది : 21-02-2023 — సం/- అధీకృత అధికారి,
స్థలం : విజయవాడ — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

HDFC BANK — We understand your world

హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్ లిమిటెడ్
రీజనల్ ఆఫీస్ : హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్ హౌస్, 50-96-5, ప్లాట్ నెం.75, సీతమ్మధార, పాత ఎస్.బి.హెచ్ ఎదురుగా, విశాఖపట్నం-530013.

స్వాధీనత ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క రూల్ 8తో చదువుకొనవలసిన సదరు చట్టం ద్వారా సెక్షన్ 13(4) క్రింద)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం-2002 ప్రకారం **హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ లిమిటెడ్,** ప్రాతినిధ్యం వహిస్తున్న అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క 9వ నిబంధనతో చదివే 13(2)వ విభాగము క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ డిమాండ్ నోటీసు ఇవ్వడమైనది. సదరు నోటీసు తేది నుండి 60 రోజులలోపు నోటీసులో తెలిపిన ఋణం **తేది. 20.09.2021** నాటికి **రూ. 2,59,81,820.47 పై (అక్షరాల రెండు కోట్ల యాభై తొమ్మిది లక్షల ఎనభై ఒక్క వేల ఎనిమిది వందల ఇరవై రూపాయల నలభై ఏడు పైసలు మాత్రమే)** + చెల్లించవలసిన భవిష్య వడ్డీ మరియు పీనల్ వడ్డీ మరియు ఖర్చుల, చార్జీలతో సహా చెల్లించమని కోరుతూ **ఋణగ్రహీత : మెస్సర్స్ శ్రీ రామలింగేశ్వర కాటన్ కంపెనీ, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు ప్రొప్రయిటర్ ఓబులశెట్టి వెంకట నారాయణ,** డి.నెం.5-87-47/ఎ, చంద్రమౌళి నగర్, 6వ లేన్, గుంటూరు-522007 **మరియు ప్రొప్రయిటర్ / హామీదారులు : శ్రీ ఓబులశెట్టి వెంకట నారాయణ,** డి.నెం.5-87-47/ఎ, 6/7, చంద్రమౌళి నగర్, 6వ లేన్, గుంటూరు-522007. **హామీదారులు : 1) శ్రీమతి ఓబులశెట్టి లలిత,** డి.నెం.5-87-47/ఎ, 6/7, చంద్రమౌళి నగర్, 6వ లేన్, గుంటూరు-522007. **2) శ్రీ నాగజ్యోతి ఈశ్వర్ ప్రసాద్,** డి.నెం.5-87-47/ఎ, చంద్రమౌళి నగర్, 6వ లేన్, గుంటూరు-522007 **(ప్రొప్రయిటర్/ఋణగ్రహీత/హామీదారులు)** వారిని కోరుతూ **తేది. 24.09.2021 న డిమాండ్ నోటీసు** జారీచేసినారు.

సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో ఋణగ్రహీత/లు విఫలమైనందున సదరు రూల్స్ యొక్క రూల్ "9"తో చదువుకొనవలసిన సదరు చట్టం ద్వారా సెక్షన్ 13(4) క్రింద దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **తేది. 20.02.2023 న లాంఛనాత్మకంగా స్వాధీనం** చేసుకొన్నారని ఋణగ్రహీత/లకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

ఈ ఆస్తులతో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని, ఏవేని లావాదేవీలు జరిపిన పక్షంలో అవి మెస్సర్స్ **హెచ్.డి.ఎఫ్.సి.బ్యాంక్ లిమిటెడ్** యొక్క ఛార్జీకి **రూ. 2,59,81,820.47 పై** + దానిపై వర్తించు భవిష్య వడ్డీతో సహా లోబడి ఉంటాయని ఋణగ్రహీత/లకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

ఆస్తిని తిరిగి పొందుటకు మరియు గడువు లభ్యతపై ఋణగ్రహీత(లు) సదరు చట్టంలోని సెక్షన్ 13లో సబ్ సెక్షన్ (8)లో నిబంధనలను గమనించగలరు.

స్థిరాస్తుల వివరాలు

షెడ్యూలు ఆస్తి-ఎ : గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు మండలం, కోయవారిపాలెం గ్రామ పంచాయితీ, యనమదల శివారు, యనమదల వద్ద మొత్తం విస్తీర్ణం ఎకరా 3.20.1/2 సెంట్లు లేదా 15512.2 చ॥గ॥లులోని డి.నెం.1099/ఎ & 1100/1 తో గల దెవలపింగ్ నివాసయోగ్యమైన ఏరియా ఆస్తి వద్ద ఖాళీ భూమి. **(దస్తావేజు నెం.1675/2007 తేది.23.05.2007 ప్రకారం ఆర్.సి.నెం.402/2012-ఇ తేది.14.06.2013) హద్దులు : ఐటమ్ నెం.1 : తూర్పు :** గవర్నమెంట్ డొంక, **దక్షిణం :** పోరంబోకు, **పడమర :** పోరంబోకు, **ఉత్తరం :** కొత్త సూర్య యొక్క ఆస్తి. **ఐటమ్ నెం.2 : తూర్పు :** గవర్నమెంట్ డొంక, **దక్షిణం :** కొత్త సూర్య యొక్క ఆస్తి, **పడమర :** పోరంబోకు, **ఉత్తరం :** కొత్త సూర్య యొక్క ఆస్తి.

షెడ్యూలు ఆస్తి-బి : ఆర్ ఆర్ జిల్లా, మేడ్చల్ మండలం, గుడ్ల పోచంపల్లి గ్రామం మరియు గ్రామ పంచాయితీ వద్ద గల సర్వే నెం.402, 403, 404, 405 మరియు 406 లోని 180.8 చ॥గ॥లు లేదా 151.14 చ॥మీ॥లు నందు ప్లింత్ ఏరియా 1102 చ॥అ॥లులోని గ్రౌండ్ ఫ్లోర్, 1146 చ॥అ॥లులోని మొదటి అంతస్తు మరియు 128 చ॥అ॥లులోని రెండవ అంతస్తులతో గల మొత్తం 2376 చ॥అ॥లుతో ఉన్న ప్లాట్ నెం.2 తో గల **"పామ్ మెడాస్"** డూప్లెక్స్ హౌస్ కలదు. **(దస్తావేజు నెం.1466/2009 తేది.04.05.2009 ప్రకారం) హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం.1, **దక్షిణం :** ప్లాట్ నెం.3, **పడమర :** 30' రోడ్డు, **ఉత్తరం :** పొరుగువారి భూమి.

తేది : 20.02.2023 — సం/-అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం — హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ) — రింగ్ రోడ్ శాఖ,

శ్రీ హరి కాంప్లెక్స్, నిస్సాన్ కార్ షోరూమ్ పక్కన, కె.పి నగర్, విజయవాడ. ఫోన్: 0866-2473187, 2477326.

డిమాండ్ నోటీస్

13(2) ఆఫ్‌సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ యాక్ట్ 54 ఆఫ్ 2002

1 ఋణగ్రహీత మరియు హామీదారు పేరు మరియు చిరునామా : 1) మెస్సర్స్ రమణ ఫోటోగ్రఫీ, ప్రొ: శ్రీ ఎస్ వెంకట రమణ, 2) ప్రొ: శ్రీ ఎస్ వెంకట రమణ, డోర్ నెం. 6-39, ఫ్లాట్ నెం. 510, విజయ లక్ష్మి ఎన్‌క్లేవ్, నిడమనూరు-521104, యన్.టి.అర్ జిల్లా. **తనఖాదారు:** మెస్సర్స్ సైన్‌వే బిల్ట్ ప్రైవేట్ లిమిటెడ్, యం.డి: శ్రీ సన్నాల బాలాజీ నాగ రంగ బాబు, 41-126-26బి, 2వ లేన్, గౌతంనగర్, కృష్ణలంక, విజయవాడ.

ఋణ స్వభావం	మొత్తము (రూ.) లక్షలలో	తేది. 01-04-2021 నాటికి బకాయి మొత్తము (రూ.)
Term loan	23.85	20,28,775.98 పై
CC Account	3.15	3,01,876.01 పై

డిమాండ్ నోటిసు తేది. 16-02-2023

స్థిరాస్తి వివరములు: కృష్ణాజిల్లా, నూజివీడు సబ్ రిజిస్టర్ ఆఫీస్, నూజివీడు సబ్ రిజిస్టరి పరిధిలో ఆగిరిపల్లి రెవెన్యూ మండలం, ఆగిరిపల్లి గ్రామం & పంచాయతి, ఆర్.యస్.నెం.5, సాయి దుర్గానగర్-2, ప్లాట్ నెం.37, దగ్గరి డోర్.నెం.5-156 లో 200.22 చ॥గ॥లలో మెస్సర్స్ సైన్‌వే బిల్ట్ ప్రైవేట్ లిమిటెడ్, యం.డి: శ్రీ సన్నాల బాలాజీ నాగ రంగ బాబు గారికి చెందినది ఈ దిగువ హద్దులలో **తూర్పు:** 33 అడుగుల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం.36, **పడమర:** ప్లాట్ నెం.14, **ఉత్తరం:** ప్లాట్ నెం.38.

అమ్మ / అయ్యా.

విషయం: మీరు రింగురోడ్డు శాఖ నుండి అనుభవించిన ఋణ సౌకర్యములను ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ 13 (2) నోటిసు ప్రకారము - నిరర్ధక ఆస్తిగా వర్గీకరించడమైనది.

ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా **రింగురోడ్డు శాఖ** వారి నుండి పొందిన ఋణమును బకాయి / వడ్డీ / ఇన్‌స్టాల్‌మెంట్ తిరిగి చెల్లించుటలో విఫలమైనందున నిరర్ధక ఆస్తిగా వర్గీకరించబడింది. అనేక మార్లు విన్నపములు చేసినప్పటికీ, మీరు బకాయి చెల్లించుటలో విఫలమైనారు. మీ ఖాతాలోని బకాయి మొత్తములను చెల్లించలేదు / మీ ఋణములను చెల్లించలేదు. కావున మీ ఖాతా ది. 01-04-2021 తేదిన ఎన్.పి.ఏ (నిరర్ధక ఆస్థి) అయ్యింది.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌క్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఆర్డినెన్స్, 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారము మీ యొక్క బకాయి మరియు ఋణ పత్రములో అంగీకరించబడిన నియమ నిబంధనలలో ఉన్న ఒప్పందపు రేటు ప్రకారము పైన తెలుపబడిన ఋణం రాబట్టుటకు + చార్జ్ చేయని వడ్డీ + ఇతర ఛార్జీలు + ముగింపు తేది వరకు జేబు ఖర్చులతో సహా ఈ నోటిసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసి ఉంటుందని, అట్లు చేయుటలో విఫలమైనచో మీరు మా బ్యాంక్‌కు హామీ ఇచ్చిన ఆస్తులపై సదరు చట్టం ప్రకారం లభించు ఏవేని లేద అన్ని హక్కులను ప్రయోగించవలసి ఉంటుందని తెలియజేయడమైనది. మీరు పైన ఉదహరించిన బకాయిని 60 రోజులలో లోపల తిరిగి చెల్లించని యెడల బ్యాంకు వారు సదరు చట్టంలోని అన్ని హక్కులను ఉపయోగించి మరియు అమ్మకము జరిగిన తరువాత పూర్తి బకాయి చెల్లించుటలో విఫలమైన బ్యాంకు వారు కోర్టు ఆఫ్ లా/డెఫ్ట్ రికవరి ట్రిబ్యూనల్ ద్వారా మిగిలిన బకాయిని చట్టరీత్యా వసూలు చేయబడును. సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) ప్రకారము ఈ నోటిసు అందిన నుండి మీరు పైన చెప్పబడిన ఆస్తిని సాధారణ వ్యాపార కార్యకలాపాలు తప్ప బ్యాంకు వారి అనుమతి లేకుండా విక్రయించరాదు, మరియు లావాదేవిలు జరుపరాదు, సదరు సెక్షన్ నిబంధనల అతిక్రమణ జరిగితే తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని గమనించగలరు.

SARFAESI చట్టంలో సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారము ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువు లోపల విడిపించుకొనుటకు దృష్టిసారించవలసి ఉన్నది.

తేది : 16-02-2023 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

VISTAAR FINANCE — విస్తార్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్

రిజిష్టర్డు ఆఫీసు: ప్లాట్ నం.59&60-23, 22వ క్రాస్, 29వ మెయిన్, బిటిఎం లేఔట్ స్టేజి2, బెంగలూరు-560076. www.vistaarfinance.com

బ్రాంచి ఆఫీసు: 39-10-7, 2వ అంతస్తు, కార్వి బిల్డింగ్, వాటర్ ట్యాంక్ రోడ్, వేంకటేశ్వర పురం, లబ్బిపేట్, బంధర్ రోడ్, విజయవాడ-520002, అం.ప్ర.

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

[illegible]

1. శ్రీ/శ్రీమతి లక్ష్మి అద్దంకి 2. శ్రీ/శ్రీమతి నాగేశ్వర రావు అద్దంకి, ఖాతా నం. 0176SBML00722	ధరావత్తు (ఇఎండి): Rs.13,00,000/- ; ధరావత్తు (ఇఎండి): Rs. 1,30,000/- ; బిడ్ పెంపుదల మొత్తం: 5,000/-	డిమాండ్ నోటీసు తేది: 02-11-2021 ; స్వాధీనత తేదీ: 25-02-2022 ; Rs.20,94,956.30

1. https://sarfaesi.auctiontiger.net & www.vistaarfinance.com ; support@auctiontiger.net ; ramprasad@auctiontiger.net [illegible]

తేదీ: 22.02.2023, ప్రదేశం: విజయవాడ — సం/- అధీకృత అధికారి, విస్తార్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్

లాంఛనప్రాయ స్వాధీనత నోటీసు

ICICI Bank — శాఖా కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్, బొమ్మన హళ్లి హొసూర్, మెయిన్ రోడ్డు, బెంగళూరు-560068.

[illegible]

క్ర. సం	ఋణగ్రహీత/సహ-ఋణగ్రహీత పేరు/ లోను ఖాతా సంఖ్య	ఆస్తి వివరణ/లాంఛనప్రాయ స్వాధీనత తేది	డిమాండ్ నోటీసు తేదీ/ డిమాండ్ నోటీసులో మొత్తం (రూ)	శాఖ పేరు
1.	[illegible] 285105000321 & 285155000001	[illegible]	27.04.2022 Rs. 2,36,51,089/-	గుంటూరు

తేది : 22 ఫిబ్రవరి, 2023 ; ప్రదేశం : గుంటూరు — అధీకృత అధికారి, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్.

భౌతిక స్వాధీనత నోటీసు

ICICI Bank — శాఖా కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్, బొమ్మన హళ్లి హొసూర్, మెయిన్ రోడ్డు, బెంగళూరు-560068.

[illegible]

క్ర. సం	ఋణగ్రహీత/సహ-ఋణగ్రహీత పేరు/ లోను ఖాతా సంఖ్య	ఆస్తి వివరణ/భౌతిక స్వాధీనత తేది	డిమాండ్ నోటీసు తేదీ/ డిమాండ్ నోటీసులో మొత్తం (రూ)	శాఖ పేరు
1.	[illegible] 522019/ 285105000321 & 285155000001	[illegible]	27.04.2022 Rs. 2,36,51,089/-	గుంటూరు

తేది : 22 ఫిబ్రవరి, 2023, ప్రదేశం:గుంటూరు — అధీకృత అధికారి, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్.

ఇందిరా గాంధీ మా నాన్నను తొలగించారు

- జైశంకర్

న్యూఢిల్లీ : 1979లో జనతా ప్రభుత్వ హయాంలో కేంద్ర రక్షణ శాఖ కార్యదర్శిగా ఉన్న తన తండ్రి కె.సుబ్రహ్మణ్యంను 1980లో మళ్లీ అధికారంలోకి వచ్చిన ప్రధానమంత్రి ఇందిరా గాంధీ ఆ పదవిలో నుంచి తొలగించారని కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ తెలిపారు. తదనంతరం రాజీవ్ గాంధీ కూడా తన తండ్రిని ఒత్తిళ్లకు గురి చేశారంటూ ఆయన చెప్పుకొచ్చారు. ఒక వార్త సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో జైశంకర్ ఈ విషయాన్ని వెల్లడించారు. తాను బ్యూరోకాట్ల కుటుంబానికి చెందిన వాడినని, 2019లో మంత్రిగా అవకాశం వచ్చిందని తెలిపారు.

పరస్పర నిందలతో సమస్య పరిష్కారం కాదు

- లాహోర్ ఈవెంట్‌లో జావెద్ అక్తర్

న్యూఢిల్లీ : భారత్; పాక్ మధ్య నెలకొన్న వివిధ సమస్యలకు పరస్పరం నిందలు వేసుకుంటే పరిష్కారం లభించదని ప్రముఖ కవి, బాలీవుడ్ సినీ గేయ రచయిత జావెద్ అక్తర్ విమర్శించారు. ఇందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. ప్రముఖ ఉర్దూ కవి ఫైజ్ అహ్మద్ స్మారకార్థం ఇటీవల లాహోర్‌లో ఫైజ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జావెద్ మాట్లాడుతూ 'ఒకరిపై ఒకరు నిందలు వేసుకున్నంత మాత్రాన సమస్య పరిష్కారం కాదు. ఉద్రిక్తతలను నియంత్రించాల్సిన అవసరముంది. ముంబయిలో ఉగ్రవాదులు ఎంతటి బీభత్సాన్ని సృష్టించారో కళ్లారా చూశాం. ఉగ్రవాద ముష్కరులు ఇంకా స్వేచ్ఛగా తిరుగుతున్నారు కదా. అలాంటప్పుడు భారత్ దాని గురించి ఫిర్యాదులు చేసినప్పుడు పాక్ ప్రతికూలంగా తీసుకోవాల్సిన అవసరం లేదు' అని అక్తర్ ఘాటుగా వ్యాఖ్యానించారు. అలాగే భారత కళాకారులను పాక్‌లో గౌరవించకపోవడాన్ని ఆయన తప్పుబట్టారు. పాక్ నుంచి వచ్చే విజ్ఞప్తులకు భారత్ నుంచీ కూడా ప్రతికూలంగా కాకుండా సమస్యకు పరిష్కారం లభించేలా స్పందించాల్సివుంటుందని తెలిపారు.

సీలేరు నుంచి సాగునీరు

- కలెక్టర్ ప్రశాంతి

ప్రజాశక్తి - ఆకివీడు

సాగునీటికి రైతులకు సమస్య లేకుండా సీలేరు నుండి త్వరలో పూర్తి స్థాయిలో నీళ్లు రానున్నాయని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి హామీ ఇచ్చారు. మంగళవారం ఆమె మండలంలోని గుమ్ములూరులో పంట పొలాలను పరిశీలించారు. వంతులవారీ విధానంలో తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ ఇ-క్రాప్ నమోదు గురించి, ఆర్‌బికె సిబ్బంది రైతుల వద్దకు వస్తున్నారా? లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట జిల్లా వ్యవసాయాధికారి జడ్.వెంకటేశ్వరరావు, సహాయ సంచాలకులు కెఎస్ఎస్.శ్రీనివాస రావు, ఎఒ ప్రియాంక, తహశీల్దార్ వెంకటేశ్వరరావు ఉన్నారు.

ధాన్యం బకాయిల కోసం రోడ్డెక్కిన అన్నదాతలు

ప్రజాశక్తి - పెదపాడు

రైతులకు, కౌలు రైతులకు ధాన్యం బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో కొత్తూరు రైతుభరోసా కేంద్రం వద్ద మంగళవారం రైతులు, కౌలురైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు, కౌలురైతులు రైతు భరోసా కేంద్రాల్లో ధాన్యం అమ్మి 40 రోజులు గడుస్తున్నా ధాన్యం సొమ్ము చెల్లించకపోవడం అన్యాయమన్నారు. అప్పు చేసి పెట్టుబడి పెట్టి పంట పండించి అమ్మితే ధాన్యం సొమ్ము చెల్లించకపోవడం వల్ల అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జనవరి 9వ తేదీ తర్వాత రైతులకు ధాన్యం సొమ్ము చెల్లించలేదన్నారు. కొత్తూరు ఆర్‌బికె పరిధిలో సుమారు రూ.3 కోట్లు, కొత్తముప్పర్రు ఆర్‌బికె పరిధిలో సుమారు రూ.4 కోట్లు ధాన్యం బకాయిలులి చెల్లించాల్సి ఉందన్నారు. ధాన్యం బకాయి సొమ్ము వడ్డీతో చెల్లించి ఆదుకోవాలని, లేనిపక్షంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెద్దిబోయిన కాశీవిశ్వనాథం, పల్లపోతు శ్రీనివాసరావు, పల్లపోతు రెడ్డియ్య, కన్నెగంటి పూర్ణచంద్రరావు, చెన్నుబోయిన దుర్గారావు, దన్నే నాగేంద్రరావు, శనగల సత్యనారాయణ, కడిమి రాజు, చెడుగొండి సూర్యనారాయణ, కవ్వూరి రాంబాబు పాల్గొన్నారు.

రాయకుదురు బాలికకు ఇండియన్ ఐకాన్ అవార్డు

ప్రజాశక్తి - వీరవాసరం

ఇండియన్ ఐకాన్ నేషనల్ అవార్డు 2023కు సంబంధించి నిర్వహించిన దేశభక్తి పాటల ఆన్‌లైన్ పోటీల్లో రాయకుదురుకు చెందిన నార్కెడమిల్లి శ్రీశాశ్వత ప్రథమ బహుమతి పొందింది. దీనికి సంబంధించిన సమాచారాన్ని కుటుంబ సభ్యులు మీడియాకు వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో విజడమ్ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో శ్రీశాశ్వతకు ఈ అవార్డును అందజేశారు. ఈ అవార్డు ద్వారా దేశభక్తి, మన దేశ సంస్కృతీ సంప్రదాయాలను చిన్నతనం నుండి బాలల్లో అలవర్చడం తమ సంస్థ ముఖ్యోద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

సాగర్ ఆయకట్టులో తగ్గిన సాగు

విస్తీర్ణం తగ్గినా పెరిగిన నీటి వినియోగం! • లస్కర్లు లేకపోవడంతో క్షేత్రస్థాయి పర్యవేక్షణ కరువు

ప్రజాశక్తి- గుంటూరు జిల్లా ప్రతినిధి

నాగార్జున సాగర్ జలాశయంలో గత నాలుగేళ్లుగా నీటి నిల్వలు పుష్కలంగా ఉంటున్నా సాగు విస్తీర్ణం పెరగడం లేదు. వర్షాలు ఆశాజనకంగా ఉంటున్నాయి. నాలుగేళ్లుగా ఏటా జులై చివరి నుంచి సెప్టెంబరు వరకు వరదలు వస్తున్నాయి. అయితే, ఖరీఫ్‌లో మాత్రం ఆయకట్టు పరిధిలో ఏటా సాగు విస్తీర్ణం తగ్గుతూ వస్తోంది. 2018-19లో 10.16 లక్షల ఎకరాల్లో సాగు చేశారు. 111.71 టిఎంసిల నీటిని అధికారులు విడుదల చేశారు. 2019-20లో 11.12 లక్షల ఎకరాల్లో సాగు చేశారు. 160.26 టిఎంసిల నీరు విడుదలైంది. 2020-21లో 10.83 లక్షల ఎకరాల్లోనే సాగు చేశారు. 159.80 టిఎంసిల నీటిని అధికారులు విడుదల చేశారు. 2021-22లో 9.30 లక్షల ఎకరాల్లోనే సాగు జరిగింది. అయితే, 166.15 టిఎంసిల నీటిని విడుదల చేశారు. 2022-23లో 9.25 లక్షల ఎకరాల్లోనే సాగు చేశారు. ఈ నెల 15 నాటికి 159.98 టిఎంసిల నీటి వినియోగం జరిగినట్లు అధికారుల రికార్డులు చెప్తున్నాయి. 2019-20లో కన్నా ప్రస్తుత ఏడాది 1.87 లక్షల ఎకరాల్లో తక్కువగా పంటలు సాగయ్యాయి. ప్రధానంగా గుంటూరు, ప్రకాశం జిల్లాల పరిధిలో వరి సాగు గణనీయంగా తగ్గింది. అయినా, నీటి వినియోగం పెరిగిందని అధికారులు చెప్తున్నారు. కాలువల నుంచి నీటిని పొలాలు తడవడానికి అందిస్తున్నారు. అదనంగా వస్తున్న నీటిని వాగుల్లోకి వదిలివేస్తున్నారు. మేజరు కాల్వల నుంచి మైనర్ కాల్వలకు విడుదల చేసిన నీటిపై సరైన పర్యవేక్షణ ఉండడం లేదు. మైనరు కాల్వల్లో ఎక్కడికక్కడ షట్టర్లు దెబ్బతినడం, పంటలకు నీరందించిన తరువాత షట్టర్లు మూసివేయకపోవడంతో నీరు వృథాగా సముద్రంలోకి పోతోంది. కాలువల ఆధునీకరణలో భాగంగా ఏర్పాటు చేసిన షట్టర్లు తక్కువ కాలంలోనే మరమ్మతులకు గురయ్యాయి. కాలువ వెంబడి తిరుగుతూ నీటిని అవసరాలకు అనుగుణంగా విడుదల చేయాల్సిన లస్కర్లు లేకపోవడంతో వాటర్ మేనేజ్‌మెంట్‌పై పర్యవేక్షణ కొరవడింది. ప్రస్తుతం ఏ కాలువ కింద ఎంత ఆయకట్టు సాగులో ఉంది? ఏ పంటలు సాగులో ఉన్నాయి? కాలువలకు విడుదల చేస్తున్న నీరు సక్రమంగా చేరుతుందా? లేదా? పూర్తి స్థాయిలో వినియోగం అవుతుందా? లేదా వంటి వాటిని పట్టించుకునే నాథుడు కరువయ్యాడు. దీంతో, ఏ ప్రాంతంలో నీరు సక్రమంగా రాకపోతే ఆయా ప్రాంతాల రైతులు ఆందోళన చేస్తే హడావుడిగా నీటిని విడుదల చేసి అధికారులు చేతులు దులుపుకొంటున్నారు.

2014-2018 మధ్య కాలంలో నాలుగేళ్లపాటు నీరులేక రైతులు ఇబ్బంది పడ్డారు. ఈ ఏడాది నీరు పుష్కలంగా ఉన్నా నిర్వహణ లోపాల వల్ల రైతులకు ఇబ్బందులు తప్పలేదు. క్షేత్ర స్థాయిలో లస్కర్ల లేరన్న కారణంతో వివిధ స్థాయిలోని అధికారులు కూడా పట్టీపట్టనట్టు వ్యవహరిస్తుండడంతో తక్కువ సాగుకు ఎక్కువ నీటి వినియోగం జరిగినట్టు రికార్డుల్లో నమోదైంది.

సాగర్ కుడి కాలువ (ఫైల్)

న్యాయ సంస్కరణల బిల్లుకు వ్యతిరేకంగా
ఇజ్రాయిల్‌లో భారీ నిరసనలు

జెరూసలేం : న్యాయ సంస్కరణల బిల్లు ఆమోదించాలన్న ఇజ్రాయిల్ ప్రభుత్వ ఆలోచనకు వ్యతిరేకంగా ఆ దేశవ్యాప్తంగా భారీ నిరసనలు జరుగుతున్నాయి. న్యాయ సంస్కరణల బిల్లుతో ప్రజాస్వామ్యానికి ముప్పు వాటిల్లుతుందని, సుప్రీంకోర్టును బలహీన పర్చడానికి ప్రభుత్వం ఈ బిల్లును తీసుకుని వచ్చిందని నిరసనకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దేశం నలుమూల నుంచి సోమవారం జెరూసలేం చేరుకున్న వేలాది మంది ఆందోళనకారులు వరసగా రెండోవారం కూడా దేశ పార్లమెంట్ క్నెస్సెంట్ ముందు ఆందోళనకు దిగారు. దేశంలోని అనేక ప్రాంతాల్లోనూ నిరసనలు కొనసాగుతున్నాయి. న్యాయమూర్తులను ఎన్నుకునే విధానాన్ని మార్చే ప్రధాన ఉద్దేశ్యంతోనే నెతన్యాహు ప్రభుత్వం ఈ బిల్లును తీసుకొచ్చిందని నిరసనకారులు విమర్శిస్తున్నారు. ఈ బిల్లుతో దేశంలో తనిఖీలు-బాలెన్స్ వ్యవస్థను క్షీణింప చేస్తుందని, ప్రధానమంత్రి చేతుల్లో అధికార కేంద్రీకరణను పెంచుతుందని విమర్శకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సుప్రీంకోర్టు తీర్పులను తోసిపుచ్చే అధికారం ఈ బిల్లుతో ప్రభుత్వానికి లభించనుంది.

ఎంఎస్‌సిఎస్ వద్దు

- సహకార సంఘాలపై కేంద్రం తీరు సరికాదు
- రాష్ట్రాల అధికారాల్లో జోక్యం
- ఫెడరల్ స్ఫూర్తిని ఉల్లంఘిస్తున్న మోడీ సర్కారు
- కేరళ ప్రభుత్వం నుంచి తీవ్ర వ్యతిరేకత

తిరువనంతపురం : దేశంలో సహకారం సంఘాలపై పెత్తనం చలాయించాలని చూస్తున్న కేంద్రం తీరును కేరళ సర్కారు తప్పుబట్టింది. కేంద్రం గతంలో చేసిన సహకార మంత్రిత్వ శాఖను ఏర్పాటు ప్రకటనను వ్యతిరేకించింది. మోడీ సర్కారు సమాఖ్య స్ఫూర్తిని ఉల్లంఘిస్తున్నదని ఆరోపించింది. వాస్తవానికి సహకార సంఘాలు అనేది రాష్ట్ర జాబితాలోని అంశం. భారత రాజ్యాంగంలోని ఏడో షెడ్యూల్‌లో రాష్ట్ర జాబితాలో ఉన్న 32 అంశాల్లో సహకార సంఘాలు అనేవి ఒకటి. దీంతో మంత్రిత్వ శాఖ ఏర్పాటుతో సహకార సంఘాలను తన చేతిలోకి లాక్కోవాలని మోడీ సర్కారు యోచిస్తున్నదని నిపుణులు, విశ్లేషకులు ఆరోపించారు. రాష్ట్ర జాబితాలో కేంద్రం వేలు పెట్టాలనుకోవడం ఫెడరల్ స్ఫూర్తికి విఘాతం కలిగిస్తుందని తెలిపారు.

2021-22 బడ్జెట్ ప్రసంగంలో బహుళరాష్ట్ర సహకార సంఘాలు (ఎంఎస్‌సీఎస్) గురించి ప్రకటన వచ్చింది. కేంద్రం సహకార మంత్రిత్వ శాఖ ఏర్పాటుపై 2021, జులైలో ప్రకటన చేసింది. దీంతో ఎంఎస్‌సీఎస్‌పై కేంద్రం తీరును అప్పటి నుంచి అనేక రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయి. ముఖ్యంగా వందేండ్లుగా సహకార సంఘాలను విజయవంతంగా నడుపుతున్న కేరళ రాష్ట్రం మోడీ సర్కారు ఎత్తులను ఆది నుంచీ తీవ్రంగా వ్యతిరేకిస్తూ వస్తున్నది.

ఫెడరల్ స్ఫూర్తికి విఘాతం

బహుళ రాష్ట్ర సహకార సంఘాల (సవరణ) బిల్లు, 2022 ను లోక్‌సభలో గతేడాది డిసెంబర్ 7న ప్రవేశపెట్టారు. బడ్జెట్ సెషన్ రెండో భాగంలో జాయింట్ పార్లమెంటరీ కమిటీ నివేదికను ప్రవేశపెట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. గతంలో ఉన్న చట్టానికి అనేక సవరణలతో ఈ బిల్లును తీసుకొచ్చారు. ఏదైనా సహకార సంఘం ఉనికిలో ఉన్న ఎంఎస్‌సీఎస్‌లో కలిసేలా ఈ బిల్లు దారి కల్పిస్తుంది. అలాగే కేంద్రం సహకార ఎన్నిక యంత్రాంగంను ఏర్పాటు చేస్తుంది.

రాష్ట్రాలను సంప్రదించలేదు

కేంద్రం చేస్తున్న ఈ చర్యనే కేరళ వద్దంటున్నది. రాష్ట్రాల అధికారాల్లో కేంద్రం జోక్యం చేసుకుంటున్నదని కేరళ సహకార మంత్రి వి.ఎన్ వాసవన్ అన్నారు. 'ఒకే దేశం, ఒకే భాష' తర్వాత బీజేపీ 'ఒకే దేశం, ఒకే రిజిస్ట్రేషన్' విధానాన్ని తీసుకురావాలని యోచిస్తున్నదని ఆరోపించారు. రాష్ట్రాల హక్కులను లాక్కోవడమే దీని ఉద్దేశమని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సహకార రంగం అనేది రాష్ట్ర జాబితాలో ఉన్న అంశమైనప్పటికీ.. కేంద్రం రాష్ట్రాలను సంప్రదించలేదని విజయన్ సర్కారు ఆరోపించింది. సమాఖ్య స్ఫూర్తి, రాజ్యాంగ సూత్రాలకు విరుద్ధంగా కేంద్ర మంత్రి డిపార్ట్‌మెంట్ కార్యదర్శి, రిజిస్ట్రార్‌కు నేరుగా ఆదేశాలు ఇచ్చారని వాసవన్ ఆరోపించారు.

ఎంఎస్‌సీఎస్ రాజ్యాంగానికి విరుద్ధం

బహుళ రాష్ట్ర సహకార సంఘాల చట్టం, 1984 అమలులోకి వచ్చిన తర్వాత ఎంఎస్‌సీఎస్ ఉనికిలోకి వచ్చింది. ఎంఎస్‌సీఎస్‌పై కేరళ ఆందోళనను వెలిబుచ్చింది. ఈ సొసైటీలు ఇతర విధులతో పాటు నిధులను సేకరించేందుకు, వడ్డీరేట్లను స్వతంత్రంగా నిర్ణయించడానికి అధికారం కలిగి ఉంటాయని కేరళ మంత్రి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం లేదా సహకార విభాగం ఇలాంటి సొసైటీలను నియంత్రించలేవనీ, అది తప్పుడు నిర్వహణకు దారి తీస్తుందని, ప్రజలు తమ కష్టార్జితాన్ని కోల్పోతారని తెలిపారు. ఎంఎస్‌సీఎస్ అనేది రాజ్యాంగానికి విరుద్ధమని నిపుణులు అన్నారు.

కేరళ ఎందుకు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది?

కేరళ ఒక బలమైన సహకార వ్యవస్థకు పేరు గాంచింది. 1910 నుంచి వందేండ్లకు పైగా చరిత్రను కలిగి ఉన్నది. భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ముందు కూడా ట్రావెన్‌కోర్ (1914), కొచిన్ (1913), మలబార్ (1932) ప్రాంతాల్లోనూ సహకార చట్టాలు ఉండేవి. ప్రస్తుతం కేరళలో మొత్తం 941 పంచాయతీలలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు (పీఏసీఎస్) 1607, మత్స్యకార సంఘాలు 1562 ఉన్నాయి. అలాగే, 23,167 సహకార సంఘాలు ఉన్నాయి. రాష్ట్రంలోని ఉరాలుంగల్ కార్మిక ఒప్పంద సహకార సంఘం (యూఎల్‌సీసీఎస్), బ్రహ్మగిరి డెవలప్‌మెంట్ సొసైటీ (బీడీఎస్), కేరళ రాష్ట్ర సహకార బ్యాంకు లిమిటెడ్ (కేరళ బ్యాంకు), ఎస్సీ, ఎస్టీ సహకార సంఘం, వనిత సహకార సంఘాలు వంటివి చాలా విజయవంతంగా నడుస్తున్నాయి. ఇలాంటి తరుణంలో ప్రజల ద్వారా నడుస్తున్న ఈ సహకార వ్యవస్థను కేంద్రం నాశనం చేయాలని, స్వార్థ ప్రయోజనాలను రుద్దాలని ప్రయత్నిస్తున్నదని వాసవన్ అన్నారు. కేంద్ర సహకార శాఖ నిర్ణయాలను, దానితో కలిగే ముప్పు దృష్ట్యా వ్యతిరేకించాలని తెలిపారు.

రఘుబాబుకు రిక్తహస్తం

- ఆవిరైపోయిన ఎమ్మెల్సీ ఆశలు
- నిరాశలో అభిమానులు

ప్రజాశక్తి - పూసపాటిరేగ/భోగాపురం

నెల్లిమర్ల నియోజకవర్గంలో వైసిపి సీనియర్ నాయకులు కందుల రఘుబాబుకు వైసిపి మరోసారి రిక్తహస్తం అందించింది. ఎప్పటి నుంచో ఎమ్మెల్సీ పదవిపై పెట్టుకున్న ఆశలు ఆవిరైపోయాయి. నెల్లిమర్ల నుండి మరో సారి పెనుమత్స సురేష్‌బాబుకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడంతో రఘుబాబు అభిమానులు నిరాశకు గురయ్యారు. కొమ్మూరి వారసుడు రఘబాబు రాజకీయ ప్రస్థానం ముగించినట్టేనని చర్చ జరుగుతోంది. ఎన్నాళ్లీ ఊడిగం అంటూ ఆ సామాజిక వర్గం పెద్దలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. మీ భవిష్యత్తు... మీ ఇష్టం అంటూ అభిమానులు అసహనం వ్యక్తం చేస్తున్నట్లు భోగట్టా. రఘబాబు ఓర్పు ఇప్పుడు పెద్ద పరీక్షలా మారింది. కుడి ఎడమైతే నియోజవర్గంలో వైసిపికి గడ్డుకాలమే అనిపిస్తుంది.

ఒకప్పటి భోగాపురం నియోజకవర్గాన్ని మాజీ మంత్రి కొమ్మూరు అప్పడుదొర, మాజీ ఎంపి సంజీవరావు సోదరులు శాసించారు. వారికి కుల, మతాలకు అతీతంగా ఓటుబ్యాంకు ఉండేదంటే అతిశయోక్తి కాదు. కానీ మారుతున్న రాజకీయ పరిస్థితుల కారణంగా మూడు దశాబ్ధాలు పాటు వారికి పదవులు దూరమయ్యాయి. అనంతర పరిణామాలు, వృద్ధాప్యం కారణంగా వారి రాజకీయ వారసుడుగా అల్లుడు కందుల రఘుబాబును పరిచయం చేసారు. రఘబాబు వెనుక బలమైన సామాజికవర్గం ఉంది. 2009లో ప్రజారాజ్యం పార్టీ నుండి పోటీ చేసి సుమారు 43వేల ఓట్లు సాధించి తన సత్తా ఏమిటో చూపించారు. తరువాత జరిగిన రాజకీయ పరిణామాలు కారణంగా వైసిపిలో కొనసాగుతున్నారు. 2019లో వైసిపి టికెట్ ఆశించిన వారిలో ఆయన కూడా ఉన్నారు. అయితే కుల సమీకరణల నేపథ్యంలో టికెట్ బడ్డుకొండ అప్పలనాయుడుకు వరించింది. రఘుబాబుకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని భరోసాతో ఇప్పటివరకు బుజ్జగించారు.

ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని ఏకరువు

నియోజకవర్గంలో అత్యధిక ఓటు బ్యాంకు ఉన్న రఘుబాబుకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి గౌరవించాలని ఇటీవల కొంతమంది నాయకులు ఉత్తరాంధ్ర ఇన్‌ఛార్జి వైవి సుబ్బారెడ్డితో పాటు జిల్లా పార్టీ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు వద్ద ఏకరువుపెట్టారు. రఘుబాబుకు సిఎం జగన్మోహన్ రెడ్డే హామీ ఇచ్చారని, మంచి గౌరవం కల్పిస్తున్నట్లు చెప్పడంతో ఆ సామాజిక వర్గం ఆనందం వ్యక్తం చేసింది. అయితే తాజాగా ఎమ్మెల్సీ అభ్యర్థుల ప్రకటనతో వారి ఆనందం ఆవిరైపోయింది.

భరోసాకు.. బై..బై

ఈ సారైనా ఎమ్మెల్యే కోటాలో రఘుబాబుకు ఎమ్మెల్సీ పదవి ఇస్తారని అందరూ ఆశించారు. అయితే రాజకీయ చదరంగంలో అది తారుమారైంది. రఘబాబుకు ఇచ్చిన భరోసాకు బైబై చెప్పాశారంటూ అభిమానులు, ఆ సామాజిక వర్గం నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారు. మీ వెనుక మేమంతా ఉన్నామంటూ రఘుబాబుపై ఒత్తిడి పెరుగుతోంది. దాంతో రఘబాబు పరిస్థితి కొంత అయోమయంలో పడిపోయినట్లు తెలుస్తోంది. ఎన్నికలు సమీపిస్తున్న సయయంలో రఘుబాబుకు రిక్తహస్తం చూపడం వైసిపికి కొంత ఇబ్బందేనని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. ప్రస్తుతం రఘుబాబు కొంత ఆవేదనకు గురైనట్లు ఆయన అభిమానులు చెబుతున్నారు. అభిమానుల కోరిక మేరకు రఘుబాబు ఏ నిర్ణయం తీసుకుంటారో అన్నది చర్చనీయాంశంగా మారింది. రానున్న రోజుల్లో నియోజకవర్గంలో పెను రాజకీయ మార్పులు చోటు చేసుకోనున్నాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

దీక్షల్లో కూర్చున్న పోరాట కమిటీ నాయకులు

స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలి

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను పూర్తి ఉత్పత్తి సామర్థ్యంతో నడపాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెం కూడలిలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారానికి 740వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా పోరాట కమిటీ నాయకులు డి.ఆదినారాయణ, వి.శ్రీనివాస్, కెవి.భాస్కర్, జె.వెంకటేశ్వరరావు, ప్రసన్న, ఎన్.నారాయణరావు, ఎ.శ్రీనివాసరావు మాట్లాడారు. ఆర్థిక అవినీతికి పాల్పడ్డ అదానీ ఆస్తులను జప్తు చేసి బిజెపి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్లకు దేశ సంపదను దోచిపెడుతున్న పాలకులు, ఆ విషయాన్ని ప్రశ్నించే వారిని దేశద్రోహులుగా చిత్రీకరించడం దారుణమన్నారు. దేశ సంపదలైన ప్రభుత్వరంగ సంస్థలను కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలని, ఉక్కు నిర్వాసితులకు స్టీల్‌ప్లాంట్‌లో ఉద్యోగావకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

అలాగైతే నిధులివ్వం

- కాపెక్స్ డేటాబేస్‌పై ఆర్థికశాఖ పునరుద్ఘాటన
- తప్పనిసరిగా వివరాలివ్వాలని ఆదేశం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

సరైన వివరాలు సమర్పించని శాఖలకు వచ్చే బడ్జెట్‌లో నిధులు ఇచ్చేది లేదని ఆర్థికశాఖ మరోసారి పునరుద్ఘాటించింది. ఈ మేరకు తాజాగా అన్ని శాఖలకూ సర్క్యులర్ జారీ చేసింది. సమర్పించాల్సిన వివరాలకు సంబంధించి ఒక నమూనాను కూడా విడుదల చేసింది. పెట్టుబడి వ్యయానికి సంబంధించి తయారుచేసిన డేటాబేస్‌లో అన్ని శాఖలూ తమకు కావాల్సిన నిధుల వివరాలను సమర్పించాలని తేల్చి చెప్పింది.

పెట్టుబడి వ్యయం కోసం ఏయే శాఖలకు ఎంత నిధులు కావాలో చెప్పాలంటూ నెల రోజుల క్రితమే ఆర్థికశాఖ కోరింది. దీనికోసం తయారు చేసిన డేటాబేస్‌లో అన్ని వివరాలూ నమోదు చేయాలని, అలా నమోదు చేసిన వాటికే పెట్టుబడి వ్యయం కోసం నిధులిస్తామని స్పష్టం చేసింది. అయితే అనేక శాఖల నుంచి ఇప్పటికీ వివరాలు రాకపోవడం, కొన్ని శాఖలు తమ వివరాలను సాధారణ విధానంలోనే పంపించడంతో ఆర్థికశాఖ మరోసారి సర్క్యులర్ జారీ చేసింది. 13 అంశాలతో కూడిన నమూనాను కూడా అన్ని శాఖలకూ పంపించి, దానికి అనుగుణంగానే వివరాలివ్వాలని స్పష్టం చేసింది. ప్రధానంగా చేస్తున్న పనులకు సంబంధించిన ఒప్పందం వివరాలు, దాని విలువ, అందులో చెల్లించిన బిల్లులు, సిఎఫ్ఎంఎస్‌లో అప్‌లోడ్ అయిన బిల్లులు, మస్టర్ బుక్స్‌లో నమోదుచేసినవి, పనుల సామర్థ్యం వంటి వివరాలు సమర్పించాలని పేర్కొంది. నిర్ణీత గడువులోగా వివరాలు రాకపోతే నిధులు ఇచ్చేది లేదని చెప్పడంతో అన్ని శాఖల్లో ఆందోళన నెలకొంటోంది. వాస్తవానికి నిధుల కేటాయింపులు జరిగినప్పటికీ, ఆ నిధులు రాకపోవడంతో అనేక పనులు ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉన్నట్లు పలు శాఖల అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో వాటి వివరాలు ఎలా సమర్పించాలన్నది అర్థం కావడం లేదని వారంటున్నారు.

పర్యావరణ ముప్పులో భారత్ నుంచి తొమ్మిది రాష్ట్రాలు : నివేదిక

న్యూఢిల్లీ : వాతావరణ మార్పుల వలన పర్యావరణం దెబ్బతినే ప్రమాదంలో ఉన్న ప్రపంచలోని టాప్ 50 ప్రాంతాలలో భారత్ నుంచి పలు రాష్ట్రాలు ఉన్నాయి. ఇందులో బీహార్, యూపీ, మహారాష్ట్ర, పంజాబ్‌తో సహా తొమ్మిది రాష్ట్రాలు ఉన్నాయి. కొత్త ప్రచురించిన ఎక్స్‌డీఐ నివేదిక ఈ విషయాన్ని వెల్లడించింది.

విశ్లేషణ ప్రకారం.. 2050లో అత్యంత ప్రమాదంలో ఉన్న టాప్ 50 రాష్ట్రాలు, ప్రావిన్సులలో యూఎస్, భారత్‌ల నుంచి అధికంగా ఉన్నాయి. ఉన్నాయి. భారత్ నుంచి బీహార్ (22వ స్థానం), యూపీ (25), అసోం (28), రాజస్థాన్ (32), తమిళనాడు (36), మహారాష్ట్ర (38), గుజరాత్ (48), పంజాబ్ (50) లు ఉన్నాయి. 1990తో పోలిస్తే 2050 నాటికి అసోం గరిష్టంగా 330 శాతం పెరుగుదలను చూస్తుంది. పాకిస్తాన్ కూడా సింధ్ ప్రావిన్స్‌తో సహా టాప్ 100లో అనేక ప్రావిన్సులను కలిగి ఉన్నది. గతేడాది జూన్-ఆగస్టు మధ్య సంభవించిన వినాశకరమైన వరదుల పాకిస్థాన్‌లోని 30 శాతం ప్రాంతంపై ప్రభావాన్ని చూపిన విషయం తెలిసిందే. సింధ్ ప్రావిన్స్‌లోనే తొమ్మిది లక్షలకు పైగా ఇండ్లు పాక్షికంగా లేదా పూర్తిగా దెబ్బతిన్నాయి.

యూఎస్‌లో ఆర్థికంగా ముఖ్యమైన కాలిఫోర్నియా, టెక్సాస్, ఫ్లోరిడా రాష్ట్రాలు ఎక్కువగా ప్రభావితమవుతాయి. టాప్-50లో ఉన్న బహుళ ప్రావిన్సులు, రాష్ట్రాలతో ఉన్న ఇతర దేశాల్లో పాకిస్థాన్, ఇండోనేషియాలు ఉన్నాయి. ఐరోపా నుంచి లండన్, మిలన్, మ్యూనిచ్, వెనిస్ వంటి ప్రముఖ నగరాలు ఉన్నాయి.

పశ్చిమ జెడ్‌పి పీఠం ఎవరికో?

- ప్రస్తుత చైర్మన్ కవురు ఎంఎల్‌సి బరిలోకి
- బిసి రిజర్వుడు కావడంతో ఆ సామాజిక తరగతికి చెందిన జెడ్‌పిటిసి సభ్యుల్లో ఆశలు
- మేకా శేషుబాబుకు ఇవ్వనున్నట్లు ప్రచారం

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్తు చైర్మన్ పీఠం ఎవరికి దక్కనుందోననే చర్చ వైసిపిలో పెద్ద ఎత్తున సాగుతోంది. ఈ పదవి బిసికి రిజర్వు అయింది. దీంతో, ఆశావహుల్లో ఆ సామాజిక తరగతికి చెందిన వైసిపి జడ్‌పిటిసి సభ్యులు ఉన్నారు. ప్రస్తుతమున్న బిసి జడ్‌పిటిసి సభుల్లో ఎవరికైనా ఈ పదవి ఇస్తారా? లేక వైసిపి అధిష్టానం కొత్త ఆలోచన చేస్తుందా? అనే చర్చ నడుస్తోంది. ప్రస్తుత జడ్‌పి చైర్మన్ కవురు శ్రీనివాస్‌ను స్థానిక సంస్థల ఎంఎల్‌సి అభ్యర్థిగా వైసిపి ఎంపిక చేసింది. ఆయన ఎన్నిక దాదాపు ఖాయమైనట్లే. దీంతో, జడ్‌పి చైర్మన్ పీఠం ఖాళీ కానుంది. ఈ పదవీ కాలం ఇంకా దాదాపు మూడున్నరేళ్ల వరకూ ఉంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 48 జడ్‌పిటిసి స్థానాలు ఉన్నాయి. దీనిలో కవురు శ్రీనివాస్ ప్రాతినిధ్యం వహిస్తోన్న యలమంచిలి స్థానం మినహాయిస్తే భీమడోలు, భీమవరం, కాళ్ల, మొగల్తూరు, నరసాపురం, పాలకోడేరు, పెదపాడు, ఉండి, ఉంగుటూరు జడ్‌పిటిసి సభ్యులు బిసిలు. వీటిలో నలుగురు పురుషులు, ఐదుగురు మహిళలు ఉన్నారు. వీరంతా జడ్‌పి చైర్మన్ పదవికి అర్హులే. పెదపాడు జెడ్‌పిటిసి సభ్యులు గంటా పద్మశ్రీ పేరు చైర్‌పర్సన్ రేసులో ప్రముఖంగా వినిపిస్తోంది. స్థానిక సంస్థల ఎంఎల్‌సి పదవులు రెండూ డెల్టా ప్రాంతానికి ఇవ్వడంతో మెట్ట ప్రాంతానికి చెందిన వారికి జడ్‌పి చైర్మన్ పదవి ఇచ్చే అవకాశం ఉందనే చర్చ నడుస్తోంది.

తెరపైకి మేకా శేషుబాబు పేరు?

జడ్‌పి చైర్మన్ పదవి ఖాళీ కానుండడంతో ఆ పదవి మాజీ జడ్‌పి చైర్మన్, మాజీ ఎంఎల్‌సి మేకా శేషుబాబుకు ఇవ్వనున్నట్లు ప్రచారం సాగుతోంది. ఈ మేరకు అధిష్టానం ఆయనకు హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. స్థానిక సంస్థల ఎంఎల్‌సి కోటాలో పదవి కోసం మేకా శేషుబాబు చివరి వరకూ గట్టి ప్రయత్నం చేశారు. అయితే, ఎంఎల్‌సి పదవిని కవురు శ్రీనివాస్‌కు ఇస్తున్నట్లు వైసిపి ప్రకటించింది. ఖాళీ కానున్న జడ్‌పి చైర్మన్ పదవి శేషుబాబుకు ఇవ్వనున్నట్లు అధిష్టానం హామీ ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. ఎమ్మెల్సీగా గెలుపొందాక కవురు శ్రీనివాస్‌తో జడ్‌పిటిసి పదవికి, జడ్‌పి చైర్మన్ పదవికి రాజీనామా చేయించి యలమంచిలి జడ్‌పిటిసి స్థానం నుంచి మేకా శేషుబాబును గెలిపించి జడ్‌పి చైర్మన్‌ను చేయాలని వైసిపి అధిష్టానం ఆలోచనలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

వివాదస్పద సివిల్ సర్వీసెస్ అధికారుల బదిలీ

బెంగళూరు : సోషల్ మీడియాలో ఒకరిపై ఒకరు తమ బాధ్యతలను కూడా విస్మరించి వ్యక్తిగత విమర్శలకు దిగిన ఇద్దరు సివిల్ సర్వీసెస్ మహిళా అధికారులపై కర్ణాటక ప్రభుత్వం చర్యలు తీసుకుంది. వీరిని ప్రస్తుత స్థానాల నుంచి బదిలీ చేసిన ప్రభుత్వం ఎక్కడా పోస్టింగ్ మాత్రం ఇవ్వలేదు. కర్ణాటక దేవాదాయ శాఖ కమిషనర్ ఐఎఎస్ అధికారి రోహిణీ సింధూరిపై కర్ణాటక హస్తకళల అభివృద్ధి మండలి మేనేజింగ్ డైరెక్టర్, ఐపిఎస్ రూపా డి మౌద్గిల్ సోషల్ మీడియాలో విమర్శలు చేసుకోవడం దుమారం రేపిన సంగతి విదితమే. పైగా ఈ ఆరోపణలపై చర్యలు తీసుకోవాలని ఇరువురు చీఫ్ సెక్రటరీ వందితా శర్మకు ఫిర్యాదు కూడా చేశారు. ఈ నేపథ్యంలో కర్ణాటక ప్రభుత్వం వీరిపై బదిలీ వేటు వేసింది. అలాగే రూపా మౌద్గిల్ భర్త మునీష్ మౌద్గిల్‌ను కూడా బదిలీ చేసింది. ఇప్పటివరకు రెవెన్యూ విభాగంలో కమిషనర్‌గా ఉన్న మునీష్‌ను డిపిఎఆర్ ప్రిన్సిపల్ సెక్రటరీగా నియమించింది.

కర్ణాటకలోని చించోలిలో బస్సును ఎత్తుకెళ్లిన దొంగలు

బెంగళూరు : కర్ణాటకలోని చించోలిలో రాష్ట్ర రవాణా సంస్థకు చెందిన బస్సునే దొంగలు చోరీ చేశారు. బీదర్ జిల్లాలోని చించోలి బస్‌స్టాండ్ నుంచి కెఎ 38 ఎఫ్ 971 నంబర్‌తో రిజిస్ట్రేషన్ అయిన బస్సును కొంతమంది డ్రైవ్ చేసుకుంటూ తీసుకుని వెళ్లిపోయారు. మంగళవారం ఉదయం 3:30 గంటల ప్రాంతంలో ఈ ఘటన జరిగింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు రెండు ప్రత్యేక బృందాలతో బస్సు కోసం గాలిస్తున్నారు. కర్ణాటకలో శాంతిభద్రతలు ఎంత ఘోరంగా ఉన్నాయో చెప్పేందుకు ఈ బస్సు దొంగతనం ఉదాహరణగా నిలుస్తోందని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి.

కౌశిక్‌రెడ్డి క్షమాపణ చెప్పారు : ఎన్‌సిడబ్ల్యు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

తెలంగాణ గవర్నరు తమిళ సై పనితీరుపై చేసిన వ్యాఖ్యలు వివాదస్పదం అయిన నేపథ్యంలో జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌సిడబ్ల్యు) ఎదుట బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి మంగళవారం హాజరయ్యారు. ఆయన క్షమాపణలు కోరారని ఎన్‌సిడబ్ల్యు ప్రకటించింది. అయితే తాను మహిళా కమిషన్ ఎదుట హాజరై పూర్తి వివరణ ఇచ్చానని కౌశిక్ చెప్పారు. ఎన్‌సిడబ్ల్యు జారీ చేసిన నోటీసులపై స్పందన తెలిపేందుకు తమ ఎదుట హాజరైన కౌశిక్‌ను ఎన్‌సిడబ్ల్యు దాదాపు 49 నిమిషాల పాటు విచారించింది. అనంతరం కౌశిక్ మీడియాతో మాట్లాడుతూ ఎన్‌సిడబ్ల్యుకు పూర్తి వివరణ ఇచ్చానని, అన్ని అంశాలపై హైదరాబాద్‌లో మాట్లాడుతానని తెలిపారు. అయితే తమిళిసై పై అవమానకర వ్యాఖ్యలు చేసిన వ్యవహారంపై విచారణ చేపట్టామని, కౌశిక్ రెడ్డి స్వయంగా హాజరై క్షమాపణలు చెప్పారని జాతీయ మహిళ కమిషన్ పేర్కొంది.

టర్కీ, సిరియాల్లో మళ్లీ ప్రకంపనలు..

- ఆరుగురు మృతి
- 300 మందికి గాయాలు

అంకారా : వరుస భూకంపాలతో టర్కీ, సిరియాలు చిగురుటాకులా వణికిపోతున్నాయి. తాజాగా సోమవారం హతాయ్ ప్రావిన్స్‌లో మరోసారి ప్రకంపనలు వచ్చాయి. రిక్టర్ స్కేలుపై 6.4 తీవ్రత నమోదు కాగా, మూడు నిమిషాల అనంతరం 5.8 తీవ్రతతో మరోసారి ప్రకంపనలు వచ్చినట్లు సిస్మోలజీ సెంటర్ అధికారులు తెలిపారు. ఈ ప్రకంపనలు సిరియా, లెబనాన్, ఇజ్రాయిల్, ఈజిప్టు వరకు వచ్చాయని అన్నారు. ఈ ప్రకంపనల తీవ్రతకు ఇప్పటికే బలహీనపడిన కొన్ని భవనాలు కూలిపోయాయని అన్నారు. ఈ ఘటనల్లో ఆరుగురు చనిపోయారని, మరో 300 మంది పైగా గాయపడినట్లు డిజాస్టర్, ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ అథారిటీ (ఎఫ్ఎడి) తెలిపింది. శిథిలాల కింద చిక్కుకున్న మరో ఆరుగురిని రక్షించినట్లు వెల్లడించింది. సహాయక బృందాలు తెలిపాయి.

వికీపీడియాలోనూ అదానీ అక్రమ కంటెంట్

- పెయిడ్ ఎడిటర్లతో అసత్య కథనాలు
- హెచ్చరికల నోటిఫికేషన్లను తొలగించిన వైనం
- అక్రమాలన్నీ అదానీ ఐపి అడ్రస్‌ల నుంచే
- వికీపీడియా 'ది సైన్‌పోస్ట్' ప్రత్యేక కథనం



న్యూఢిల్లీ : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సన్నిహితుడు, బడా కార్పొరేట్ సంస్థ అదానీ గ్రూపు మరో అక్రమం వెలుగులోకి వచ్చింది. స్వతంత్ర మీడియాగా విశ్వవ్యాప్తంగా తనదైన ముద్ర వేసుకున్న వికీపీడియాలోనూ అదానీ గ్రూపు అక్రమాలకు పాల్పడినట్లు విమర్శలొస్తున్నాయి. సాధారణంగా వికీపీడియాలో ప్రజలే కంటెంటు రాస్తారు. వాటిని సేవాభావంతో పనిచేసే ఎడిటర్లు వాస్తవాలు సరిచూసి పోస్టు చేస్తుంటారు. కానీ అదానీ ఈ స్వతంత్ర వేదికను కూడా పెయిడ్ ఎడిటర్లను నియమించుకొని కలుషితం చేశారన్నది ఇప్పుడు వెలుగులోకి వచ్చిన అక్రమం. వికీపీడియాలోని సమాచారాన్నీ ఏమార్చి.. గౌతమ్ అదానీ, ఆయన కుటుంబ సభ్యులు, గ్రూప్ కంపెనీలకు సంబంధించి పక్షపాతంతో కూడిన కంటెంట్‌ను యాడ్ చేశారనీ, వికీలో హెచ్చరికలనూ తొలగించారని వికీపీడియానే స్వయంగా పేర్కొంది. ఇందుకోసం తోలుబొమ్మ ఖాతాలను, పెయిడ్ ఎడిటర్లను వినియోగించారని తెలిపింది. ఇలా కంటెంట్‌లో మార్పు చేసిన వారిలో అదానీ గ్రూప్ కంపెనీ ఉద్యోగులూ ఉన్నారని తెలిపింది. ఈ మేరకు వికీపీడియాకు చెందిన న్యూస్ పేపర్ ది సైన్‌పోస్ట్ ఒక ప్రత్యేక కథనం ప్రచురించింది.

అదానీ గురించి 2007లో ఆర్టికల్స్ మొదలయ్యాయని, అవన్నీ ముక్కుసూటిగా ఉండేవని వికీపీడియా తెలిపింది. కానీ 2012లో ముగ్గురు ఎడిటర్లు దానికి సంబంధించిన కంటెంట్‌లో మార్పులు చేశారని, వార్నింగ్ నోటిఫికేషన్లను సైతం వారు తొలగించారని వికీపీడియా పేర్కొంది. ఇలా 9 ఆర్టికల్స్‌ను రూపొందించిన/ సవరించిన 40 మంది పెయిడ్ ఎడిటర్లు, సాక్‌పప్పెట్స్‌ను బ్లాక్ చేసినట్లు వికీపీడియా తెలిపింది. ఇలా ఎడిట్ చేసిన వారిలో అదానీ గ్రూప్ కంపెనీ ఉద్యోగులూ ఉన్నారని పేర్కొంది. అదానీ గ్రూప్ ఐపీ అడ్రస్‌లను కూడా తాము గుర్తించామని పేర్కొంది.

'అదానీ గ్రూప్‌నకు చెందిన ఓ పెయిడ్ ఎడిటర్ ఆ కంపెనీకి సంబంధించి ఆర్టికల్‌నే పూర్తిగా మార్చివేశారు. ఇదంతా అదానీ గ్రూప్ ఐపీ అడ్రస్ నుంచే జరిగింది. పరస్పర విరుద్ధ ప్రయోజనాలకు సంబంధించిన వార్నింగ్‌లను కూడా తొలగించారు. వికీపీడియా క్వాలిటీ కంట్రోల్ సిస్టమ్స్‌కు సైతం దొరక్కకుండా కొన్ని ఆర్టికల్స్‌ను రూపొందించారు" అని వికీపీడియా పేర్కొంది. ఇలాంటి ఆర్టికల్స్‌ను రివ్యూ చేసేందుకు ఉన్న రివ్యూయర్ అయిన హాచెన్స్ తన స్థానాన్ని దుర్వినియోగం చేశారని, అతడిపై నిషేధం విధించామని వికీపీడియా పేర్కొంది. వికీపీడియాలో వచ్చిన ఈ కథనాన్ని హిండెన్‌బర్గ్ రీసెర్చ్ వ్యవస్థాపకుడు నాథే ఆండర్సన్ ట్వీట్ చేశారు. వికీపీడియాను సైతం ఏమార్చారంటూ ఆయన పేర్కొన్నారు. వికీపీడియాలో గతంలోనూ పలువురు బిలీయనీర్లు ఇలా పెయిడ్ ఎడిటింగ్‌లకు పాల్పడ్డ ఉదంతాలు ఉన్నాయని ఈ సందర్భంగా వికీపీడియా తెలిపింది. అయితే వికీపీడియా విమర్శలపై అదానీ గ్రూప్ స్పందించలేదు.

ఎనిమీ ప్రాపర్టీస్ ద్వారా రూ.3,400 కోట్లు : కేంద్రం

న్యూఢిల్లీ : ఎనిమీ ప్రాపర్టీస్‌ను విక్రయించడం ద్వారా కేంద్ర ప్రభుత్వం రూ.3,400 కోట్లు ఆర్జించింది. ఈ విషయాన్ని కేంద్ర హోంమంత్రిత్వ శాఖ మంగళవారం వెల్లడించింది. ఇందులో అధిక భాగం షేర్లు, బంగారం, రెవెన్యూ రిసీట్ల వంటి చరాస్తుల రూపంలోనే ఉన్నట్లు తెలిపింది. 'ఎనిమీ ప్రాపర్టీస్‌ను విక్రయించడం ద్వారా ఆర్జించిన రూ.3,407.98 కోట్లను కస్టోడియన్ ఆఫ్ ఎనిమీ ప్రాపర్టీ ఆఫ్ ఇండియా (సెపి) విడుదల చేసింది. ఇందులో 152 కంపెనీలకు చెందిన 7.53 కోట్ల షేర్లు ఉన్నాయి. వీటి విలువ రూ.2,708.9 కోట్లు. ఇక, మరో రూ.699.08 కోట్లు రెవెన్యూ రిసీట్ల రూపంలో ఉన్నాయి' అని హోం శాఖ అధికారి ఒకరు వెల్లడించారు. వీటితో పాటు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మింట్ ద్వారా 2021 జనవరిలో 1699.79 గ్రాముల బంగారాన్ని విక్రయించి రూ.49.14 లక్షలు, 28.89 కిలోల వెండి ఆభరణాలను విక్రయించి రూ.10.92 లక్షలకు ఆర్జించినట్లు పేర్కొన్నారు.

మండుతున్న మధ్య భారత్

- సాధారణం కంటే 5 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు
- ఐఎండి వెల్లడి

న్యూఢిల్లీ : మధ్య భారతదేశంలో కొన్ని రోజులుగా ఎండలు మండుతున్నాయి. రానున్న మరో 5 రోజుల్లో కూడా సాధారణ ఉష్ణోగ్రతల కంటే 3 నుంచి 5 డిగ్రీలు వరకూ ఎక్కువ ఉష్ణోగ్రతలే నమోదవుతాయని భారత వాతావరణ విభాగం (ఐఎండి) మంగళవారం వెల్లడించింది. వాయువ్య భారతం, పశ్చిమ భారతదేశంలో కూడా కొన్ని రోజులుగా ఎండలు మండుతున్నాయి. అయితే ఈ రెండు ప్రాంతాల్లోనూ వచ్చే రెండు రోజుల్లో ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పడతాయని ఐఎండి అంచనా వేసింది. మొత్తంగా దేశంలో ఎక్కువ ప్రాంతాల్లో మార్చి మొదటి వారంలో సాధారణ ఉష్ణోగ్రతలే నమోదవుతాయని చెప్పింది. సోమవారం మధ్య, వాయువ్య, పశ్చిమ ప్రాంతంలో సాధారణం కంటే అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దేశరాజధాని ఢిల్లీలో కూడా 1969 తరువాత మూడో అత్యధిక ఉష్ణోగ్రత నమోదయింది. ఫిబ్రవరిలోనే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నంత మాత్రాన వేసవి ముందుగానే వచ్చినట్లు కాదని, మార్చిలో సాధారణ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని ఐఎండి తెలిపింది.

ఐఐటిల్లో విద్యార్థుల ఆత్మహత్యలపై ఎస్‌సి, ఎస్‌టి స్థాయి సంఘం భేటీ

న్యూఢిల్లీ : భారత సాంకేతిక విద్యా సంస్థలు (ఐఐటి)ల్లో విద్యార్థుల ఆత్మహత్యలపై షెడ్యూలు తరగతులు, షెడ్యూలు తెగలు (ఎస్‌సి, ఎస్‌టి) సంక్షేమానికి సంబంధించిన పార్లమెంటు స్థాయీ సంఘం మంగళవారం సమావేశమైంది. 2014-2021 కాలంలో వివిధ ఐఐటిల్లో 34 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నట్లు ప్రభుత్వ గణాంకాలు తెలుపుతున్నాయి. వారిలో 18 మంది ఎస్‌సి, ఒబిసి విద్యార్థులున్నారు. ఈ నెల 16న బాంబే ఐఐటిలో దళిత విద్యార్థి దర్శన్ సోలంకి ఆత్మహత్య దేశవ్యాప్తంగా సంచలనం కలిగించింది. దీనిపై ఎస్ఎఫ్ఐ తదితర విద్యార్థి సంఘాలు న్యాయ విచారణకు డిమాండ్ చేస్తున్నాయి. విద్యార్థులు చదువు ఒత్తిడిని తట్టుకోవడానికి వీలుగా ఐఐటిల్లో తప్పనిసరిగా మానసిక సలహా కేంద్రాలను ఏర్పరిచి, నిపుణులతో సహాయం అందించాలని 2010లోనే కేంద్ర విద్యాశాఖ ఆదేశించింది. కుల వివక్ష వేధింపులతోనే సోలంకి ఆత్మహత్యకు పాల్పడినట్లు విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో పార్లమెంటరీ స్థాయి సంఘం భేటీ కావడం విశేషం.

రష్యాపై దాడుల్లో నాటో నేరుగా జోక్యం

- పుతిన్ ఆగ్రహం
- బైడెన్ పర్యటన పై నిరసన
- అమెరికన్ రాయబారిని రప్పించిన విదేశాంగ శాఖ

మాస్కో: రష్యాపై దాడుల్లో నాటో నేరుగా జోక్యం చేసుకుంటోందని రష్యా అధ్యక్షుడు పుతిన్ విమర్శించారు. ప్రాంతీయ గ్లోబల్ యుద్ధంగా మార్చేందుకు అమెరికా, నటో ప్రయత్నిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. రష్యన్ పార్లమెంటునుద్దేశించి, అలాగే సీనియర్ అధికారులనుద్దేశించి మంగళవారం నాడు ఆయన మాట్లాడుతూ, రష్యన్ వైమానిక స్థావరాలపై బాంబు దాడులకు నాటో, అమెరికా ప్రత్యక్షంగా అణు సామర్థ్యంగల ఆయుధాలు, క్షిపణులు నేరుగా సరఫరా చేస్తున్నాయని అన్నారు. ఉక్రెయిన్‌లో ఆకస్మిక పర్యటన జరిపిన బైడెన్ , ఆ దేశానికి మిలిటరీ సాయం అందించడంపై రష్యా తన అభ్యంతరాన్ని తెలియజేసింది. రష్యన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ అమెరికన్ రాయబారి లిన్ ట్రెస్సీని రప్పించుకుని ఈ మేరకు తన నిరసనను తెలియజేసింది. ఇంకో వైపు ఉక్రెయిన్, పోలండ్‌లలో బైడెన్ ఆకస్మిక పర్యటన జరపడాన్ని రిపబ్లికన్లు తీవ్రంగా విమర్శించారు. రష్యన్ పార్లమెంటులో పుతిన్ వార్షిక ప్రసంగం చేస్తూ, 'మనం సమస్యను పరిష్కరించేందుకు సాధ్యమైన చర్యలన్నీ తీసుకుంటున్నాం.రష్యా సరిహద్దు వద్దకు విస్తరించాలని నాటో పన్నాగం పన్నింది. ఉక్రెయిన్‌లో ప్రస్తుత పరిస్థితికి నాటో దేశాలదే బాధ్యత. సమస్యను శాంతియుతంగా పరిష్కరించేందుకు అవి సిద్ధంగా లేవు. వాటి వైఖరితో సమస్య జటిలం అవుతోంది. యుద్ధం కోసం ఆ దేశాలు 150 బిలియన్ల డాలర్లు ఇచ్చాయి. స్థానిక ఘర్షణను అంతర్జాతీయ ఘర్షణగా మార్చే ప్రయత్నం చేస్తున్నాయి. ఉక్రెయిన్‌కు ఇరాక్, యుగోస్లావియా గతి పట్టిస్తారు. కానీ ప్రపంచ భద్రత కోసం చర్చలకు మనం కట్టుబడి వున్నాం. సిద్ధంగా కూడా ఉన్నాం' అని చెప్పారు.

'అణు' ఒప్పందం నిలిపేస్తున్నాం..

ఉక్రెయిన్‌లో అమెరికా అధ్యక్షులు జోయ్ బైడెన్ అనూహ్య పర్యటన నేపథ్యంలో రష్యా అధ్యక్షులు వ్లాదిమిర్ పుతిన్ కీలక ప్రకటన చేశారు. అణ్వాయుధాల నియంత్రణకు సంబంధించి అమెరికాతో చివరి ఒప్పందం (న్యూ స్టార్ట్)లో తమ భాగస్వామ్యాన్ని సస్పెన్షన్ చేస్తున్నట్లు పుతిన్ స్పష్టీకరించారు. రష్యా ప్రజానీకాన్ని ఉద్దేశించి ఆయన మంగళవారం ప్రసంగించారు. అమెరికా అణ్వాయుధ పరీక్షలు చేస్తే తాము కూడా పరీక్షలు పునరుద్ధరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఇదే జరిగితే ప్రచ్ఛన్న యుద్ధం కాలం నుంచి అణ్వాయుధాల పరీక్షలపై ఉన్న నిషేధానికి తెరదించినట్లు అవుతుంది. ఉక్రెయిన్‌లో రష్యా ఓటమే తమ లక్ష్యమని అమెరికా, నాటో కూటమి దేశాలు బహిరంగంగా ప్రకటిస్తున్నాయని, అందుకనే తాము 'న్యూ స్టార్ట్' బాధ్యత నుంచి తప్పుకోవాలని రష్యా నిర్ణయించిందని పుతిన్ వివరించారు. 'వాళ్లు (అమెరికా, నాటో దేశాలు) వ్యూహాత్మకంగా ఓడించాలని చూస్తున్నారు.

అదే సమయంలో అణు సౌకర్యాలను అందుకోవాలనీ ఆరాటపడుతున్నారు' అని ఆయన చెప్పారు. రష్యా అణు స్థావరాల్లో తనిఖీలను పునరుద్ధరించాలని అమెరికా ఒకవైపు ఒత్తిడి చేస్తోందని, మరోవైపు అణు సామర్థ్య వ్యూహాత్మక బాంబర్లు ఉన్న రష్యా వైమానిక స్థావరాలు లక్ష్యం చేసుకొని ఉక్రెయిన్ డ్రోన్ దాడులకు నాటో కూటమి దేశాలు సహకరిస్తున్నాయని విమర్శించారు. అత్యాధునికమైన ఆ డ్రోన్లను నాటో నిపుణుల సహకారంతోనే ఉక్రెయిన్ ప్రయోగిస్తోందని తెలిపారు. ఇంతా చేసి వారిప్పుడు తమ రక్షణ స్థావరాల్లో తనిఖీలు చేయాలనుకోవడం ప్రస్తుత పరిస్థితుల్లో వెర్రితనం అని పుతిన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. న్యూ స్టార్ట్‌లో తన జోక్యాన్ని మాత్రమే రష్యా సస్పెండ్ చేసుకుంటోందని, మొత్తం ఒప్పందాన్ని విరమించుకోవడం లేదని పుతిన్ స్పష్టం చేశారు. న్యూ స్టార్ట్ ఒప్పందం అనేది 2010లో అప్పటి అమెరికా అధ్యక్షులు బరాక్ ఒబామా, నాటి రష్యా అధ్యక్షులు డిమిత్రీ మెద్వెదేవ్ సంతకాలు చేయడంతో అమల్లోకి వచ్చింది. ఈ ఒప్పందం ప్రకారం అమెరికా, రష్యా ఇరు దేశాలూ తమతమ అణ్వాయుధ స్థావారాలను 1500కు మించి మోహరింపజేయరాదని, అలాగే 700కు మించి క్షిపణులు కానీ, లేదా బాంబర్లను కానీ మోపరింపజేయరాదు. సందేహం కలిగినప్పుడు పరస్పరం తనిఖీలు చేసుకునే అధికారాన్ని కూడా ఈ ఒప్పందం కల్పిస్తోంది. వాస్తవానికి 2021 ఫిబ్రవరితోనే ఈ ఒప్పందానికి కాలం చెల్లింపోవాల్సివుండగా..దానిని మరో ఐదేళ్లకు పొడిగిస్తూ ఇరుదేశాలు సంతకాలు చేశాయి. అయితే న్యూస్టార్ట్ కింద జరిపే తనిఖీలను రష్యా, అమెరికా కోవిడ్ మహమ్మారి సమయంలో సస్పెండ్ చేసుకున్నాయి. దీంతో ఒప్పందంపై నీలి నీడలు అలుముకున్నాయి. ఒప్పందం ఉనికిపైనే అనుమానాలు తలెత్తిన నేపథ్యంతో తాము తనిఖీలకు అనుమతించబోమని రష్యా ఇదివరకే స్పష్టీకరించింది.

12 మంది ప్రతిపక్షాల ఎంపీలపై విచారణ

- ప్రివిలేజ్ కమిటీకి రాజ్యసభ చైర్మన్ ఆదేశం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

12 మంది ప్రతిపక్షాల ఎంపిలపై విచారణ రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ ఆదేశించారు. సభా కార్యక్రమాలకు అంతరాయం కల్గించిన 12 మంది ప్రతిపక్ష పార్టీల ఎంపిలపై విచారణ చేయాలని పార్లమెంటరీ ప్రివిలేజ్ కమిటీని ఆదేశించారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో సభా హక్కులను ఉల్లంఘించారనే ఆరోపణలపై దర్యాప్తు చేసి నివేదికను సమర్పించాలని సూచించారు. పార్లమెంటు తొలి విడత బడ్జెట్ సమావేశాలు ఇటీవల ముగిశాయి. ఈ సమావేశాల్లో రాజ్యసభలో అదానీ కంపెనీ వ్యవహారంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి) వేయాలని ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఎంపిలు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సభా కార్యక్రమాలకు అడ్డుకున్నారు. దీంతో ఈ అంశంపై పార్లమెంటరీ ప్రివిలేజ్ కమిటీని విచారణ చేయాలని రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ ఆదేశించారు. మొత్తం12 మంది ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఎంపిల్లో తొమ్మిది మంది కాంగ్రెస్‌కు చెందినవారు కాగా, మిగిలిన ముగ్గురు ఎంపిలు ఆమాద్మీ పార్టీకి చెందినవారు. పార్లమెంటరీ ప్రివిలేజ్ కమిటీకి సిఫారసు చేసిన వారిలో కాంగ్రెస్ ఎంపిలు శక్తి సిన్హా గోయల్, నార్ బాయ్, సయ్యద్ నాసిర్ హుస్సేన్, కుమార్ కేత్కర్, ప్రతాప్ గర్హి, ఎల్ హనుమంతయ్య, పూలో దేవి నేతమ్, మాథర్ హిషామ్ , రంజిత్ రంజన్ ఉండగా, ఆప్ ఎంపిలు సంజయ్ సింగ్ , సుశీల్ కుమార్ గుప్తా, సందీప్ కుమార్ పాఠక్ ఉన్నారు.

లోక్‌సభలో శివసేన కార్యాలయం షిండే గ్రూప్ స్వాధీనం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

పార్లమెంటు హౌస్‌లోని శివసేన కార్యాలయాన్ని ఏక్‌నాథ్ షిండే గ్రూపు కైవసం చేసుకుంది. ఈ మేరకు లోక్‌సభ సెక్రటేరియట్ ఒక అధికారిక ప్రకటనను విడుదల చేసింది. లోక్‌సభలోని 128వ నెంబర్ గదిని ఏక్‌నాథ్ షిండే క్యాంప్‌కు కేటాయించారు. మహారాష్ట్ర లెజిస్లేటివ్ బిల్డింగ్‌లోని పార్టీ కార్యాలయాన్ని షిండే గ్రూపు తమ అధీనంలోకి తీసుకున్న మరుసటి రోజే ఈ తాజా పరిణామం చోటుచేసుకుంది. లెజిస్లేటివ్ బిల్డింగ్‌లోని పార్టీ కార్యాలయం ఇప్పటి వరకూ శివసేన అధ్యక్షుడు ఉద్ధవ్ థాకరే చేతిలో ఉండేది. శివసేన పార్టీ పేరుతో పాటు 'విల్లు-బాణం' గుర్తును శివసేన తిరుగుబాటు నేత ఏక్‌నాథ్ షిండే గ్రూపు పరం చేస్తూ ఎన్నికల కమిషన్ గత శుక్రవారం నిర్ణయం తీసుకుంది. ఇసి నిర్ణయాన్ని మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ థాకరే సుప్రీంకోర్టులో సవాలు చేశారు. కేసును అత్యవసరంగా విచారించాలని ఉద్ధవ్ తరపు న్యాయవాది అత్యున్నత న్యాయస్థానానికి విజ్ఞప్తి చేశారు. దీనిపై బుధవారం మధ్యాహ్నం 3.30 గంటలకు సుప్రీంకోర్టు విచారణ చేపట్టనుంది. ఉద్ధవ్ గ్రూపు తమ పిటిషన్‌లో మధ్యంతర ఉపశమనంగా ఇసి ఉత్తర్వుపై స్టే విధించాలని కోరింది. తటస్థ మధ్యవర్తిగా తన బాధ్యతను నిర్వర్తించడంలో ఇసి విఫలమైందని శివసేన (ఉద్ధవ్ ఠాక్రే) ఆరోపించింది. రాజ్యాంగ హోదాను దెబ్బతీసే విధంగా ఇసి వ్యవహరించిందని పేర్కొంది.

ప్రధాన ప్రతిపక్ష పార్టీకి చెందిన వార్తాపత్రికపై బంగ్లాదేశ్ నిషేధం

న్యూఢిల్లీ : వార్తాపత్రిక నిబంధనలను ఉల్లంఘించారంటూ ప్రధాన ప్రతిపక్ష పార్టీకి చెందిన ప్రముఖ పత్రిక 'దైనిక్ దిన్‌కాల్'పై బంగ్లాదేశ్ ప్రభుత్వం నిషేధం విధించింది. దీంతో బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ మానసపుత్రిక ముద్రణ నిలిచిపోయిందని స్థానిక మీడియా తెలిపింది. ప్రభుత్వ ఆంక్షలతో వందలాది మంది జర్నలిస్టులు, ప్రెస్ కార్మికులతో మూడు దశాబ్దాలుగా నడుస్తున్న పత్రిక మూగపోయిందని పేర్కొంది. అలాగే బిఎన్‌పి కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయించడంతో పాటు అరెస్టులు చేసినట్లు వివరించింది. గతేడాది డిసెంబర్‌లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన మూసివేత ఆదేశాలను బంగ్లాదేశ్ ప్రెస్ కౌన్సిల్ కూడా ఆదివారం సమర్థిస్తున్నట్లు తెలిపింది. ఈ మేరకు ఓ ప్రకటనను విడుదల చేసింది. దేశంలోని ముద్రణ, ప్రచురణ చట్టాలను ఉల్లంఘించినందున వార్తాపత్రిక ముద్రణ అనుమతిని రద్దు చేసినట్లు ఆ ప్రకటనలో తెలిపింది. బిఎన్‌పి యాక్టింగ్ చీఫ్, పేపర్ పబ్లిషర్ తారిక్ రెహమాన్ తన బాధ్యతలను మరెవరికీ అప్పగించకుండా విదేశాలకు వెళ్లడంతో ఆయనను నిందితుడిగా నిర్ధారిస్తున్నట్లు కౌన్సిల్ పేర్కొంది.

కారకల్‌తో ఐకామ్ భాగస్వామ్యం

- "టెక్నాలజీ బదిలీ" ఒప్పందం
- రక్షణ దళాలకు ఆయుధాల తయారీ

హైదరాబాద్ : రక్షణ, సైనిక దళాలకు అవసరమైన అధునాతన ఆయుధాల తయారీ, సరఫరాలో ప్రపంచస్థాయి గుర్తింపు కలిగిన కారకల్ ఇంటర్నేషనల్ సంస్థతో సాంకేతికత బదిలీ ఒప్పందం కుదుర్చుకున్నట్లు హైదరాబాద్‌కు చెందిన ఐకామ్ సంస్థ వెల్లడించింది. మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (ఎంఇఐఎల్) గ్రూపునకు చెందిన ఐకామ్ సంస్థ భారత రక్షణ రంగానికి అవసరమైన ఆయుధాల తయారీలో భాగస్వామిగా ఉంటుందని పేర్కొంది. రక్షణ రంగ ఆయుధాల తయారీ భాగస్వామ్యంలో తొలిసారి టెక్నాలజీ బదిలీ కోసం యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ) కేంద్రంగా పని చేస్తున్న ఇడిజిఇ భాగస్వామ్య సంస్థ కారకల్‌తో మంగళవారం ఐకామ్ "భాగస్వామ్యం - లైసెన్సింగ్" ఒప్పందంపై సంతకం చేసింది. మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ ప్రోత్సాహకాల్లో భాగంగా హైదరాబాద్ శివారులోని తన యూనిట్‌లో కారకల్ టెక్నాలజీతో చిన్నపాటి ఆయుధాలను తయారు చేసి, భారతీయ మార్కెట్ అవసరాలకు సరఫరా చేయనున్నట్లు ఐకామ్ తెలిపింది. "భారత రక్షణ పరిశ్రమ సార్వభౌమత్వ అభివృద్ధిలో ఈ సాంకేతిక ఒప్పందం కొత్త అధ్యాయంగా చెప్పవచ్చు. భారత రక్షణ రంగాన్ని స్వయం సమృద్ధి చేయడానికి, దేశ రక్షణ ఆశయాలకు సహాయం చేయడానికి కారకల్ టెక్నాలజీ ఒప్పందం ఎంతో దోహదపడుతుంది" అని ఐకామ్ మేనేజింగ్ డైరెక్టర్ పి సుమంత్ పేర్కొన్నారు.. కారకాల్ ఇఎఫ్ పిస్టల్, ఆధునిక సిఎంపి 9 సబ్‌మెషిన్ గన్, సిఎఆర్ 814, సిఎఆర్ 816, సిఎఆర్ 817 టాక్టికల్ రైఫిల్స్, సిఎఆర్ 817 డిఎంఆర్ టాక్టికల్ స్నిపర్ రైఫిల్, కారకల్ సిఎస్ఆర్ 338, సిఎస్ఆర్ 308 బోల్ట్ యాక్షన్ స్నిపర్ రైఫిల్స్, సిఎస్ఎ 338 సెమీ ఆటోమేటిక్ స్నిపర్ రైఫిల్ ఆయుధాలన్నీ ఇకపై ఐకామ్‌లోనే తయారు కానున్నాయని ఆ సంస్థ తెలిపింది.

ఢిల్లీలో బైక్ ట్యాక్సీలపై నిషేధం

న్యూఢిల్లీ : ద్విచక్ర వాహన ట్యాక్సీలను రద్దు చేస్తూ ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఓలా, ఉబెర్, ర్యాపిడో తదితర క్యాబ్ అగ్రిగేటర్లు నాన్ ట్రాన్స్‌పోర్ట్ కేటగిరీకి చెందిన వాహనాలను ట్యాక్సీల కోసం వినియోగిస్తుండడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఢిల్లీ రవాణ శాఖ మంగళవారం స్పష్టం చేసింది. ద్విచక్ర వాహనాలను ట్యాక్సీల కోసం వాడటం మోటారు వాహనాల చట్టం 1988ను ఉల్లంఘించడమే అవుతుందని పేర్కొంది. తక్షణమే తమ ఆదేశాలు అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది. ఆదేశాలను ఉల్లంఘిస్తే రూ.10వేల జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా విధిస్తామని హెచ్చరించింది. డ్రైవింగ్ లైసెన్సును మూడేళ్ల పాటు సస్పెండ్ చేస్తామని తెలిపింది.

నెక్స్ట్ వేవ్‌కు రూ.275 కోట్ల నిధులు

హైదరాబాద్ : నగర కేంద్రంగా పనిచేస్తున్న ఎడ్‌టెక్ సంస్థ నెక్స్ట్ వేవ్ తాజా ఫండింగ్ రౌండ్‌లో రూ.275 కోట్ల నిధులను సమీకరించినట్లు తెలిపింది. ఈ రౌండ్‌కి అంతర్జాతీయ ప్రయివేటు ఈక్విటీ సంస్థ గ్రేటర్ పసిఫిక్ క్యాపిటల్ (జిపిసి) నేతృత్వం వహించిందని పేర్కొంది. ప్రస్తుత వెంచర్ ఇన్వెస్టర్ ఓరియోస్ వెంచర్ పార్టనర్స్ సైతం ఈ రౌండ్‌లో పాల్గొందని తెలిపింది. తెలుగు విద్యార్థులు నెక్స్ట్ వేవ్‌ను రూపొందించారు. అధునిక టెక్నలాజీ కెరీర్స్‌కు అభ్యర్థులను సిద్ధం చేసే భారతదేశపు అతి పెద్ద అన్‌లైన్ ఎంప్లాయిబిలిటీ ఫ్లాట్‌ఫాంను ఏర్పాటు చేస్తున్నారు. గత రెండేళ్లలో అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న స్టార్టప్స్ మొదలుకొని ఫార్చ్యూన్ 500 సంస్థల వరకు 1250కు పైగా కంపెనీలు తమ విద్యార్థులను నియమించుకున్నాయని ఆ సంస్థ సిఇఒ, ఫౌండర్ రాహుల్ అత్తులూరి పేర్కొన్నారు.

పోకో సి 55 ఆవిష్కరణ

న్యూఢిల్లీ : మొబైల్ తయారీ కంపెనీ పోకో తన సి-సిరీస్‌లో కొత్త సి55ని ఆవిష్కరించింది. 50 ఎంపి కెమెరా, ముందువైపు 5 ఎంపి కెమెరా, లెదర్ స్టిచ్ ఫినిషింగ్, ఫాస్ట్‌ఛార్జింగ్ సదుపాయం, ఫింగర్‌ప్రింట్, స్కానర్ తదితర ఫీచర్లతో ఈ ఫోన్‌ను ఆవిష్కరించింది. రెండు వేరియంట్లల్లో దీన్ని విడుదల చేసింది. 4జిబి, 64జిబి వేరియంట్ ధరను రూ.9,499గా, 6జిబి, 128జిబి వేరియింట్ ధరను రూ.10,999గా నిర్ణయించింది. ఫిబ్రవరి 28 నుంచి ఫ్లిప్‌కార్ట్, పోకో వెబ్‌సైట్లలో అమ్మకాలు ప్రారంభమవుతాయని వెల్లడించింది. పలు కార్డులపై ఆఫర్లను అందిస్తున్నట్లు పేర్కొంది.

అప్పుల ఊబిలో గుజరాత్ రైతు

- ప్రతి రైతు కుటుంబానికి సగటున రూ.56వేల అప్పు
- బీహార్‌లో.. రూ.23వేలు.. ఛత్తీస్‌గఢ్‌లో రూ.21వేలు
- 40లక్షల కుటుంబాలకు వ్యవసాయమే ఉపాధి
- ఆదాయం కాదు..అప్పులు రెండింతలయ్యాయి : నిపుణులు



న్యూఢిల్లీ : మిగతా రాష్ట్రాలతో పోల్చితే గుజరాత్ రైతాంగం అత్యంత దయనీయ పరిస్థితిలో ఉందని కేంద్రం విడుదల చేసిన తాజా గణాంకాలు చెబుతున్నాయి. అత్యంత వెనుకబడిన రాష్ట్రాలుగా భావించే బీహార్, ప.బెంగాల్, ఒడిషా, ఛత్తీస్‌గఢ్, ఉత్తరాఖండ్..తదితర రాష్ట్రాలు..గుజరాత్ కన్నా మెరుగ్గా ఉన్నాయి. కేంద్ర వ్యవసాయ శాఖ ఇటీవల విడుదల చేసిన 2021-22 నివేదిక ప్రకారం, గుజరాత్‌లో 66 లక్షలా 2 వేలా 700 వ్యవసాయ కుటుంబాలు న్నాయి. ఇందులో 40 లక్షలా 36 వేల 900 కుటుంబాలకు వ్యవసాయ పనులే ఆధారం. రాష్ట్ర జనాభాలో 61శాతం కుటుంబాలకు వ్యవసాయమే ఉపాధి చూపుతోంది. రైతు కుటుంబాలు కలిగివున్న సగటు భూమి కేవలం 1.4 ఎకరాలు. సగటు భూమి విషయంలో గుజరాత్ దేశంలో 10వ స్థానంలో ఉంది. రాష్ట్రంలో ప్రతి రైతు కుటుంబంపై రూ.56,568 అప్పు ఉంది. ఇదే విషయమై బీహార్‌లో సగటు అప్పు రూ.23వేలు, ప.బెంగాల్‌లో రూ.26వేలు, ఒడిషాలో రూ.32వేలు, ఛత్తీస్‌గఢ్‌లో 21వేలు, ఉత్తరాఖండ్‌లో రూ.48వేలుగా ఉందని నివేదిక తెలిపింది.

ఆదాయంలోనూ బీహార్, ప.బెంగాల్, ఒడిషా, ఛత్తీస్‌గఢ్, ఉత్తరాఖండ్‌లకన్నా గుజరాత్ ఎంతగానో వెనుకపడింది. సగటున ఒక రైతు కుటుంబానికి వస్తున్న పంట ఉత్పత్తి ఆదాయం రూ.4318. పశువుల పెంపకంపై రూ.3477, కూలి పనులతో రూ.4415, భూమిపై కౌలు ఆదాయం రూ.53..మొత్తం సగటు నెల ఆదాయం రూ.12,631గా ఉందని నివేదిక పేర్కొంది. రాష్ట్రంలో రైతాంగం పరిస్థితి ఇంత దయనీయంగా ఉంటే, అధికార బీజేపీ చెప్పేది మరోలా ఉంది. వ్యవసాయరంగంలో దేశానికి నాయకత్వం వహించే స్థాయిలో గుజరాత్ ఉందని బీజేపీ ప్రభుత్వం చెప్పుకుంటోంది.

అప్పులు రెండింతలు : హేమంత్ షా, ఆర్థికవేత్త

రైతుల అప్పుల్లో పెరుగుదలను గమనిస్తే, వారు ఎంతటి సమస్యల్లో ఉన్నారన్నది అర్థమవుతోంది. పెరిగిన అప్పులకు అనుగుణంగా వారి ఆదాయం పెరగలేదు. రైతు ఆదాయం రెట్టింపు చేస్తామని ప్రస్తుత పాలకులు ఎన్నో వాగ్దానాలు చేశారు. తాజా డాటా ప్రకారం రైతు రుణాలు రెండింతలు అయ్యాయి. రైతులు, వ్యవసాయ కూలీల ఆత్మహత్యలకు అప్పులే ప్రధాన కారణం.

భారీగా పెరిగిన సాగు వ్యయం : రాజేంద్ర ఖిమానీ, వైస్ ఛాన్సలర్, గుజరాత్ విద్యాపీఠ్

పంట సాగు వ్యయం విపరీతంగా పెరిగింది. దీనికి అనుగుణంగా పంట చేతికొచ్చాక..వాటికి కనీస మద్దతు ధర లభించటం లేదు. దాంతో రైతు తీవ్రంగా నష్టపోతున్నాడు. అప్పుల్లో కూరుకుపోతున్నాడు. ఇన్‌పుట్ ధరలు గత మూడేండ్లలో 60శాతం పెరిగాయి. పంట ఉత్పత్తి ధరలు కనీసం 30శాతం కూడా పెరగలేదు. సాగు ఖర్చులు, పంట అమ్మకం ధరకు మధ్య తేడా చాలా ఎక్కువగా ఉంది. ఆహార పంటలు (వరి, గోధుమ, పప్పుదినుసులు) కాకుండా వాణిజ్య పంటలైన పత్తి, పొగాకు, కాఫీ, నూనె గింజలు, చెరుకు సాగు చేయటానికి రైతులు ఆసక్తి చూపుతున్నారు. మార్కెట్ శక్తులు వ్యవసాయరంగాన్ని శాసించటం మొదలైంది. రైతుల అప్పులు పెరగటానికి ఇది కూడా ఒక కారణం.

గతంలో తీసుకున్నవి తీర్చలేకపోతున్నాం : రమేష్ పటేల్, దక్షిణ గుజరాత్‌కు చెందిన రైతు

ఎరవుల ధరలు పెరిగాయి. విత్తనాల ధరలు రెండింతలు అయ్యాయి. వ్యవసాయ యంత్రాలు, ట్రాక్టర్లకు వినియోగించే డీజిల్ ధర విపరీతంగా పెరిగింది. ఇన్‌పుట్ ఖర్చులు భారీగా పెరగటంతో రైతుల ఆదాయం తగ్గింది. గతంలో తీసుకున్న అప్పులు తీర్చడానికే రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు.

సాగు రుణాలు రూ.96,963 కోట్లు

పార్లమెంట్‌కు సమర్పించిన డాటా ప్రకారం, గుజరాత్‌లో వ్యవసాయ రుణాలు 2019-20లో రూ.73,228 కోట్లు. 2021-22 నాటికి రూ.96,963 కోట్లకు చేరుకున్నాయి. రెండేండ్లలో క్రెడిట్ ప్రోగ్రాం కింద రుణాల పరిమాణం 45శాతం పెరిగింది. ఒక్కో బ్యాంక్ ఖాతాలో రుణం రూ.1.7 లక్షల నుంచి రూ.2.48లక్షలకు చేరుకుంది.

మీకోసం

వంటగదిలో ఉపయోగించే నాప్‌కిన్లకు పొరపాటున మంట అంటుకుంటే దానిపై ఉప్పు చల్లితే ఆరిపోతుంది.

జీవన సౌరభం

కాలం విలువను గ్రహించని వాడు జీవితం విలువను అర్థం చేసుకోలేడు.

చదువు



అనగనగా ఒక ఊరు. పేరు ప్రేమాపురం. ఆ ఊరిలో ఒక పేద కుటుంబం. రత్తయ్య, జగ్గమ్మ సంతానంగా ఒక కొడుకు మధు, కూతురు కల్పన. ఆమెకు చదువుకోవాలని కోరిక ఉండేది. కానీ వాళ్ళ నాన్న ఆమెను చదివించకూడదని అనుకున్నాడు. కొడుకును మాత్రమే చదివించాలని అనుకున్నాడు. కానీ కల్పన ఎలాగైనా చదువు కోవాలనే పట్టుదలతో ఉండేది. తన వయస్సు గల పిల్లలందరూ బడికి పోతూ, తాను చదవలేకపోతున్నందుకు బాధ పడేది. వాళ్ళు బడి నుంచి తిరిగి ఇంటికి వచ్చే సమయానికి కల్పన, వాళ్ళ నాన్నకు తెలియకుండా పిల్లల దగ్గరకు వెళ్లి చదువుకునేది.

కల్పనకు చదువు మీద ఉన్న ఆసక్తిని ఆ ఊరి పాఠశాల ఉపాధ్యాయుడు గమనించాడు. మరుసటి రోజు కల్పన ఇంటికి వెళ్ళాడు. వాళ్ళ నాన్నతో కల్పన చదువు పట్ల ఉన్న ఆసక్తి గురించి చెప్పాడు. కల్పనను బడికి పంపించమని కోరాడు. ఆయన దానికి కుదరదన్నాడు. రత్తయ్యకు అర్థమయ్యేటట్లుగా చదువు యొక్క ప్రాముఖ్యతను వివరించాడు. దాంతో ఆయన సరే అన్నాడు. ఆ మాటను విన్న కల్పన చాలా సంతోషపడింది. ఎప్పుడు తెల్లారుతుందా! అని ఎదురు చూసింది. అలా చూస్తుండగా కోడి కూసింది. కల్పన లేచి బడికి తయారైంది. తను ఆరోజు తన వీధిలో పిల్లలతో కలిసి పాఠశాలకు వెళ్ళింది. అలా ప్రతి రోజూ పాఠశాలకు సెలవు పెట్టకుండా వెళ్లేది. అలా కొంత కాలం గడిచింది. బడికి వెళ్ళిన కొన్నాళ్ళకే కల్పన పెద్దమనిషి (రజస్వల) అయ్యింది. అలా జరగడంతో మళ్ళీ వాళ్ళ నాన్న మనసు మారిపోయింది. కల్పనను బడి మానేయమని చెప్పాడు. పెళ్లి సంబంధాలు చూశాడు. తనకు నచ్చిన వ్యక్తిని చూసి పెళ్లి చేశాడు. నాన్న మాటకు ఎదురు చెప్పలేక పెళ్లి చేసుకుంది. కొంత కాలం తర్వాత కల్పనకు ఒక అమ్మాయి పుట్టింది. ఆ అమ్మాయిని తనలా కాకుండా బాగా చదివించాలనుకుంది. కానీ కల్పన భర్త, అత్తయ్య, మామయ్య కుతుర్ని చదివించకూడదని అనుకున్నారు. కానీ కల్పన మాత్రం వాళ్ళతో గొడవపడి మరీ తన కుతుర్ని చదివించింది.

ఆమె బాగా చదువుకుని కలెక్టర్ అయ్యింది. తనవల్ల కాలేని పనిని తన కూతురి రూపంలో సాధించడంతో కల్పన ఎంతో సంతోషించింది. అలా చదువుపట్ల కల్పన తన కోరికను నెరవేర్చుకుంది. ఇక మనం కూడా రత్తయ్యలా కాకుండా, కల్పనలాగా ఆలోచించాలి.

- గంధవరపు పల్లవి కలాం
8వ తరగతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బొద్దాం,
93918 14366

నేను గీసిన బొమ్మ

- భోగతి. సుకుమార్ ప్రకాష్ రెడ్డి.
4వ తరగతి,
శ్రీవాణి స్మార్ట్ స్కూలు,
పుట్లూరు,
అనంతపురం జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

ఆపన్నులకు ఆదరువు



కరోనా వల్ల ఎంతోమంది కుటుంబ సభ్యులు తమ ఆత్మీయులను కోల్పోయారు. కుటుంబ ఆధారం లేక దీనస్థితిలో బతుకులు ఈడుస్తున్నారు. ఆర్థికంగా చితికిపోయిన బతుకులెన్నో. ఈ నేపథ్యంలో కాకినాడకు చెందిన సుంకర సుధీర్ అనాథలైన పిల్లల్ని, వయోభారంలో రోగాలతో బాధపడుతున్న వృద్ధులను దత్తత తీసుకున్నారు. 'సేవ్ ది పీపుల్ ఛారిటబుల్' ట్రస్టు ద్వారా సేవలందిస్తున్నారు. అనాథలైన పిల్లలను చేరదీసి చదివిస్తున్నారు. నిరుపేదలకు నిత్యావసర సరుకులు అందించి కడుపు నింపుతున్నారు. వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఒకరితో మొదలైన ఈ సంస్థ ప్రస్తుతం వంద మంది సభ్యులతో ముందుకు వెళుతోంది.

కరోనా వైరస్, లాక్‌డౌన్ ప్రతి ఒక్క కుటుంబాన్ని ప్రభావితం చేశాయి. అప్పుడే ఎంతో మంది దాతలు ముందుకు వచ్చి సరుకులు, కూరగాయలు, మందులు అందించారు. ఆ సమయంలో కాకినాడలో జరిగిన సేవా కార్యక్రమంలో సుంకర సుధీర్ కూడా భాగస్వామ్యం అయ్యాడు. అయితే ఆ సమయంలో మురికివాడలో నివసిస్తున్న వృద్ధులను చూసి చలించిపోయాడు. వారికి ఎటువంటి ఆధారం లేదని తెలుసుకుని.. వారికి రోజూ రెండు పుటలా అన్నం అందించాడు. లాక్‌డౌన్ ఎత్తివేశాక చాలామంది సేవా కార్యక్రమాలు నిలిపివేశారు. సుధీర్ మాత్రం వాటిని కొనసాగించాలని నిర్ణయించుకున్నాడు. రాష్ట్రంలో తల్లితండ్రులను కోల్పోయిన పిల్లలను చేరదీశాడు. ప్రతిభ ఉండి ఆర్థికంగా వెనుకబడిన వాళ్ళని, చదువులో ముందంజలో ఉన్న విద్యార్థులకు చదువుకునేందుకు సహకరిస్తున్నారు. మొత్తం 24 మంది పిల్లలను దత్తత తీసుకుని చదివిస్తున్నాడు.

డిగ్రీ వరకు చదువుకున్న సుధీర్ ఓ ప్రయివేటు ఆఫీసులో అడ్మినిస్ట్రేటర్‌గా పనిచేస్తున్నాడు. చిన్నతనం నుంచి సమాజ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవాడు. అదే వొరవడిని పెద్దాయ్యాక కూడా కొనసాగిస్తున్నాడు. ఈ లక్షణమే తనను ఎంతో మంది దాతలను దగ్గర చేసింది. ఎంతోమంది స్నేహితులూ, వైద్యులు, నర్సులు తమ వంతు సహాయం అందిస్తున్నారు. అందరి తోడ్పాటుతో 2019లో 'సేవ్ ది పీపుల్ ఛారిటబుల్' ట్రస్ట్ స్థాపించారు.

విశాఖపట్నంకి చెందిన గౌతమ్ కృష్ణ మూడో తరగతి చదువుతున్నాడు. ఇటీవలే తండ్రి గుండెపోటుతో చనిపోయాడు. స్కూలు ఫీజు కట్టలేని పరిస్థితి. ట్రస్ట్ సభ్యులైన ధర్మేంద్ర ఆ విద్యార్థి చదువు బాధ్యత తీసుకున్నారు. విశాఖపట్నానికి చెందిన మరో విద్యార్థి బి.అశిష్ కృష్ణ ఒకటో తరగతి చదువుతున్నాడు. కరోనా సమయంలో తండ్రి చనిపోయాడు. ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడుతుందని ట్రస్టు సభ్యులు తెలుసుకున్నారు. ఆశిష్ చదువుకు అయ్యే పూర్తి బాధ్యత తీసుకున్నారు. కాకినాడకు చెందిన సిద్ధార్థ ఐదవ తరగతి చదువుతున్నాడు. తండ్రి రెండేళ్ల క్రితం చనిపోయాడు. తల్లి వీరమణి ఇద్దరు పిల్లల్ని పోషించేందుకు కష్టపడుతుందని, ఇంటి అద్దె కట్టలేని స్థితిలో ఉన్నారని సభ్యులు తెలుసుకున్నారు. ఒక బాబు చదువుకు అయ్యే ఖర్చును ట్రస్టు భరిస్తుంది. కరప మండలం కురుపెల్ల బావారం గ్రామానికి చెందిన సత్యరూప్ కరోనాలో తండ్రిని కోల్పోయాడు. ఆ బాబుకు స్కూలు ఫీజు కట్టి, పుస్తకాలు అందిస్తున్నారు. కాకినాడ డెయిరీ ఫాం ప్రాంతానికి చెందిన కె నాగలక్ష్మి కుటుంబ సమస్యలతో ఆత్మహత్యకు పాల్పడగా, ఆమె ఇద్దరు పిల్లలు అమ్మమ్మ లోవ లక్ష్మి సంరక్షణలో పెరుగుతున్నారు. ఆ పిల్లలను ట్రస్టు సభ్యులే చదివిస్తున్నారు.

ఆర్.రాజరాజేశ్వరి

బి.అశిష్ కృష్ణ

రామచంద్రపురానికి చెందిన ఆర్.రాజరాజేశ్వరి పదవ తరగతిలో మంచి గ్రేడ్ సాధించి.. ట్రిపుల్ ఐటీలో సీట్ సంపాదించింది. తండ్రి ప్రైవేట్ బస్సు కండక్టర్‌గా పనిచేస్తున్న సమయంలో ఈమె చదువుకు ఫీజు రియంబర్స్మెంట్ వర్తించేది. తండ్రికి ఏపీఎస్సీ ఆర్టీసీలో ఉద్యోగం రావడంతో ఫీజు రియంబర్స్మెంట్ ఆగిపోయింది. ఏడాది క్రితం తండ్రి అనారోగ్యంతో చనిపోవడంతో కుటుంబం కుదేలైంది. దీంతో అటు ఫీజు రీయింబర్స్మెంట్ అందక ఇటు తండ్రి లేక ఆమె చదువు ఆగిపోయింది. తల్లి గత నెలలో డెంగ్యూ జ్వరంతో మరణించింది. అనాథ అయిన రాజేశ్వరిని ట్రస్టు సభ్యులు ధైర్యం చెప్పారు. ఆమె అవసరాలు తీరుస్తూ, ఆమెను చదివిస్తున్నారు. సుధీర్ తల్లి సుంకర సాయి, రాజ రాజేశ్వరికి నిత్యం ఫోన్‌లో అందుబాటులో ఉంటారు. బాగోగులు కనుక్కుంటూ ఉంటారు.

విద్యార్థులకు అవగాహన

సంస్థ సభ్యుల, స్నేహితుల సహకారంతో అనేక సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగుతున్నాయి. డాక్టర్లు, నర్సింగ్ విద్యార్థుల సహకారంతో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, ఆరోగ్యంపై అవగహన కల్పిస్తున్నారు. పాఠశాలల్లో విద్యార్థినులకు గుడ్ టచ్ బాడ్ టచ్, యువతకు ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారిని రక్షించేందుకు సీపీఆర్ ఎలా చేయాలో అవగాహన కల్పిస్తున్నారు. కెరీర్ ఇంపార్టెన్స్, కార్పొరేట్ కమ్యూనికేషన్, ఉమెన్ ఎంపవర్‌మెంట్, టైమ్‌మేనేజ్‌మెంట్, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, ఎర్లీ మ్యారెజెస్... వంటి అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు.

నిరుపేదలను గుర్తించి

నడవలేని స్థితిలో ఉండి, తమ పని తాము చేసుకోలేని వద్ధులను, 50 పేద కుటుంబాలను సంస్థలోని కొంతమంది సభ్యులు దత్తత తీసుకుని ప్రతినెలా నిత్యావసరాలను అందిస్తున్నారు. ఆసుపత్రికి కూడా రాలేని వారి ఇంటికి వైద్యులను తీసుకెళ్లి వైద్యం చేయిస్తున్నారు. అవసరమైన మందులను కొని ఇస్తున్నారు. పిఠాపురానికి చెందిన దొడ్డి లక్ష్మికి పదేళ్ల క్రితం భర్త, ముగ్గురు కొడుకులు చనిపోయారు. లక్ష్మి ఒంటరిగా పూరి గుడిసెలో ఉంటుంది. అడుగు తీసి అడుగు వేయలేకపోతున్న ఆమెకు ఫించన్ కూడా అందడం లేదు. ఇప్పుడు ట్రస్ట్ సభ్యులు సరుకులు అందిస్తున్నారు. కాకినాడకు చెందిన సింహాచలంకు పిల్లలు లేరు. నాలుగేళ్ల గా ఆమె మంచానికే పరిమితమైంది. సుధీర్ స్వంత తల్లిలా భావించి రోజూ ఆమె యోగక్షేమాలు చూస్తున్నాడు. ట్రస్టు సభ్యులు ప్రతినెలా నిత్యావసర సరుకులు అందజేస్తున్నారు. ఎల్విన్ పేటలో ఉన్న లక్ష్మి కుటుంబం ఆర్థిక పరిస్థితి వల్ల చితికిపోయింది. కొన్నాళ్ల క్రితం భర్త చనిపోవడంతో ఒంటరిగా జీవిస్తుంది. పని చేసుకోలేని స్థితిలో ఆమెను రెండేళ్ల క్రితం ట్రస్టు సభ్యులు ఆదరించారు. ప్రతినెలా నిత్యవసర సరుకులు అందజేస్తున్నారు.

కడుపున పుట్టిన బిడ్డలే తల్లిదండ్రులను చూడని ఈ రోజుల్లో సుధీర్ ఇంతమందికి కొడకయ్యాడు. అనాథ పిల్లలకు అన్నయ్యాడు. సుధీర్ చేస్తున్న సేవా కార్యక్రమాలను చూసి నగరంలో పెద్దలు, అధికారులు శభాష్ సుధీర్ అంటున్నారు.

- పద్మావతి

'దాదా సాహెబ్ ఫాల్కే' అవార్డులు

భారతీయ చలన చిత్ర పరిశ్రమలో ప్రతిష్టాత్మకంగా భావించే 'దాదా సాహెబ్ ఫాల్కే ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ కార్యక్రమం తాజాగా జరిగింది. ముంబయిలో జరిగిన ఈ వేడుకకు బాలీవుడ్ సినీ తారలు హాజరయ్యారు. ఈ వేడుకలో 'ఆర్ఆర్ఆర్' ఫిల్మ్ ఆఫ్ ది ఇయర్ అవార్డును సొంతం చేసుకుంది. 'కాంతారా'లో నటనకు గానూ రిషబ్‌శెట్టి మోస్ట్ ప్రామిసింగ్ యాక్టర్ అవార్డును దక్కించుకున్నారు. ఉత్తమ నటుడిగా రణ్‌బీర్ కపూర్ (బ్రహ్మాస్త్ర-1), ఉత్తమనటిగా అలియాభట్ (గంగూబాయి కాఠియావాడి) చిత్రాలకు పురస్కారాలను అందుకున్నారు. ఉత్తమ చిత్రంగా 'ది కశ్మీర్‌ఫైల్స్', చిత్ర పరిశ్రమకు అత్యుత్తమ సేవలందించినందుకుగానూ 2023 సంవత్సరానికి దాదా సాహెబ్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ అవార్డును రేఖ అందుకున్నారు.

జ్యోతిష్యాన్ని నమ్మి సినిమాలు తీయొద్దు..

'సినిమా తీయాలని భావించే కొత్త నిర్మాత ముందుగా సినిమా అంటే ఏమిటి అనే విషయాన్ని తెలుసుకోవడం ముఖ్యం. జ్యోతిష్యం నమ్ముకుని సినిమాల్లోకి రాకూడదు. సినిమా గురించి పూర్తిగా తెలుసుకున్న తర్వాతే అడుగుపెట్టాలి. భారీ బడ్జెట్ చిత్రాల నిర్మాణం కంటే చిన్న సినిమాలు నిర్మించడం చాలా కష్టం. సినిమాకు స్క్రిప్టు ముఖ్యం. దాని తర్వాతే హీరో, హీరోయిన్, విలన్' అంటున్నారు సత్యరాజ్. సినిమాలు జ్యోతిష్యాన్ని నమ్మి తీయొద్దని కొత్తగా చిత్రపరిశ్రమలోకి వచ్చే దర్శక నిర్మాతలకు హితవు పలికారు. సత్యరాజ్, అజ్మల్, జైవంత్, దుష్యంత్ ప్రధాన పాత్రల్లో నటించిన 'దీర్ఘదరిసి' చిత్రం ఆడియో లాంచ్ తాజాగా జరిగింది. ఈ సందర్భంగా సత్యరాజ్ పై వ్యాఖ్యలు చేశారు. శ్రీ శరవణ ఫిలిమ్స్ బ్యానరుపై నిర్మాత సతీష్ కుమార్ నిర్మించిన ఈ చిత్రానికి పీజీ మోహన్ - ఎల్ఆర్ సుందరపాండి కలిసి దర్శకత్వం వహించారు. కెమెరా జె.లక్ష్మణ్ కుమార్, సంగీతం జి.బాలసుబ్రహ్మణ్యం. ఈ చిత్రం ద్వారా అజ్మల్, దుష్యంత్, జైవంత్ రీ ఎంట్రీ ఇస్తున్నారు.

'రిషి గాడి పెళ్ళి' ట్రైలర్ విడుదల

మొబైల్ ఫోన్‌ను లౌడ్ స్పీకర్ మోడ్‌లో అందరి ముందు ఉంచితే చాలా విషయాలు బహిర్గతమై పోతుంటాయి. అదే కాన్సెప్ట్‌తో తెరకెక్కింది 'రిషి గాడి పెళ్ళి'. ఓ సందర్భంలో కొందరు ప్రేమికులు, స్నేహితులు తమ ఫోన్‌ను లౌడ్ స్పీకర్ మూడ్‌లో పెట్టి చిన్న ఆట ఆడతారు. ఆ తర్వాత వారి జీవితాల్లో ఎలాంటి కల్లోలాలు చోటు చేసుకున్నాయన్నదే ఈ చిత్ర కథ. మంగళవారం 'రిషి గాడి పెళ్ళి' ట్రైలర్ దర్శకుడు హరీశ్ శంకర్ విడుదల చేసి, చిత్ర బందానికి అభినందనలు తెలిపారు. కె.ఎస్.ఫిల్మ్ వర్క్స్ బ్యానర్‌లో ఈ చిత్రాన్ని స్వీయ దర్శకత్వంలో కె.ఎస్.హేమరాజ్ నిర్మించారు. ఇందులో సత్య ఎస్.కె., నవీన్ నేని, ప్రణీత పట్నాయక్ ప్రధాన పాత్రలు పోషించారు. రాజేంద్ర వైట్ల, నాగరాజు మదూరి కథను అందించిన ఈ సినిమాకు సత్యన్ స్వరరచన చేశారు.

ఎడిటర్ కృష్ణారావు కన్నుమూత



టాలీవుడ్‌లో మరో విషాదం చోటుచేసుకుంది. ఎడిటర్, నిర్మాత జి.జి కృష్ణారావు మంగళవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. టాలీవుడ్‌లోని ప్రముఖ దర్శకులందరి దగ్గర ఆయన ఎడిటర్‌గా పనిచేశారు. సుమారు 200కు పైగా చిత్రాలకు ఆయన ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహించారు. దాసరి నారాయణరావు, కె. విశ్వనాథ్ వంటి లెజెండరీ డైరెక్టర్‌ల సినిమాలకు ఆయన సేవలందించారు. కె. విశ్వనాథ్ తెరకెక్కించిన 'శంకరాభరణం', 'సాగర సంగమం', 'స్వాతిముత్యం', 'శుభలేఖ' సినిమాలతో పాటు కళాతపస్వి రూపొందించిన దాదాపు అన్ని సినిమాలకూ కృష్ణారావు పనిచేశారు. దాసరి నారాయణ రావు తెరకెక్కించిన 'బొబ్బిలి పులి', 'సర్దార్ పాపారాయుడు' వంటి చిత్రాలకు ఎడిటర్‌గా సేవలందించారు. డైరెక్టర్ కె. విశ్వనాథ్‌తో కృష్ణారావుకు మంచి అనుబంధం ఉండేది. ఆయన మృతి పట్ల సినీ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

జీవితంలో ప్రశాంతత ముఖ్యం

ఓ మనిషికి నేమ్, ఫేమ్, మనీ, లగ్జరీ లైఫ్ ఇలా ఎన్ని ఉన్నా... మానసిక ప్రశాంతత కచ్చితంగా ఉండాలని అంటున్నారు సెలబ్రిటీ ఫిట్‌నెస్ ట్రైనర్, కిరణ్ డెంబ్లా. మానసిక ఒత్తిడికి దూరంగా ఉండడమే ఆరోగ్యమని ఆమె చెబుతున్నారు. తమన్నా, రాజమౌళి, సూర్య, వంటి స్టార్‌లకు పర్సనల్ ఫిట్‌నెస్ ట్రైనర్‌గా పని చేస్తున్న కిరణ్ డెంబ్లా హీరోయిన్లు ఎదుర్కొంటున్న అరుదైన సమస్యల గురించి కూడా మాట్లాడారు. 'హీరోయిన్లు అందంగా, ఫిట్‌గా కనిపించినంత మాత్రాన వారు ఆనందంగా ఉన్నట్లు కాదు. షెడ్యూల్ ప్రకారం వారికి రోజుకి కనీసం 10 గంటల కాల్షీట్ ఉంటుంది. అలా వర్క్ చేయాలంటే వారికి వ్యాయామం, బాడీ ఫిట్‌నెస్, పోషక ఆహారం తప్పనిసరి. ఆరోగ్యం కాపాడుకోవడం కోసం ఒళ్లు హూనం అయ్యేలా వర్కవుట్స్ చేయాల్సిందే. దీనితోపాటు మానసిక ప్రశాంతత కూడా చాలా అవసరం. ఈ రెండు ఉంటేనే సంపూర్ణ ఆరోగ్యం. వర్కవుట్‌లతో ఎంత ఫిట్‌గా ఉన్నా సరే.. వారికి మానసిక ప్రశాంతం అవసరం. అది లేనప్పుడు ఎన్ని వర్కవుట్స్ చేసినా వృథానే! టెన్షన్ల మధ్య వర్కవుట్స్ చేసినా అంతగా ఫలితం ఉండదు. మనిషికి మానసిక ప్రశాంతం తర్వాతే ఏదైనా! సినిమా రంగమనే కాదు ఏ రంగం తీసుకున్నా ఇలాంటి సమస్యలున్నాయి. ఒత్తిడి అనేది హీరో హీరోయిన్ అందరికీ ఉంటుంది. హీరోయిన్‌లకు కాస్త ఎక్కువ. ఎందుకంటే ఇది పురుషాధిక్యత గల ఇండస్ట్రీ.' అన్నారు. ఒత్తిడితో జిమ్‌లో కసరత్తుల చేస్తుంటే సమస్యలు వస్తున్నాయి. కాబట్టి ఒత్తిడితో జిమ్ చేయకండి' అంటున్నారు.

టెన్నిస్‌కు గుడ్‌బై.. మళ్లీ రాకెట్ పట్టను

దుబాయ్ ఓపెన్ తొలిరౌండ్‌లోనే ఓటమి

దుబాయ్: భారత మహిళా టెన్నిస్ దిగ్గజ క్రీడాకారిణి సానియా మీర్జా రెండు దశాబ్దాల సుదీర్ఘ కెరీర్‌కు తెరదించింది. కెరీర్ ఆఖరి టోర్నీ దుబాయ్ డ్యూటీ ఫ్రీ డబ్ల్యుటిఏ-1000 సిరీస్ ఛాంపియన్‌షిప్ మహిళల డబుల్స్ తొలిరౌండ్‌లోనే పరాజయాన్ని చవిచూసింది. మంగళవారం జరిగిన తొలిరౌండ్ పోటీలో సానియా-కీస్ జోడీ 4-6, 0-6తో కుడెర్మటోవా-సంసనోవా జోడీ చేతిలో వరుససెట్లలో ఓడింది. ఈ టోర్నీ తర్వాత మళ్లీ టెన్నిస్ రాకెట్ పట్టనని ఇప్పటికే ప్రకటించిన సానియా.. రెండు దశాబ్దాల సుదీర్ఘ టెన్నిస్ కెరీర్ చివరి మ్యాచ్ ఓటమితో ముగించింది. అనంతరం సానియా మాట్లాడుతూ.. కుటుంబ సభ్యులతో ఎక్కువ సమయం గడపాలని ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. 2003లో ప్రొఫెషనల్ టెన్నిస్‌లో అడుగిడిన 36ఏళ్ల సానియా.. ఆరు డబుల్స్ గ్రాండ్‌స్లామ్ టైటిళ్లను గెలిచింది. ఇందులో మూడు మహిళల డబుల్స్ గ్రాండ్‌స్లామ్స్‌ను స్విట్జర్లాండ్‌కు చెందిన మార్టినా హింగిస్‌తో, మహేశ్ భూపతితో కలిసి 2009(ఆస్ట్రేలియన్ ఓపెన్), 2012 (ఫ్రెంచ్ ఓపెన్) మిక్స్‌డ్ డబుల్స్ టైటిళ్లను సాధించింది. యుఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్‌ను బ్రూనో సొరెస్‌తో కలిసి చేజిక్కించుకుంది. ఇటీవల ముగిసిన ఆస్ట్రేలియన్ ఓపెన్ మిక్స్‌డ్ డబుల్స్‌లో రన్నరప్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. మహిళల ప్రిమియర్ లీగ్(డబ్ల్యుపిఎల్) ఆరంభ సీజన్‌కు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ) మెంటార్‌గా ఎంపికైంది.

డేవిడ్ వార్నర్ ఔట్..

చివరి రెండు టెస్టులకు దూరం

న్యూఢిల్లీ: ఆస్ట్రేలియా జట్టుకు గాయాల బెడద వెంటాడుతోంది. భారత్‌తో జరిగే మిగిలిన రెండు టెస్టులకు ఓపెనర్ డేవిడ్ వార్నర్ తప్పిస్తున్నట్లు ఆస్ట్రేలియా క్రికెట్‌బోర్డు మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొంది. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఢిల్లీలో జరిగిన రెండో టెస్టులో వార్నర్ కాంకషన్ వల్ల మ్యాచ్ మధ్యలోనే తప్పుకున్న విషయం తెలిసిందే. సిరాజ్ బౌలింగ్‌లో బంతి వార్నర్‌కు తగిలింది. దీంతో వార్నర్ కాంకషన్ తీసుకున్నాడు. అతని స్థానంలో రెన్‌షాను ఆ మ్యాచ్‌లో ఆడించారు. అయితే ఇంకా ఫిట్ కాకపోవడంతో వార్నర్‌ను టెస్టు సిరీస్ నుంచి పూర్తిగా తప్పించారు. వార్నర్ మోచేతికి స్వల్పంగా ఫ్రాక్చర్ అయినట్లు కూడా గుర్తించారు. కొంత సమయం రిహాబిలిటేషన్ అవసరమని, అందుకే అతనికి విశ్రాంతిస్తున్నట్లు క్రికెట్ ఆస్ట్రేలియా(సిఏ) వెల్లడించింది. వ్యక్తిగత కారణాలతో కెప్టెన్ పాట్ కమిన్స్ ఇప్పటికే దూరం కాగా.. గాయంతో హేజిల్ వుడ్ ఇప్పటికే టెస్ట్ సిరీస్‌కు దూరమైన సంగతి తెలిసిందే.

టి20 స్పెషలిస్ట్ బ్యాటర్, టీమిండియా మిస్టర్ 360డిగ్రీస్ సూర్యకుమార్ యాదవ్ కుటుంబ సమేతంగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. గుడి ఆవరణలో భార్య దేవిషతో కలిసి దిగిన ఫొటోలను మంగళవారం ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశాడు. టి20 ర్యాంకింగ్స్‌లో సూర్యకుమార్ యాదవ్ అగ్రస్థానంలో ఉన్న సంగతి తెలిసిందే.

మంధానకు రెండో ర్యాంక్

ఐసిసి మహిళల టి20 ర్యాంకింగ్స్ విడుదల

దుబాయ్: అంతర్జాతీయ క్రికెట్‌మండలి(ఐసిసి) మంగళవారం విడుదల చేసిన టి20 ర్యాంకింగ్స్‌లో భారత మహిళా క్రికెటర్లు సత్తా చాటారు. కెరీర్ బెస్ట్ ర్యాంకులు సొంతం చేసుకున్నారు. తాజాగా విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో ఆస్ట్రేలియా బ్యాటర్ తహిలా మెక్‌గ్రాత్ 802 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతోంది. భారత ఓపెనర్ స్మృతి మంధాన(755 పాయింట్లు) రెండో స్థానంలో నిలిచింది. మరో ఓపెనర్ షఫాలీ వర్మ(613 పాయింట్లు) పదో స్థానం దక్కించుకుంది. ఇక జెమీమా రోడ్రిగ్స్ (599 పాయింట్లు), కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (598పాయింట్లు) 12, 13 స్థానాల్లో ఉన్నారు. వికెట్ కీపర్ రీచా ఘోష్ కెరీర్ బెస్ట్ ర్యాంకు 20వ స్థానంలో నిలిచింది. ఇక బౌలర్ల జాబితాలో స్పిన్నర్ దీప్తి శర్మ, ఫాస్ట్ బౌలర్ రేణుకా సింగ్ టాప్-5లో చోటు దక్కించుకున్నారు. ఇంగ్లండ్ బౌలర్ సోఫీ ఎక్లెస్టోన్ (784 పాయింట్లు) అగ్రస్థానంలో ఉండగా.. దీప్తి శర్మ (733 పాయింట్లు), రేణుకా సింగ్ (711 పాయింట్లు) వరుసగా నాలుగు, ఐదు ర్యాంకులు సొంతం చేసుకున్నారు. టీమిండియా బౌలర్ స్నేహ్ రాణా 671 పాయింట్లతో 12వ స్థానంలో నిలిచింది. ఇక ఆల్‌రౌండర్ల జాబితాలో దీప్తి శర్మ (392 పాయింట్లు) నాలుగో ర్యాంక్ దక్కించుకుంది. ఆస్ట్రేలియాకు చెందిన అష్లే గార్డ్‌నర్ 449 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. హేయ్‌లే మాథ్యూస్ (వెస్టిండీస్) రెండు, అమేలియా కేర్ (న్యూజిలాండ్) మూడు ర్యాంకుల్లో ఉన్నారు.

దక్షిణాఫ్రికాలో జరుగుతున్న మహిళల టీ20 వరల్డ్ కప్‌లో టీమిండియా సెమీఫైనల్ చేరింది. చివరి గ్రూప్ మ్యాచ్‌లో ఐర్లాండ్‌పై ఐదు పరుగుల తేడాతో గెలిచింది. ఓపెనర్ స్మృతి మంధాన 87 పరుగులతో రాణించింది. పొట్టి ప్రపంచ కప్‌లో భారత మహిళల జట్టు సెమీస్ చేరడం ఇది మూడోసారి.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68